సంపుటి-9, సంచిక-5
15వ శాసనసభ
సమావేశము-VIII

వెల : రూ. 17-00
16 మార్చి, 2022
బుధవారం
(శక సంవత్సరము - 1943
ఫాల్గుణం - 14)

ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాపాలు
ANDHRA PRADESH
LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక
OFFICIAL REPORT
విషయసూచిక

క్రమ సంఖ్య	విషయం	పేజీ నం.
1.	సభ ప్రారంభం (ఉ.గం.9.00ని.లకు)	1
2.	వాగ్రూప ప్రశ్నలు-సమాధానాలు, సభా కార్యక్రమం	2-19
3.	ప్రతిపక్షసభ్యుల సస్పెన్షన్	19-20
4.	వాగ్రూప ప్రశ్నలు-సమాధానాలు కొనసాగింపు	21-27
5.	సభా సమక్షంలో ఉంచబడిన పత్రము	27
6.	వాయిదా తీర్మానం-తిరస్కరణ (పశ్చిమ గోదావరి జిల్లా, చింతలపూడి నియోజకవర్గం జంగారెడ్డి గూడెంలో నాటుసారా, కల్తీ మద్యంపై ఎక్సైజ్ డిపార్ట్‌మెంట్ దాడుల గురించి)	27
7.	ప్రభుత్వ బిల్లు ప్రవేశపెట్టుట (The Andhra Pradesh Private Universities (Establishment and Regulation) (Amendment) Bill, 2022)	27-28
8.	జీరో అవర్	28-39
9.	ఆర్థిక ప్రతిపాదనలు ప్రవేశపెట్టుట	39-40
10.	కోత ప్రతిపాదనలు ప్రవేశపెట్టుట	40
11.	ఆర్థిక ప్రతిపాదనలపై చర్చ	40-91
12.	కోత ప్రతిపాదనలు వీగిపోవుట	91-92
13.	ఆర్థిక ప్రతిపాదనలు ఆమోదం	92
14.	సభ వాయిదా (మ.గం.2.39ని.లకు)	92

ఆంధ్రప్రదేశ్ శాసనసభ

ప్రిసైడింగ్ ఆఫీసర్స్ ఃఃః

ఆంధ్రప్రదేశ్ శాసనసభ

బుధవారం, మార్చి 16, 2022

* * *

(సభ ఉదయం గం.9.00ని.లకు ప్రారంభమైనది, గౌరవ సభాపతి అధ్యక్షస్థానంలో ఉన్నారు)

మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER): ప్రశ్న నంబర్: 1529 (31) **కొవిడ్ – 19 టీకా కార్యక్రమం**

సర్వశ్రీ పయ్యావుల కేశవ్; డా. నిమ్మల రామానాయుడు; అచ్చెన్నాయుడు కింజరాపు; అశోక్ బెందాళం.

(ప్రతిపక్ష సభ్యులు శ్రీమతి ఆదిరెడ్డి భవాని, సర్వశ్రీ గద్దె రామ్మోహన్ రావు, వి.జోగేశ్వరరావు, మంతెన రామరాజు (కలవపూడి రాంబాబు), అనగాని సత్యప్రసాద్, అశోక్ బెందాళం, ఏలూరి సాంబశివరావు, గొట్టిపాటి రవికుమార్, నిమ్మకాయల చినరాజప్ప, వెలగపూడి రామకృష్ణ బాబు, పి.జి.వి.ఆర్.నాయుడు (గణబాబు) వారి స్థానాలను వదిలి ''అసెంబ్లీలో అసత్యాలా?; ఇవి సహజ మరణాలు కావు, జగన్ రెడ్డి కల్తీ సారా మరణాలే; ఏది నిజం, ముఖ్యమంత్రి మాటలా? పోలీసు ఎఫ్ఐఆర్‌లా? '' అని వ్రాసి ఉన్న ప్లకార్డ్స్ చేతబూని వెల్ వద్దకు చేరి నినాదాలు చేస్తూ సభకు అంతరాయం కల్గించసాగారు)

శ్రీ అనగాని సత్యప్రసాద్ (SRI ANAGANI SATYA PRASAD)(రేపల్లె): చిన్న సబ్‌మిషన్ ఉంది సార్, మాట్లాడటానికి అవకాశం ఇవ్వండి. గౌరవ ముఖ్యమంత్రి గారితో మీరు అబద్ధం చెప్పించారు, సార్. సభ దేవాలయంతో సమానం. సార్, గౌరవ ముఖ్యమంత్రి గారంటే మాకు చాలా అభిమానం. ఆయన నిన్న తప్పుగా చెప్పారు.

మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER): ఉప ముఖ్యమంత్రి గారూ .....

(ప్రతిపక్ష సభ్యులచే సభకు అంతరాయం)

గౌరవనీయులైన ఉప ముఖ్యమంత్రి (ఆరోగ్య, వైద్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ) దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

అ) రాష్ట్రంలో కొవిడ్ -19 కోసం రెండు మోతాదుల వ్యాక్సిన్‌ను అందించడానికి ఖర్చు చేసిన నిధుల పరిమాణం ఎంత ;

ఆ) అందులో కేంద్ర ప్రభుత్వం అందించిన నిధుల పరిమాణం ఎంత;

ఇ) రాష్ట్రంలోని ఆస్పత్రి నుండి డిశ్చార్జి అయ్యే సమయంలో రూ. 2,000/- లు చెల్లించబడిన కొవిడ్ -19 రోగుల సంఖ్య ఎంత;

ఈ) కొవిడ్ -19 రోగుల చికిత్స కోసం జిల్లాలవారీగా ఖర్చు చేసిన మొత్తం వివరాలేమిటి?

శ్రీ అనగాని సత్యప్రసాద్ (SRI ANAGANI SATYA PRASAD): సార్, దేవాలయంలాంటి అసెంబ్లీలో నిన్న గౌరవ ముఖ్యమంత్రి గారు అబద్దాలు చెప్పారు. కల్తీ సారా వల్ల వందల కొద్దీ మనుషులు చనిపోతున్నారు.

గౌరవ ఉప ముఖ్యమంత్రి (ఆరోగ్య, వైద్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ) (శ్రీ ఆళ్ల కాళీకృష్ణ శ్రీనివాస్ (ఆళ్ల నాని)) గారి సమాధానం:

అ) రాష్ట్రంలో కొవిడ్-19 కొరకు వ్యాక్సిన్ ఇవ్వడానికి రాష్ట్రం రూ.85,79,85,100/- లు ఖర్చు చేసింది. ఇందులో రాష్ట్ర మరియు కేంద్ర నిధి చేరి ఉంటుంది.

ఆ) రాష్ట్రంలో కొవిడ్-19 వ్యాక్సిన్ ఇవ్వడానికి కేంద్ర ప్రభుత్వం రూ.15,85,89,000/- లు అందించింది.

ఇ) అటువంటి ఉత్తర్వులు ఏవీ జారీ కాలేదు.

ఈ)కొవిడ్-19 రోగుల చికిత్స కోసం జిల్లాల వారీగా ఖర్చు చేసిన మొత్తం వివరాలు అనుబంధంగా సభా సమక్షంలో ఉంచడమయింది.

అనుబంధం

శాసనసభ ప్రశ్న నెం.1529 లోని (ఈ) ఖండానికి సమాధానం

కొవిడ్-19 చికిత్సకు జిల్లాల వారీగా ఖర్చు చేసిన మొత్తం వివరాలు:

వరుస సంఖ్య	జిల్లా పేరు	రూ. కోట్లలో
1.	శ్రీకాకుళం	231.27
2.	విజయనగరం	127.45
3.	విశాఖపట్నం	315.27
4.	తూర్పు గోదావరి	279.00
5.	పశ్చిమ గోదావరి	176.79
6.	కృష్ణా	253.69
7.	గుంటూరు	272.88
8.	ప్రకాశం	168.27
9.	ఎస్.ఆర్.ఎస్.పి.నెల్లూరు	203.79
10.	చిత్తూరు	266.86
11.	అనంతపురం	185.48
12.	వైఎస్ఆర్ కడప	209.52
13.	కర్నూలు	203.14
	మొత్తం	2893.41

మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER): వెళ్లి కూర్చోండి. దయచేసి మీ స్థానాలకు వెళ్లి కూర్చోండి. మీ పార్టీ సభ్యులు వేసిన ప్రశ్నకే ఉప ముఖ్యమంత్రి గారు సమాధానం చెబుతున్నారు. ప్రశ్నోత్తరాలను అడ్డుకోవడం ఏమిటి?

ఉప ముఖ్యమంత్రి గారు సమాధానం చెప్పారు. ప్రశ్నకు సంబంధించి మీ పార్టీ సభ్యుల తరఫున సప్లిమెంటరీ ఏమైనా ఉంటే మాట్లాడండి. అవకాశం ఇస్తాను. మీ స్థానాలకు వెళ్లి కూర్చోండి.

(ప్రతిపక్ష సభ్యులచే సభకు అంతరాయం)

మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER): ప్లకార్డ్స్ తీసుకుని సభకు రాకూడదని నిన్న చెప్పాను. అయినా మీలో మార్పు రాలేదు. కల్తీ సారా మరణాలు ప్రభుత్వ హత్యలని అంటున్నారు, మీ వద్ద ఏమైనా ప్రూఫ్స్ ఉన్నాయా?

శ్రీ అనగాని సత్యప్రసాద్ (SRI ANAGANI SATYA PRASAD): ఎఫ్.ఐ.ఆర్.లు ఉన్నాయి, సార్. సహజ మరణాలైతే ఎఫ్ఐఆర్ కాపీలు ఎలా వస్తాయి, సార్.

సార్, అసెంబ్లీలో అబద్దాలు చెప్పారు. మీరు అర్థం చేసుకోండి.

("అసెంబ్లీలో అబద్దాలు, అసెంబ్లీలో అసత్యాలు" అంటూ ప్రతిపక్ష సభ్యులు వెల్‌లో నిల్చుని నినాదాలు చేస్తూ సభకు అంతరాయం కల్గించసాగారు)

మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER): ప్రశ్నకు సంబంధించి మీ సభ్యులకు మాట్లాడే అవకాశం ఇస్తాను. వెళ్లి కూర్చోండి. లేదంటే తదుపరి ప్రశ్నకు పోతాను.

తదుపరి ప్రశ్న నంబర్: 1571 (32) మినిస్టర్ ఫర్ హౌసింగ్.....

సర్వశ్రీ గుడివాడ అమర్‌నాథ్; జోగి రమేశ్; రాజన్న దొర పీడిక; జొన్నలగడ్డ పద్మావతి; రెడ్డి శాంతి; ఆర్.కె.రోజా.

గౌరవనీయులైన గృహ నిర్మాణ శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారాన్ని తెలియజేస్తారా;

అ) జగనన్న సంపూర్ణ గృహ హక్కు పథకం (ఒటిఎస్) వివరాలేమిటి;

ఆ) ఇప్పటి వరకు ఏకకాల పరిష్కారానికి (ఒటిఎస్) దరఖాస్తు చేసుకున్న వ్యక్తుల సంఖ్య ఎంత;

ఇ) సదరు పథకం ద్వారా ఇప్పటివరకు యాజమాన్య హక్కులను పొందడం ద్వారా లబ్ధిపొందిన వ్యక్తుల సంఖ్య ఎంత?

గౌరవ గృహ నిర్మాణ శాఖ మంత్రి (శ్రీ చెరుకువాడ శ్రీరంగనాథరాజు) గారి సమాధానం:

అ) జగనన్న సంపూర్ణ గృహ హక్కు పథకం (ఒటిఎస్) వివరాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి;

1. పూర్తి హక్కులు లేకుండా తన సొంత ఆస్తిలో నివసిస్తున్న లబ్ధిదారునికి స్వేచ్ఛాయుత హక్కులను కల్పించడానికి ఏకకాల పరిష్కారాన్ని రూపొందించడమయింది.
2. లబ్ధిదారుడు నివసిస్తున్న గృహంపై ఆయనకు స్వేచ్ఛాయుత హక్కును కల్పిస్తుంది.
3. రిజిస్ట్రేషన్ శాఖలో న్యాయపరంగా విక్రయించడానికి గానీ, తనఖాకు గానీ లేదా బహుమతిగా ఇవ్వడానికి గానీ అడ్డంకులు లేని లావాదేవీలకు ఈ డాక్యుమెంట్ వీలుకల్పిస్తుంది.
4. ప్రభుత్వ ఆర్థిక సహాయంతోగానీ లేదా సహాయం లేకుండాగానీ గృహాన్ని నిర్మించుకున్న లబ్ధిదారులకు ఈ పథకం వర్తింపు అవుతుంది.
5. ఈ పథకం క్రింద జారీ అయిన పట్టాను జారీచేసేటప్పుడు ఎటువంటి లింక్ డాక్యుమెంట్‌ను సమర్పించాల్సిన అవసరం ఉండదు.
6. లబ్ధిదారుని పేరిట రిజిస్ట్రేషన్ గ్రామ/ వార్డు సచివాలయ స్థాయిలోనే జరుగుతున్నది. ఈ పథకం క్రింద సబ్ రిజిస్ట్రార్ కార్యాలయానికి వెళ్లాల్సిన అవసరాన్ని తొలగించడమయింది.
7. భూమిపై తదుపరి లావాదేవీలకు సంబంధించి ఎటువంటి ఆంక్షలు లేకుండా ఉండేందుకు భూమిని 22 – A జాబితా నుండి తొలగించడమవుతుంది.
8. ఎటువంటి రిజిస్ట్రేషన్ ఫీజు అవసరం లేదు. రిజిస్ట్రేషన్ ప్రక్రియ కోసం అవసరమైన ఫీజులన్నింటిని ప్రభుత్వం మాఫీ చేసింది.
9. అధికార పరిధి ప్రాంతం ప్రకారం నిర్ధిష్ట స్లాబ్ రేట్ల చెల్లింపుపై మొత్తం రుణాన్ని మాఫీ చేయడమయింది.
10. విద్యా, ఆరోగ్యం, వివాహం మున్నగువంటి వ్యక్తిగత ప్రయోజనాల కోసం ఉపయోగించుకోదగినట్టి రుణాలు/ ఆర్థిక సహాయాన్ని పొందడానికి వాణిజ్య బ్యాంకులు/ఆర్థిక సంస్థలతో డాక్యుమెంట్‌ను తనఖాపెట్టుకోవచ్చు. అయితే, తేదీ28.02.2022న చైతన్య గోదావరి గ్రామీణ బ్యాంకు జారీచేసిన లబ్ధిదారులకు గౌరవ ముఖ్యమంత్రి గారు రుణ ప్రోసీడింగ్‌లను పంపిణీ చేశారు.

ఆ) 2022 మార్చి 2వ తేదీ నాటికి ఏకకాల పరిష్కార పథకం కోసం 9,86,966 మంది వ్యక్తులు దరఖాస్తు చేసుకోవడం జరిగింది.

ఇ) 2022, మార్చి 2వ తేదీ నాటికి ఇచ్చిన యాజమాన్య హక్కుల వివరాలు 4,47,713 రిజిస్ట్రేషన్లు పూర్తి అయ్యాయి.

(ప్రతిపక్ష సభ్యులచే నినాదాలు కొనసాగింపు)

శ్రీ అనగాని సత్యప్రసాద్ (SRI ANAGANI SATYA PRASAD): సార్, గౌరవ సీఎమ్ గారంటే ఫైర్ అనుకున్నాం. కానీ అసెంబ్లీలో ఫ్లవర్ పెట్టారు. మీ స్థానం పైన సత్యమేవ జయతే అని వ్రాసి ఉంది, చూడండి సార్.

(ప్రతిపక్ష సభ్యులచే నినాదాలు కొనసాగింపు)

మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER): అమర్‌నాథ్ గారూ.

శ్రీ ఎ.వి.ఎస్.ఎస్. అమర్‌నాథ్ గుడివాడ(SRI A.V.S.S. AMARNATH GUDIVADA) (అనకాపల్లి): అధ్యక్షా, చాలా ఇంపార్టెంట్ ప్రశ్న. అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు.

(ప్రతిపక్ష సభ్యులచే నినాదాలు కొనసాగింపు)

ప్రతిపక్ష సభ్యులు ఈ విధంగా సభ సమయాన్ని వృథా చేస్తున్నారు. ప్రభుత్వాన్ని, ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారు. నిన్న మీరు రూలింగ్ ఇచ్చారు. ఆ ప్రకారం ప్రతిపక్ష సభ్యులపైన చర్యలు తీసుకోండి.

శ్రీ అనగాని సత్యప్రసాద్ (SRI ANAGANI SATYA PRASAD): సార్, పవిత్రమైన దేవాలయంలో నిన్న ముఖ్యమంత్రి గారితో అబద్దాలు చెప్పించారు. సార్, 27 మంది కల్తీ సారా వల్ల చనిపోతే ముఖ్యమంత్రి గారి నోట మీరు అబద్దాలు చెప్పించారు. దాని మీద చర్చ జరగాలి. గౌరవ ముఖ్యమంత్రి గారికి తెలియదనుకుంటాను. ఆయనతో అబద్దాలు చెప్పించారు.

(ప్రతిపక్ష సభ్యులచే నినాదాలు కొనసాగింపు)

సార్, మా దగ్గర ఆర్డీవో రిపోర్ట్, ఎఫ్ఐఆర్ కాపీలు ఉన్నాయి. 11 ఎఫ్ఐఆర్ కాపీలున్నాయి. చాలా దారుణం.

(ప్రతిపక్ష సభ్యులచే నినాదాలు కొనసాగింపు)

మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER): ప్లీజ్, మీరు వెళ్లి మీ సీట్లల్లో కూర్చోండి. సీట్లో కూర్చోండబ్బా. మీరు వెళ్లి సీట్లో కూర్చోండి.

అమర్‌నాథ్ గారూ, మాట్లాడండి.

(ప్రతిపక్ష సభ్యులచే నినాదాలు కొనసాగింపు)

శ్రీ ఎ.వి.ఎస్.ఎస్. అమర్‌నాథ్ గుడివాడ(SRI A.V.S.S. AMARNATH GUDIVADA): అధ్యక్షా, మన ప్రభుత్వం రాష్ట్రంలో దాదాపుగా ఉన్న 52 లక్షల కుటుంబాలకు సంబంధించి ప్రవేశపెట్టిన ఒటీఎస్ పథకం 12 లక్షల మందికి లబ్ధి చేకూర్చే పథకం.

(అసెంబ్లీలో అబద్దాలా అంటూ ప్రతిపక్ష సభ్యులు నినాదాలు చేస్తూ సభకు అంతరాయం కల్గించసాగారు)

మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER): ఫ్లోర్‌లో ఏ భాష వాడాలో, ఏ పదాలు వాడాలో తెలియదు. మీరు శాసనసభ్యులు, ఏమి కర్మ అయ్యా.....

(గౌరవ ముఖ్యమంత్రి గారి నోట అబద్దాలు చెప్పించారు సార్ అని ప్రతిపక్ష సభ్యులు శ్రీ అనగాని సత్యప్రసాద్ అన్నారు)

శ్రీ ఎ.వి.ఎస్.ఎస్. అమర్‌నాథ్ గుడివాడ(SRI A.V.S.S. AMARNATH GUDIVADA): సార్, మాట్లాడమంటారా....

(ప్రతిపక్ష సభ్యులచే నినాదాలు కొనసాగింపు)

మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER): నేను స్పీకర్‌గా ఉన్నాను కాబట్టే, నాకున్న అనుభవంతో మిమ్మల్ని స్పేర్ చేస్తున్నాను. ఇంకొకరైతే ఇలా ఉండరు. మీ స్థానాలకు వెళ్లి కూర్చోండి, ప్లీజ్....

శ్రీ ఎ.వి.ఎస్.ఎస్. అమర్‌నాథ్ గుడివాడ(SRI A.V.S.S. AMARNATH GUDIVADA): సార్, నిన్న అసెంబ్లీలో రూలింగ్ ఇచ్చారు. కానీ వాళ్లు రెడ్ లైన్ దాటి వచ్చారు. తమరు నిన్న రూలింగ్‌కు సంబంధించి కొన్ని అమెండ్‌మెంట్స్ తీసుకొచ్చారు.

మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER): అదే జరుగుతుంది. ఏమీ చూడనక్కర్లేదు. మీరు మాట్లాడండి.

శ్రీ ఎ.వి.ఎస్.ఎస్.అమర్‌నాథ్ గుడివాడ(SRI A.V.S.S. AMARNATH GUDIVADA): సార్, రాష్ట్రంలో ఉన్న 52 లక్షల కుటుంబాలకు సంబంధించిన ప్రధానమైన అంశం మీద చర్చ జరుగుతుంది.

(ప్రతిపక్ష సభ్యులచే నినాదాలు కొనసాగింపు)

MR.SPEAKER: Don't exceed your limits. No, please..... మీరు వెళ్లి మీ స్థానాల్లో కూర్చోండి. మీరు ఏది అడిగితే అది చేయడానికే ఇక్కడ ప్రభుత్వం ఉంది. వెళ్లవయ్యా..... వెళ్లి కూర్చోండి.

శ్రీ ఎ.వి.ఎస్.ఎస్. అమర్‌నాథ్ గుడివాడ(SRI A.V.S.S. AMARNATH GUDIVADA): సార్, ప్రధానమైన అంశంపైన చర్చ జరుగుతుంది. ప్రతిపక్ష సభ్యులు ఈ విధంగా అంతరాయం కల్గించడం సమంజసంగా లేదు. ప్రజలకు అసెంబ్లీ సాక్షిగా ప్రభుత్వం నుండి మెసేజ్ పంపించాల్సిన

అవసరం ఉంది. సమాచారాన్ని బయటకు వెళ్లనీయకుండా చూస్తున్నారు. గత మూడు రోజులుగా అదే జరుగుతుంది. అడుగడుగునా అడ్డంకులు సృష్టిస్తున్నారు.

(ముఖ్యమంత్రి గారి నోట అబద్దాలు చెప్పించారు సార్ అని ప్రతిపక్ష సభ్యులు శ్రీ అనగాని సత్యప్రసాద్ అన్నారు)

(ప్రతిపక్ష సభ్యులచే నినాదాలు కొనసాగింపు)

శ్రీ బుగ్గన రాజేంద్రనాథ్ (SRI BUGGANA RAJENDRANATH): అధ్యక్షా, వాళ్లు నిత్యం అడ్డంకులు సృష్టించడమే పనిగా పెట్టుకున్నారు. రోజూ ఇద్దరిని పెంచుతారు. మొన్నటి నుంచి జరిగిన తంతును మీరు ఒకసారి గమనించండి. ప్రతి రోజు ఇద్దరిని పెంచుకుంటూపోవడం కేవలం ఒక ఇస్యూ చేయాలనే ఆలోచన తప్ప మరొకటి కాదు. ఇది చాలా అన్యాయం అధ్యక్షా. దయచేసి వాళ్లపైన చర్య తీసుకోండి. వాళ్లు వేసిన ప్రశ్నలకు సంబంధించి ప్రభుత్వం నుండివచ్చే సమాధానం వినడానికి కూడా వాళ్లు సిద్ధంగా లేరు. ఇది చాలా దురదృష్టకరం.

(అసెంబ్లీలో అసత్యాలా అంటూ ప్రతిపక్ష సభ్యులు నినాదాలు చేస్తూ సభకు అంతరాయం కల్గించసాగారు)

అసెంబ్లీలో అబద్ధాలు అంటున్నారు. కానీ అసత్యాలు ఎక్కడున్నాయి, అధ్యక్ష. మినిస్టర్ గారు నిన్న అంత క్లియర్‌గా సమాధానం ఇచ్చారు కదా! అంత క్లియర్‌గా ఎక్స్‌ప్లనేషన్ ఇచ్చారు.

ఉ.9.10

(తెలుగుదేశం పార్టీ సభ్యులు పోడియం వద్ద నిలబడి "అసెంబ్లీలో అసత్యాలా?" అంటూ నినాదాలు చేయసాగారు.)

శ్రీ అనగాని సత్యప్రసాద్ (SRI ANAGANI SATYA PRASAD): (పోడియం వద్ద నిలబడి) గౌరవ స్పీకర్ గారూ, మీరు ఉండగా అన్నీ అబద్ధాలు చెప్పించారు. గౌరవ ముఖ్యమంత్రి గారికి పాపం తెలియదు సార్. ఆయన ఫైర్ అనుకున్నాము, మీరందరూ కలిసి ఆయనతో అబద్ధాలు చెప్పించి ఫ్లవర్ చేశారు. ఫైర్ లాంటి మనిషిని మీరు ఫ్లవర్ చేశారు.

(తెలుగుదేశం పార్టీ సభ్యులు పోడియం వద్ద నిలబడి "అసెంబ్లీలో అబద్ధాలా?" అంటూ నినాదాలు చేయసాగారు)

శ్రీ అనగాని సత్యప్రసాద్ (SRI ANAGANI SATYA PRASAD): (పోడియం వద్ద నిలబడి) గౌరవ ముఖ్యమంత్రి గారు మంచి మనిషి. ఆయనతో అబద్ధాలు చెప్పించారు. ఫైర్ లాంటి మనిషి ఫ్లవర్ అయ్యాడు.

శ్రీ కురసాల కన్నబాబు (SRI KURASALA KANNABABU): అధ్యక్షా.....

మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER): మంత్రిగారూ మాట్లాడండి.

శ్రీ కురసాల కన్నబాబు (SRI KURASALA KANNABABU): అధ్యక్షా, తెలుగుదేశం పార్టీ సభ్యులు పచ్చి శవ రాజకీయాలు చేస్తూ ఏదో ఒక రకంగా నాలుగు ఓట్లు సంపాదించుకుందామనేది వారి ఉద్దేశం. ఇంత సానుభూతి కలిగిన వారు, మహానాయకులమని చెప్పుకునే వారు జంగారెడ్డిగూడెంకు పరామర్శకు వెళ్లినపుడు రాజకీయ యాత్ర మాదిరిగా ర్యాలీలతో వెళ్లరు కదా? చంద్రబాబు నాయుడు గారి స్నానం సరదాకు రాజమండ్రి పుష్కరాల్లో 29మంది చనిపోతే ముఖ్యమంత్రిగా ఆయన వెళ్లి పరామర్శించాడా? ఇక్కడున్న చినరాజప్ప గారు, యనమల రామకృష్ణుడు గారు ఆనాడు మంత్రులుగా ఉన్నారు. మీ స్నానం సరదా కారణంగా వాళ్లు చనిపోయారు కాబట్టి కనీసం ఆ కుటుంబాలకు క్షమాపణలు చెప్పాలని వారైనా ఆయనకు చెప్పారా? ఆ విధంగా చెప్పలేదు. చిత్తూరు జిల్లా ఏర్పేడులో ఒక ఇసుక మాఫియా లారీతో 22మందిని తొక్కించితే ఆయన పరామర్శకు వెళ్లాడా? ఇప్పుడు మాత్రం శవాలు ఎక్కడుంటే అక్కడకు శవయాత్రలు చేస్తున్నారు.

అధ్యక్షా, ఈ మధ్య కాలంలో వారికి మళ్లీ వేయి ఏనుగుల బలం వచ్చినట్లు కనిపిస్తోంది. మొన్ననే ఒక రాజకీయ సభ జరిగింది. అది జరిగిన తర్వాత వీళ్లకు బలం పెరిగినట్లుగా ప్రవర్తిస్తున్నారు. ఎప్పుడూ వారి బలాన్ని వారు నమ్ముకోరు. అయితే శవ రాజకీయాలు చేయడం, లేకపోతే పచ్చ పత్రికలను నమ్ముకోవడం లేదా చిన్న చితకా పార్టీలను నమ్ముకుని వీళ్లు ఈ రకమైన రాజకీయాలను చేస్తున్నారు. గత మూడు రోజుల నుంచి శాసనసభలో మిమ్మల్ని కించపరిచే విధంగా, మీ చైర్‌ను కించపరిచే విధంగా వీరు మాట్లాడుతున్నారు. వీళ్లకు ఏనాడైనా ప్రజల పట్ల ప్రేమ ఉందా అని నేను మీద్వారా సూటిగా అడగుతున్నాను. వారు అధికారంలో ఉండగా ఎవరైనా ప్రాణాలు కోల్పోతే ఏనాడైనా వెళ్లి పరామర్శించారా? గౌరవ ముఖ్యమంత్రి గారు ఆనాడు ప్రతిపక్ష నాయకుడిగా కృష్ణాజిల్లాలో బస్సు ప్రమాదం జరిగినపుడు బాధితులను పరామర్శించడం కోసం వెళ్తే ఆయనపై కేసులు పెట్టారు. ఈ రోజు వీళ్లు శవాలు ఎక్కడ ఉంటే అక్కడకు వెతుక్కుంటూ వెళ్లి ఫొటోలకు పోజులిస్తున్నారు.

అధ్యక్షా, జంగారెడ్డిగూడెంలో ఇటీవల జరిగిన సంఘటన కోతికి కొబ్బరికాయ దొరికినట్లుగా వీరు ఫీలవుతున్నారు. గాలిలో నుంచి విభూది సృష్టించిన నకిలీ స్వామీజీల మాదిరిగా వీళ్లంతా తయారయ్యారు. ఏమి చేస్తున్నారో వారికే స్పృహ లేదు. ఎందుకంటే, చంద్రబాబు నాయుడు గారికి ఆశలు పోయాయి. ఎవరు దొరికితే వారిని తెచ్చుకోవడం, నలుగురినీ కలుపుకోవడం, తప్పెటగుళ్లు బ్యాచ్ మాదిరిగా తిరగడం వీళ్లు చేస్తున్నారు. అంతేగాక, వీళ్లు ఏది చేస్తే అది ఆహా, ఓహో అని చప్పట్లు కొట్టడానికి తప్పెటగుళ్లు బ్యాచ్‌లు కూడా ఉన్నాయి. పచ్చ పత్రికలు, పచ్చ ఛానెళ్లు వీరిని భుజాన మోస్తున్నారు.

అధ్యక్షా, ఇప్పుడు రాష్ట్రంలో సమస్యలేవీ కనిపించడం లేదు. ఏ ఇస్యూలు వీరికి కనిపించకపోవడం వల్ల దీనిని ఒక్కటే వీళ్లు పట్టుకున్నారు. నిజమైన సమస్యలుంటే వాటి పరిష్కారం కోసం వారు మాట్లాడతారు. గౌరవ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారి దయ వల్ల ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం సుభిక్షంగా ఉంది. రాష్ట్రంలో అవినీతి లేదు. డబ్బులు తినేసే జన్మభూమి కమిటీలు లేవు. ప్రతి పనికి చేతిని తడపాల్సిన అవసరం లేదు. నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లోనే డబ్బులు వేసే పరిస్థితి ఉంది. మన రాష్ట్రంలో అభివృద్ధి కార్యక్రమాలు బ్రహ్మాండంగా జరుగుతున్నాయి. వారికి ఏమి మాట్లాడాలో తెలియక ప్రతి రోజూ శవ రాజకీయాలు చేస్తున్నారు. ముఖ్యమంత్రి గారు అబద్ధాలు చెబుతారా? మా ముఖ్యమంత్రి గారికి ఉన్న పేటెంట్ ఏమిటంటే ఆయన ఉన్నది ఉన్నట్లు కుండ బద్దలు కొట్టినట్లుగా చెబుతారు. ఏ విషయాన్ని అయినా చాలా సూటిగా చెబుతారు. అంతేగానీ, చంద్రబాబు నాయుడు గారి మాదిరిగా అబద్ధాల్లో పుట్టి అబద్ధాల్లో పెరిగిన పార్టీ కాదు మా పార్టీ. ఇప్పటికైనా వారికి జ్ఞానం కలిగేలా తమరు ఉద్బోధ చేయండి సార్.

(అంతరాయం)

MR.SPEAKER: The House is adjourned for fifteen minutes.

(The House then adjourned at 9.15 AM)

ఉ.9.40

(తేనీటి విరామానంతరం సభ తిరిగి ఉ.గం.9.40ని.లకు ప్రారంభమైనది)

(గౌరవ సభాపతి అధ్యక్ష స్థానం వహించారు)

(ప్రతిపక్ష సభ్యులు ఇవి సహజమరణాలు కాదు, జగన్‌రెడ్డి కల్తీ సారా మరణాలే, అసెంబ్లీలో అసత్యాలా అని రాసి ఉన్న ప్లకార్డులు పట్టుకుని తమ స్థానాలలో నిలుచున్నారు)

మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER): మీరు ఇచ్చిన వాయిదా తీర్మానాన్ని చదువుకున్నారా? చదువుతున్నాను వినండి. పశ్చిమ గోదావరి జిల్లా చింతలపూడి నియోజకవర్గం జంగారెడ్డి గూడెంలో జరిగిన మరణాలు 26 కల్తీ సారా సేవిత మరణాలు కాదని..

(ఈ సందర్భంలో ప్రతిపక్ష సభ్యులు 26 మరణాలు కాదు అధ్యక్షా అన్నారు.)

26 కాకపోవచ్చు.. అవి ఎన్ని మరణాలు అయినప్పటికీ ఆ మరణాలు సారా సేవిత మరణాలు కావని సహజ మరణాలేనని మంగళవారం నాడు శాసనసభలో చెప్పారు. ఇంత మంది అధికారులుండగా సారా ఎలా కాస్తారని శాసనసభలో ముఖ్యమంత్రి శ్రీ వైఎస్. జగన్మోహన్‌రెడ్డి ప్రస్తావించిన నేపథ్యంలో.. ఆబ్కారి మరియు మద్యనిషేధ శాఖ గత మూడు రోజులుగా సారా తయారీ దారులపై, అమ్మకం దారులపై

దాడులు జరిపి ఎఫ్ఐఆర్లు నమోదు చేయడాన్ని చూస్తే ముఖ్యమంత్రి వాస్తవాలను దాచిపెట్టి శాసనసభను మరియు ప్రజలను ఉద్దేశపూర్వకంగా తప్పుదోవ పట్టించడంపై సభలో చర్చించాల్సిందిగా కోరారు. Whoever doing the illicit brewing, they should be dealt with iron foot అని ముఖ్యమంత్రి గారు చెప్పారు. దానికి అనుగుణంగానే..

(అంతరాయం)

Please allow me to speak. అంటే మీరు చెప్పేదేమిటి అక్రమ సారా తయారీ, విక్రయ దారులపై దాడులు చేయవద్దంటారా, చెయ్యాలంటారా ? Hence, it is disallowed.

(ప్రతిపక్ష సభ్యులు పోడియం ముందుకు చేరుకుని అసెంబ్లీలో అబద్దాలా.. అసెంబ్లీలో అబద్దాలా అంటూ నినాదాలు చేయసాగారు)

ప్రశ్న నం.1483 (33)

సభ్యులు సర్వశ్రీ అశోక్ బెందాళం, నిమ్మల రామానాయుడు,మంతెన రామరాజు

**గౌరవనీయులైన ఉప–ముఖ్యమంత్రి (ఆరోగ్య, వైద్య, మరియు కుటుంబ సంక్షేమం) శాఖ గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ఃఃః

3. భూగర్భ జలాల్లో సిలికా, ఫ్లోరైడ్ మరియు పాథలేట్‌లు వంటి కొన్ని లోహాలు అధికంగా ఉండటం.
4. దీర్ఘ కాలిక కిడ్నీ వ్యాధులు.

ఇ) ప్రభుత్వం తీసుకున్న చర్యల వివరాలు అనుబంధం –II గా సభా సమక్షంలో ఉంచడమయింది.

అనుబంధం –I

శాసనసభ ప్రశ్న నెం.1483 (ఎ) ఖండానికి సమాధానం

వరుస సంఖ్య	**మండలం పేరు**	**సికెడి స్క్రీనింగ్ కోసం సీరం క్రియోటినైన్ పరీక్షించబడిన జనాభా**	**అసాధారణ విలువలు కనుగొనబడిన వారు 1.3 జి/డిల్ & అంతకంటే ఎక్కువ**
1	ఇచ్ఛాపురం	14580	554
2	కవిటి	57447	4908
3	కంచిలి	15824	1072
4	సోంపేట	29328	2220
5	మందస	35350	2155
6	పలాస	31295	1795
7	వజ్రపు కొత్తూరు	1498	32542
	మొత్తం	**2,16,366**	**14,202**

ఉద్దానం ప్రాంతంలో స్క్రీనింగ్ సమయంలో బేస్ లైన్ సర్వేలో మొత్తం 506 సి.కె.డి కేసులను గుర్తించడమయింది మరియు 2022 ఫిబ్రవరి వరకు ఫాలో అప్ సమయంలో మరో 444 కొత్త కేసులను కనుగొనడమయింది.

అనుబంధం –II

శాసనసభ ప్రశ్న నెం.1483లోని(సి) ఖండానికి సమాధానం

**సమస్యను పరిష్కరించడానికి ప్రభుత్వం తీసుకున్న చర్యలు ఃఃః

వరుస సంఖ్య	కేంద్రం పేరు	మొత్తం డయాలసిస్ యంత్రాలు	నిర్వహించిన డయాలసిస్‌ల మొత్తం సంఖ్య	ప్రస్తుత రోగులు
1	సి.హెచ్.సి పలాస (నెఫ్రో ప్లస్)	14	916	89
2	సిహెచ్.సి. సోంపేట (నెఫ్రో ప్లస్)	19	1120	110
3	సిహెచ్.సి. కవిటి (నెఫ్రో ప్లస్)	15	957	96
4	సిహెచ్.సి. హరిపురం (అపోలో)	7	600	70
5	టెక్కలి	10	630	74
	మొత్తం	65	4223	439

**3. మందులు ఃఃః

యూనిట్‌తో 200 పడకల సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిని ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం మంజూరును ఇచ్చింది. నిర్మాణం పురోగతిలో ఉంది.

7. సురక్షిత త్రాగునీటి సరఫరా :

సికెడి ప్రభావిత గ్రామాలకు సురక్షిత త్రాగునీటిని అందించడానికి 142 ఆటోమేటిక్ వాటర్ డిస్పెన్సింగ్ యూనిట్లతోపాటుగా 7 మదర్ ప్లాంట్లను ఏర్పాటు చేయడం జరిగింది.

8. స్పెషలిస్టు సేవలు :

(i) శ్రీకాకుళంలోని రిమ్స్ నుండి నెఫ్రాలజిస్టులు 15 రోజులకు ఒకసారి పలాసను సందర్శించి, సికెడి రోగులను పర్యవేక్షిస్తున్నారు. శ్రీకాకుళంలోని జిజిహెచ్ ఇద్దరు (2) నెఫ్రాలజీస్టులతో కూడిన నెఫ్రాలజీ విభాగాన్ని కలిగి ఉండటమే కాకుండా ఆసుపత్రిలో స్పెషలిస్టు సేవలను అందిస్తున్నది.

(ii) మార్గదర్శకాలననుసరించి నెఫ్రో ప్లస్ స్పెషలిస్టు సేవలను అందిస్తున్నది.

9. 104 సంచార వైద్య సేవలు :

ప్రభుత్వం 104 సంచార వైద్య వాహనాల ద్వారా అవసరమైన వైద్య సేవలను అందించడమే కాకుండా అవసరమైన మందులను కూడా సమకూరుస్తున్నది.

10. 108 అత్యవసర రవాణా సేవలు .

సి.కె.డి రోగులను గ్రామాల నుండి డయాలసిస్ కేంద్రాలకు తరలించేందుకు ప్రభుత్వం ఉచిత 108 అత్యవసర రవాణా సేవలను సమకూరుస్తున్నది.

11. డా. వైఎస్ఆర్ పింఛను కానుక :

(i) వైఎస్ఆర్ పింఛను కానుక క్రింద ప్రభుత్వం డయాలసిస్ రోగులకు నెలకు రూ.10,000/–ల చొప్పున మరియు III, IV, V దశల్లోని నాన్ – డయాలసిస్ రోగులకు నెలకు రూ.5000/–ల చొప్పున పింఛన్లను మంజూరు చేసింది. ప్రస్తుతం, జిల్లాలో 811 మంది కిడ్నీ రోగులకు పింఛన్లను మంజూరు చేయడమయింది. (725మంది డయాలసిస్ రోగులు మరియు 86 మంది నాన్–డయాలసిస్ రోగులు)

(ii) ఉద్దానం ప్రాంతంలో, డా.వైఎస్ఆర్ పింఛను కానుక క్రింద 302 మంది కిడ్నీ రోగులకు పింఛన్‌ను మంజూరు చేయడమయింది. (246 మంది డయాలసిస్ రోగులు మరియు 56 మండి నాన్ – డయాలసిస్ రోగులు)

12. సికెడి చికిత్స అనేది కేవలం సహాయ చికిత్స మాత్రమే. డయాలసిస్ మరియు మూత్ర పిండాల మార్పిడి, శాశ్వతమైనవి మరియు ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రులతో సహా జాబితాలో చేర్చిన ఆసుపత్రులలో డా.వైఎస్ఆర్ ఆరోగ్యశ్రీ పథకం క్రింద ప్రభుత్వం ఉచితంగా సేవలను అందిస్తున్నది.

శ్రీ కాపు రామచంద్రారెడ్డి(SRI KAPU RAMACHANDRA REDDY)(రాయదుర్గం)ః అధ్యక్షా, వాస్తవ విషయాలను మీ దృష్టికి తీసుకువస్తున్నాను. ఈ ప్రభుత్వం రైతు భరోసా కేంద్రాల్లోనే ప్రస్తుతం విత్తనాల సరఫరా చేస్తుంది. కాని గత ప్రభుత్వంలో రాయదుర్గం దగ్గర వేపురాళ్ల గ్రామంలో కొప్పుల ఈశ్వరప్ప అనే ఒక రైతు మార్కెట్ యార్డ్‌కు విత్తనాల కొనుగోలుకు వెళ్లి విత్తనాలు ఇంటికి తీసుకువచ్చిన తరువాత రాయదుర్గానికి వచ్చారు, టీ త్రాగి రోడ్డు దాటుతూ ప్రమాదవశాత్తు చనిపోయారు. చనిపోయిన ఆ వ్యక్తి విత్తన కొనుగోలు కేంద్రం వద్ద చనిపోయినట్లుగా ఆనాటి తెలుగుదేశం నాయకులు చిత్రీకరించారు. ఆ శవంతో రాజకీయాలు చేశారు. అటువంటి ఘనత ప్రతిపక్ష తెలుగుదేశం నాయకులది. అధ్యక్షా ఈ ప్రతిపక్ష సభ్యులకు ఆనాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాజధాని హైదరాబాద్ బషీర్‌బాగ్ కాల్పుల్లో చనిపోయిన శవాలు కనిపించలేదా, ఆనాటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారి పిచ్చి పరాకాష్టకు చేరిన కారణంగా గోదావరి పుష్కరాల్లో తొక్కిసలాట జరిగి 29 మంది చనిపోతే ఆ శవాలు కనిపించలేదా వీరికి.. ఇప్పటికీ ఎవరు చనిపోయినా ఆ వ్యక్తి ఏ పార్టీకి చెందిన వ్యక్తి , ఏ కులం అని అడుగుతూనే ఉంటారు. ప్రతి శవానికి పార్టీని, కులాన్ని అంట గడుతున్నారు. ఆనాటి కర్నాటక ముఖ్యమంత్రి యడ్యూరప్ప గారి నియోజకవర్గమైన శివమొగ్గకు అనంతపురం జిల్లా రాయదుర్గం నుండి కొంత మంది ప్రజలు పనుల నిమిత్తం వెళ్లారు. అక్కడ జరిగిన బాంబు పేలుళ్లలో స్థానిక ప్రజలతోపాటు కొంత మంది రాయదుర్గం నుండి వెళ్లిన వారు కూడా చనిపోయారు. వారు కూడా రామచంద్రారెడ్డి వలన చనిపోయారంటూ రాజకీయం చేశారు. విచారణలో తేలిందేమంటే పేలుళ్లు జరిగిన గోడౌన్ తెలుగుదేశం నాయకులదేనని తేలింది. మా జిల్లాలో ఇటీవల ఆటో, కారు ఎదురెదురుగా వస్తూ జరిగిన యాక్సిడెంట్ బాధితుల వద్దకు వెళ్లి .. మీరు ఏ పార్టీకి చెందిన వారు అని అడిగారు. ఆ యాక్సిడెంట్‌కు కారణం వైఎస్ఆర్ నాయకులంటూ ధర్నాలు చేపట్టారు. నిదానంగా తెలుసుకుంటే అది సాధారణ యాక్సిడెంట్. కనిపించిన శవాల వద్దకెళ్లి చనిపోయిన వ్యక్తి ఏ పార్టీ, ఏ కులం అని తెలుసుకుంటుంటారు. చివరకు ఎవరైనా ప్రేమ వివాహాల చేసుకున్నా కూడా వారు ఏ కులానికి చెందిన వారని అడుగుతుంటారు. మంత్రిగారు, ముఖ్యమంత్రి గారు నిజాలు చెప్పినప్పటికీ ఇంకా అల్లరి చేస్తూనే ఉన్నారు, వీరిని ఏమనుకోవాలి? అక్రమ సారా వ్యాపారులు, తయారీ దారులపై దాడులు చేస్తే తప్పు, చేయకుంటే తప్పు అంటారు. పచ్చకళ్ల వారికి దేశమంతా పచ్చగా కనిపించినట్లుగా వారు చేసే దుర్మార్గాలను అందరూ చేస్తున్నట్లు భ్రమపడుతున్నారు. ఇటువంటి నీచ, నికృష్ట మనుష్యులు ఈ భూమి మీద వేరే ఎవరూ ఉండరు. ఈ పసుపు పార్టీ నాయకులకు కొమ్ములు, కోరలు పెడితే నిజమైన రాక్షసులు, దుర్మార్గులు అవుతారు.

శ్రీ కరణం ధర్మశ్రీ (SRI KARANAM DHARMASRI)(చోడవరం): గౌరవ ప్రతిపక్ష సభ్యులు ప్రతిరోజూ సభలో సర్కస్ కంపెనీ తరహాలో విన్యాసాలు చేస్తున్నారు. వారి నాయకుని మెప్పుకోసమే చేస్తున్నారు. సభలో ప్రతిపక్ష సభ్యుల ప్రవర్తన బాగులేదు. ప్రజాసమస్యలు, గృహనిర్మాణాలు, బడ్జెట్‌పై చర్చలు అంటే చర్చల్లో పాల్గొనరు. వారన్నట్లు నాటుసారా, మద్యంపై చర్చిద్దామన్నా రావడం లేదు. కేవలం వారికి కావాల్సింది అల్లరి మాత్రమే, ఇటువంటి చర్యలను ప్రజలు క్షమించరు.

ఉ.9.50

(అప్పటికే పోడియం మెట్ల వద్దనున్న ప్రతిపక్ష సభ్యులు అసెంబ్లీలో అసత్యాలా, ఇవి సహజ మరణాలు కాదు జగన్మోహన్‌రెడ్డి కల్తీసారా మరణాలు అని రాసి ఉన్న ప్లకార్డులతో, అసెంబ్లీలో అబద్దాలు అంటూ నినాదాలు చేయసాగారు. ఆర్‌డిఒ, ఎస్‌ఐబి రిపోర్టులు, ఎఫ్‌ఐఆర్‌లున్నాయని అన్నారు)

ఎందుకు చెబుతున్నానంటే, క్వశ్చన్ అవర్ ఉంది. ప్రతిపక్ష సభ్యుల ప్రశ్నలు కూడా ఉన్నాయి. ఆ ప్రశ్నల మీద చర్చిద్దామంటే వాటికి ప్రిపేర్ అయి వారు రారు. ఒకరు డైరెక్షన్ చెబితే వాళ్లు ఇక్కడకు వచ్చి యాక్షన్ చేయడం. ఏంటి అధ్యక్షా ఇది? ఇక్కడున్న గౌరవ సభ్యులందరం నియోజకవర్గ సమస్యలను చర్చిద్దామని ప్రిపేర్ అయి వస్తే, ప్రతిపక్షం వారికి అదేమీ పట్టదు. ప్రజల సమస్యలు పట్టవు, ప్రజల గురించి ఆలోచించరు. కేవలం రగడ, రాజకీయం చేయడమే వాళ్ల పరమావధి. శవాలపై పేలాలు, అసెంబ్లీలో ప్రేలాపనలు. ఇది వారికి తగదు. మంచిది కాదని చెబుతున్నాను. ఎన్నాళ్లు అధ్యక్షా? ప్రతిరోజూ ఇదే భరించడం. ప్రతిపక్షంలో కూడా చాలామంది సీనియర్ సభ్యులున్నారు. హుందాగా వ్యవహరించాల్సింది పోయి, వాళ్లు అబద్ధాలకు అలవాటుపడ్డారు. అందుచేత అబద్ధాల కొటేషన్‌ను పట్టుకొని సభకు వచ్చారు. అసెంబ్లీలో అబద్ధాలాడటం వాళ్లకు అలవాటు. నిజాలు చెప్పడం, నిజాయితీగా, నిక్కచ్చిగా, నిస్వార్థంగా ఉండడం, సభా సంప్రదాయాలను గౌరవించడం మాకు అలవాటు. ఇప్పటికైనా సరే వాళ్ల తీరు బాగోలేదు అధ్యక్షా. చాలా ఆవేదనతో మాట్లాడుతున్నాము. ఎందుకంటే వంట సారాలు, కల్తీ సారా వల్ల సామాన్యుల ప్రాణాలు తీయడం, అన్ని రాజకీయ అలవాట్లూ వాళ్లకు ఉన్నాయి.

(ప్రతిపక్ష సభ్యులచే అభ్యంతరం)

శ్రీ కాకాణి గోవర్ధన్ రెడ్డి (SRI KAKANI GOVARDHAN REDDY) (సర్వేపల్లి): అధ్యక్షా, ఎంతో ప్రాధాన్యత కలిగిన ఈ బడ్జెట్ సెషన్‌లో మొదటి రోజు నుంచీ తెలుగుదేశం పార్టీ చేస్తున్న విన్యాసాలు చూస్తున్నాము. వాళ్లదే ఈ సభ అన్నట్టుగా, వాళ్లే దీనిని నిలుపుతాము, నిలుపరిస్తామనే విధంగా మాట్లాడి, మా సభ్యుల హక్కులను హరించే అధికారం తెలుగుదేశం పార్టీ శాసన సభ్యులకు ఎక్కడుంది అని ఈ సందర్భంగా అడుగుతున్నాము? మొదటి రోజు నుంచీ చూస్తున్నాము. లేనిదానిని ఉన్నట్టుగా సృష్టించడం, ఏదో ఒక విధంగా గందరగోళం చేయడం, స్టేల్‌మేట్ తీసుకురావడం. ఈ రోజు ఉన్న సమస్య ఏంటి? ప్రతిపక్షం వారు చాలా ప్రశ్నలు వేశారు. చర్చ జరిగితే ప్రజల్లోకి ఈ ప్రభుత్వ

పనితీరు గురించి వెళుతుంది. వారిని నిలదీయమనండి. నిలదీసే అవకాశం వారికి ఉంది. వారు ప్రశ్నలు వేసి ఎందుకు తోక ముడిచి, సభాపతి పోడియం వద్దకు వెళ్లడం వల్ల ఉపయోగం ఏంటి? వారు వేసిన ప్రశ్నలకు ఈ ప్రభుత్వం ధీటుగా సమాధానం చెప్పగలదు. వారు తోక ముడుచుకొని పారిపోవాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. కాబట్టి ఈ రోజు వారు దాని నుండి బయట పడటానికి సభను ఆపేస్తే, దీని ద్వారా ఈ రోజు ప్రభుత్వం చేస్తున్న పనులు, ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలు, చర్యలు....

ఈ రోజు రైతులకు సంబంధించిన ప్రధాన ప్రశ్నలున్నాయి. ప్రజల ప్రాణాలకు, వాళ్ల ఆరోగ్యానికి సంబంధించిన సమస్యలపై ప్రశ్నలున్నాయి. వీటన్నిటినీ వదిలిపెట్టి కేవలం ఈ సభను జరగనివ్వం అన్నది సమర్థనీయం కాదు. ఇది సరైన పద్ధతి కూడా కాదు. వారికి అలవాటైపోయింది. ఎక్కడైనా ఉల్లిపాయలు లేక ఎరైనా క్యూలో చచ్చిపోయినా, ఆ, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ వాళ్లు చంపేసారు, విత్తనాలకు సంబంధించి ఏదైనా సమస్య వచ్చినా అదే.. అంటే, ఏవిధంగా వాళ్లు తయారయ్యారంటే ప్రజల్లో వారికున్న పరపతి, ఉనికి కోల్పోయారు కాబట్టి, వాళ్లను ప్రజలు పట్టించుకునే పరిస్థితిలో లేరు కాబట్టి, లేనిది ఉన్నట్టుగా సృష్టించి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మీద, ప్రభుత్వం మీద బురద జల్లి దానివల్ల లబ్ధి పొందాలనే ఒక దుర్మార్గమైన ఆలోచన తప్ప, ఎక్కడా ప్రజా సమస్యల గురించి పట్టించుకోవాలనే ఆలోచన వాళ్లకు లేదు. ప్రభుత్వం చేసిన పొరపాట్లలో ఏదైనా నిలదీయాలనే లక్ష్యంతో వాళ్లు పనిచేస్తే ఈ రోజు ప్రశ్నల రూపంలో వాళ్లు అడిగే వారు. ఇవన్నీ వాళ్లకు అవసరం లేదు. అసెంబ్లీ నడవకూడదు, పదిమందిమి ఉన్నాము, ఆ పదిమందిమి కలిసి అసెంబ్లీను అడ్డుకుంటామనడం సరైన విధానం కాదు. అధ్యక్షా, మీరు మా సభ్యులందరి రెస్పూ్యకు రావాల్సిన అవసరం ఉంది. వాళ్లకు ఎలాగూ ప్రజల సమస్యలు పట్టవు. వాళ్లు ప్రజల మీద కక్ష కట్టి ఉన్నారు. వాళ్లను 23సీట్లకు ప్రజలు పరిమితం చేశారు కాబట్టి రాష్ట్ర ప్రజల అంతు చూడడమే ధ్యేయంగా బయట చంద్రబాబునాయుడుగారు వాళ్లకు డైరెక్షన్ ఇవ్వడం, వాళ్లు ఇక్కడకు వచ్చి యాక్షన్ చేయడం. మేము కోరేదేమంటే, సభాపతిగా మీరు మా రెస్పూ్యకు రావాలి. ఈ రోజు ఉన్న ముఖ్యమైన ప్రశ్నలకు మంత్రివర్యులు సమాధానం చెప్పాల్సిన అవసరం ఉంది. లేనిది ఉన్నట్టుగా చిత్రీకరించి, జరగనది జరిగినట్టుగా ఈ రోజు భ్రమింప చేసే విధంగా, వాళ్లు చేసిన ప్రయత్నాలను మేము ఖండిస్తున్నాము. అధ్యక్షా, ఈ సభ సజావుగా సాగాలంటే... మీరు సభాపతిగా ఎన్ని అవమానాలను భరిస్తున్నారో చూడటానికి మాకే బాధగా ఉంది. సభాపతి స్థానంలో కూర్చున్న వ్యక్తిని ఎంత అవమానాలపాలు చేస్తున్నారంటే, ఇవన్నీ కూడా, రాబోయే రోజుల్లో ప్రతిపక్ష సభ్యుల గురించి చర్చించుకునే పరిస్థితి ఏర్పడుతుంది. ఇంత దౌర్భాగ్యంగా సభాపతి పట్ల, ప్రభుత్వం పట్ల, ముఖ్యమంత్రిగారి పట్ల వాళ్లు మాట్లాడే తీరు, తెలుగుదేశం పార్టీ ఫలానా రోజు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఇంత దిగజారుడు పనులు చేశారనేదానికి వాళ్లు నాంది పలికినవాళ్లు అయ్యారని రేపు రాబోయే రోజుల్లో ప్రజలు అనుకుంటారు. అన్ని రకాల అవమానాలను భరిస్తున్నాము. ప్రతిపక్ష సభ్యులు రకరకాల మాటలు మాట్లాడుతున్నారు. ప్రజల కోసం సంయమనం పాటిస్తున్నాము. కాబట్టి ఇటువంటి

పరిస్థితుల్లో వారిపై సరైన చర్యలు తీసుకుని మా హక్కులను కాపాడాల్సిన బాధ్యత సభాపతిగా మీమీద ఉంది కాబట్టి ఆ దిశగా మీరు చర్యలు చేపట్టాలని కోరుతూ సెలవు తీసుకొంటున్నాను. నమస్కారం.

(ప్రతిపక్ష సభ్యులచే అభ్యంతరం)

శ్రీ చింతల రామచంద్రా రెడ్డి (SRI CHINTHALA RAMACHANDRA REDDY) (పీలేరు)ః అధ్యక్షా, శాసనసభ సమావేశాలు మొదలైనప్పటినుంచీ ప్రతి రోజూ ప్రశ్నోత్తరాల సమయాన్ని బుల్‌డోజ్ చేస్తున్నారు. కొత్తగా ఎన్నికైన శాసనసభ్యులు చాలామంది ఉన్నారు. చాలామంది సభ్యులు ప్రశ్నోత్తరాల సమయంలో మాట్లాడాలని ఈ సభకు వస్తున్నారు. సభ ఒక రోజు నిర్వహించాలంటే ప్రభుత్వానికి ఎంత వ్యయం అవుతుందో ఎప్పుడైనా వాళ్లు ఆలోచించారా?

రెండవది, దీనిమీద మీరు ఒక రూలింగ్ ఇవ్వాలి. ముఖ్యంగా ఈ క్వశ్చన్ అవర్‌ను బుల్‌డోజ్ చేయకుండా కచ్చితంగా మీరు రూలింగ్ ఇవ్వాల్సిన అవసరం ఉందని విజ్ఞప్తి చేస్తున్నాను.

(అసెంబ్లీలో అబద్ధాలా అంటూ ప్రతిపక్ష సభ్యులు నినాదాలు చేయసాగారు)

మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER)ః మీ స్థానాలకు వెళ్లి కూర్చోండి. సత్యప్రసాద్‌గారూ, రామకృష్ణబాబుగారు, అశోక్ గారూ, రామ్మోహన్ గారూ, చిన రాజప్పగారూ మీ స్థానాల్లోకి వెళ్లి కూర్చోండి. రామ్మోహన్ గారూ మీరు సీనియర్ సభ్యులు, వారి స్థానాల్లోకి వెళ్లి కూర్చోమని మీరైనా చెప్పండి.

(ప్రతిపక్ష సభ్యులచే అభ్యంతం)

మీరు మీ స్థానాల్లోకి వెళ్లి కూర్చోండని చాలాసార్లు చెప్పాను. పదే పదే మీకు విజ్ఞప్తి చేస్తున్నాను. ప్రతిసారి..

(ప్రతిపక్ష సభ్యులచే అభ్యంతరం)

సత్యప్రసాద్ గారూ వెయిట్.. ప్రతిసారీ మీరు సభను స్టేల్‌మేట్ చేస్తున్నారు. మీ ఒక్క ఇస్యూ కోసం మిగతా సభ్యుల హక్కులను మీరు ప్రతిసారి లాక్కుంటున్నారు. ఇది మంచి సంస్కారం కాదు. మీరు కూడా శాసనసభ్యులుగా హుందాతనం నేర్చుకోండి. సంస్కారాన్ని అలవర్చుకోండి. వ్యక్తిత్వాన్ని పెంపొందించుకోండి. ఎందుకిలా మీరు దిగజారిపోతున్నారు? బయట, ప్రజలు మనల్ని చూసి అసహ్యించుకుంటున్నారు, ఏంటిది? You are the elected Representatives. మీరు కూడా ఈ సభలో గౌరవ శాసనసభ్యులు. ఏంటిది? మీరు ఇంత అగౌరవంగా వ్యవహరించడం మంచి పద్ధతి కాదు. ఈ స్థానంలో నేనున్నా, మీరున్నా, ఎవరున్నారనేది కాదు. ఈ శాసనసభ వ్యవస్థను గౌరవించండి.

(అన్నీ అబద్ధాలే, అసత్యాలే మాట్లాడుతున్నారని ప్రతిపక్ష సభ్యులు అన్నారు)

ఇది కరెక్ట్ కాదు. మీరు మీ స్థానాల్లో కూర్చోండి. ఎన్నిసార్లు చెప్పినా మీపాటే పాడుతున్నారు. మీ పంథాలో మీరు ఉన్నారు. తప్పనిసరి పరిస్థితుల్లో, తప్పనిసరి పరిస్థితుల్లో, తప్పనిసరి పరిస్థితుల్లో ఈ చర్యకు ఉపక్రమించమని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. మినిస్టర్ గారూ.

(ప్రతిపక్ష సభ్యులచే అభ్యంతరం)

ఉ.10.00

శ్రీ ఆళ్ల కాళీకృష్ణ శ్రీనివాస్ (ఆళ్ల నాని) (SRI ALLA KALI KRISHNA SRINIVAS)(ALLA NANI): అధ్యక్షా గౌరవ సభ్యులందరూ కూడా ఉదయం నుంచీ గౌరవ ముఖ్యమంత్రి గారు అసెంబ్లీలో అసత్యాలు మాట్లాడారని చెబుతున్నారు. వాళ్ళు మాట్లాడుతూ నిన్న రాత్రి ఒక మరణం సంభవించిందని అన్నారు. ఆ మరణం కల్తీ సారాకో, నాటు సారాకో సంబంధించిందని చెప్పి వాళ్ళు అసెంబ్లీకి ప్లకార్డులతో వస్తున్నారు. ఆ మరణానికి సంబంధించి వాస్తవాలను సభకు, సభ ద్వారా ప్రజలందరికీ తెలియచేస్తాను. ప్రతిపక్షం వాళ్ళు, ప్రభుత్వం మీద ఏవిధంగా బురద జల్లుతున్నారనే విషయం నేను చెప్పే ఈ ఒక్క ఉదాహరణతో ప్రజలందరికీ అర్థం అవుతుంది. నిన్న రాత్రి 7గంటలకు చనిపోయినటువంటి వ్యక్తి 11వ తారీఖున జంగారెడ్డిగూడెంలో అనారోగ్యానికి గురయ్యాడు. అదే రోజు ఆ వ్యక్తిని ఏలూరు, తరువాత గుంటూరు ఆసుపత్రులకు రిఫర్ చెయ్యడం జరిగింది. రిఫర్ చేసిన తరువాత, 12వ తారీఖు మధ్యాహ్నం నేను స్వయంగా గుంటూరు ఆసుపత్రి సూపరింటెండెంట్ గారిని ఆ వ్యక్తి అనారోగ్యానికి కారణమేమిటని అడగడం జరిగింది. ఆ వ్యక్తి బ్రెయిన్ హెమరేజ్‌తో బాధపడుతున్నాడు, బ్రెయిన్‌లో బ్లీడింగా అవుతోందని, పరిస్థితి ఆందోళనకరంగా ఉందని 12వ తారీఖు మధ్యాహ్నం 3 గంటలకు ఆసుపత్రి సూపరింటెండెంట్ గారు నాకు స్వయంగా చెప్పడం జరిగింది. ప్రభుత్వ వైద్యులు ఎంత ప్రయత్నించినా, దురదృష్టవశాత్తు ఆ వ్యక్తి నిన్న రాత్రి 7 గంటలకు మరణించారు. Medico Legal Certificate (MLC) Report వచ్చింది, పూర్తి medical report రావలసి ఉంది. ఈలోగానే ప్రతిపక్షం వాళ్ళు ముఖ్యమంత్రి అసత్యాలు మాట్లాడుతున్నారని అసెంబ్లీకి ప్లకార్డులు తీసుకువస్తున్నారు. నేను అడుగుతున్నాను నిజంగా అవి కల్తీ సారా మరణాలే అయితే ఆ లక్షణాలు ఎలా ఉంటాయో వీరికి తెలియదా అధ్యక్షా, ప్రజలందరికీ తెలుసు. కల్తీసారాతో మరణించిన వ్యక్తుల రోగ లక్షణాలు అన్నీ ఒకేలాగా వుండాలి. వారికి వాంతులు రావడమో, కడుపు నొప్పి రావడమో, ఏదైతే కల్తీ సారా త్రాగడం వల్ల కలుగుతాయో ఆ లక్షణాలు ఈ మరణించిన వ్యక్తులందరిలో ఉండాలి కదా. కానీ ఆ వ్యక్తులలో కొందరు కిడ్నీ వ్యాధితో, లివర్ వ్యాధితో, కార్డియాక్ అరెస్ట్‌తో మరణిస్తే కూడా, ప్రతిపక్షం సభను తప్పుదోవ పట్టిస్తూ, ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి గారి మీద బురద జల్లే ప్రయత్నాలు చేస్తున్నారు. వారు ఈ ప్రయత్నాలు మానుకోవాలి. ఈరోజు నేను ప్రతిపక్షం వారిని అడుగుతున్నాను శ్రీకాకుళం జిల్లా ఉద్దానం ప్రాంతంలో ప్రజలందరూ కూడా కిడ్నీ వ్యాధులతో తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారు, అక్కడ ప్రభుత్వం ఎటువంటి చర్యలు తీసుకుంది అని అడిగారు. కానీ

అక్కడి ప్రాంతవాసుల మీద వాళ్ళకు ఉన్నది కపట ప్రేమ అని ప్రజలందరికీ అర్థమయ్యే విధంగా ఈ రోజు వాళ్ళ ప్రవర్తన వుంది. ఈరోజు ఉద్దానంకు సంబంధించిన వివరాలన్నీ తీసుకుని వచ్చి, ప్రభుత్వం ప్రజలకు మేలు జరిగేందుకు ఏవిధమైన చర్యలు తీసుకుంటోంది అనే విషయం చర్చిద్దామంటే అసెంబ్లీలో జరుగుతున్నది ప్రజల దృష్టికి తీసుకువెళ్ళే అవకాశం కూడా ఇవ్వకుండా, ఈవిధంగా ప్రవర్తించడం ప్రజలందరూ గమనిస్తూ ఉన్నారు. ప్రజలకు అవసరమైన చర్చలు, ప్రభుత్వం నుంచి రాబట్టవలసిన సమాధానాలను గురించి ఆలోచించకుండా, ఈ విధంగా బాధ్యతారాహిత్యంగా ప్రవర్తించడం ఎంతవరకు సబబు అనేది వారి విచక్షణకే వదలివేస్తున్నాను అధ్యక్షా.

(అసెంబ్లీలో అబద్ధాలా?, సభను తప్పుదోవ పట్టిస్తున్న ముఖ్యమంత్రి సమాధానం చెప్పాలి, కల్తీసారా కాయట్లేదా?, జుడీషియల్ ఎంక్వైరీ వేయాలి, సత్యమేవ జయతే అంటూ నినాదాలు చేస్తూ, ప్లకార్డులు పట్టుకుని ప్రతిపక్షనేతలు సభాపతి పోడియం వద్దకు చేరి సభకు అంతరాయం కలిగించారు)

MR.SPEAKER: Minister garu, please move the motion.

SRI KALATTUR NARAYANASWAMY (DEPUTY CHIEF MINISTER (PROHIBITION AND EXCISE): Sir, with your permission, I beg to move:

"That Under Sub Rule (2) of Rule 340 of the Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly, I request that the following Members may be suspended from the service of the House for today i.e. 16th March, 2022".

1) Sri Nimmakayala China Rajappa
2) Sri Velagapudi Ramakrishna Babu
3) Smt. Adireddy Bhavani
4) Sri Bendalam Ashok
5) Sri P.G.V.R.Naidu (Gana Babu)
6) Sri Vegulla Jogeswara Rao
7) Sri Gadde Ramamohan Rao
8) Sri Mantena Ramaraju
9) Sri Gottipati Ravi Kumar (Bujji)
10) Sri Yeluri Sambasiva Rao
11) Sri Anagani Satya Prasad

అయ్యా.. మీరు అబద్ధాలతో పుట్టారు, అబద్ధాలతో పెరిగారు, అబద్ధాలతో రాజకీయాలు చేస్తున్నారు. ఇది వాస్తవం. రేపు మీ బండారాలను బయటికి తీసుకుని వస్తా, దానికి మీరు సమాధానం చెప్తే, నేను రాజకీయాలకు స్వస్తి చెప్తాను.

MR.SPEAKER: Please.. మీరు continuousగా సభని stalemate చేస్తున్నారు. మిగిలిన శాసనసభ్యుల హక్కులను, వారి సమస్యలను చెప్పుకునే అవకాశాలను, మీరు పూర్తిగా pandemoniumతో సభ విలువైన సమయాన్ని హరిస్తున్నారు. కనుక ఈ సందర్భంగా మంత్రిగారు move చేసినటువంటి motionని నేను పునరుద్ఘాటిస్తున్నాను.

Motion moved. Now, the question is.

"That Under Sub Rule (2) of Rule 340 of the Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly, I request that the following Members may be suspended from the service of the House for today i.e. 16th March, 2022".

1) Sri Nimmakayala China Rajappa
2) Sri Velagapudi Ramakrishna Babu
3) Smt. Adireddy Bhavani
4) Sri Bendalam Ashok
5) Sri P.G.V.R.Naidu (Gana Babu)
6) Sri Vegulla Jogeswara Rao
7) Sri Gadde Ramamohan Rao
8) Sri Mantena Ramaraju
9) Sri Gottipati Ravi Kumar (Bujji)
10) Sri Yeluri Sambasiva Rao
11) Sri Anagani Satya Prasad

Those who are for the motion, please say 'Aye'

Those who are against, please say 'No'

'Ayes' have it, 'Ayes' have it

The motion is carried and the Members are suspended from the Service of the House for today i.e. 16th March, 2022.

దయచేసి మీరు ఈ సభ నుండి బయటకు వెళ్లవలసిందిగా కోరుతున్నాను. సత్యప్రసాద్ గారు ప్లీజ్ వెళ్ళండి.

(వెళ్ళిపోతున్నాము సార్ అంటూ సస్పెండ్ అయిన ప్రతిపక్ష సభ్యులు సభ నుంచి బయటకు వెళ్ళారు)

MR.SPEAKER: Now, the House is adjourned for tea break.

(The House then adjourned at 10.00 a.m.)

ఉ.10.40

(THE HOUSE RE-ASSEMBLED AT 10.40 A.M. WITH THE HON'BLE DEPUTY SPEAKER IN THE CHAIR)

MR.DEPUTY SPEAKER: The remaining questions are deemed to have been answered.

SAFEGUARDING PADDY FARMERS FROM BROKERS

L.A.Q No.1539(34)

Sri Kakani Goverdhana Reddy, Sri Gudivada Amarnath, Sri G. Srinivas Naidu, Sri Jogi Ramesh, Sri Simhadri Ramesh Babu, M.L.A's.

Will the Minister for Civil Supplies be pleased to state:

a. The full details of modalities adapted by the Government for procuring paddy from farmers;
b. The quantum of paddy being procured and the amount paid to the farmers so far; and
c. The steps taken by the Government to save the farmers from private buyers?

HON'BLE MINISTER FOR CONUSMER AFFAIRS, FOOD AND CIVIL SUPPLIES (SRI KODALI SRI VENKATESWARA RAO)(NANI)

a. Govt. Of AP has taken several initiatives to benefit the farmers. One of the such measures is establishment of Rythu Bharosa Kendras (RBK) as one stop solution for all farmers requirements / related issues.

   Farmers details viz., name, land Sy.No., extent, crop grown, expected yield, Aadhar No. Phone No., Bank Acct. Details are registered in the e-Crop portal of Agriculture Dept., and e-KYC done by Village Agriculture Assistants. Procurement of paddy will be done on the basis of e-Crop and e-KYC data of Agriculture department.

   Paddy Procurement Centers (PPCs) are opened at all Paddy growing RBKs across the state for the easy access of the farmers. Procurement Support Agencies (PSAs) (PACS/DCMS/GCC/SHG) will run procurement operations at RBKs.

   7000 Paddy Procurement centers have been opened at RBKs i.e. more than 7000 Nos. So that maximum farmers can be covered and benefitted for the MSP purchase.

   2925 PSAs are engaged to run PPC at RBKs.

   If quality of paddy is in adherence to FAQ norms as prescribed by GoI, paddy shall be procured immediately. If paddy quality is not in conformity to FAQ norms, technical staff will sensitize and request farmers to bring the paddy to the FAQ norms i.e. 17 percent moisture by drying etc. PPC staff will again reschedule paddy purchase of such farmers by issuing coupons.

   All Agri Advisory Boards/ VAAs / Volunteers have given awareness among farmers on MSP, e-Crop data, paddy varieties and FAQ norms.

Nearly 21000 persons were involved in all paddy procurement operations and more than 10000 Hamalis per day will be engaged for packing and loading of paddy.

Aadhar based payments are made to the farmers directly into the bank account based on e-Crop and e-KYC data shared by Agri. Dept,.

b. The quantum of paddy procured is 36,75,996 MTs and the amount paid to farmers so far 4676.96 Crores.
c. Procurement of paddy is being done on the basis of e-Crop and e-KYC data of Agriculture department. All the farmers (including tenant farmers) are registered in e-Crop portal by VAAs before commencement of paddy procurement.

Social audit also was conducted every week by displaying ecrop data in all RBKs.

PPCs at RBKs are arranging all necessary requirements such as Gunny bags, arrangement of hamalies and vehicles for transportation of paddy from farmgate to mill gate.

AP Govt. Has taken initiatives to prevent the influx of paddy from others states by blocking survey numbers and frequent surveillance check at the borders so that AP farmers will be benefitted under MSP.

Control rooms are established at State level and District level to redress the grievances of the farmers through Toll free numbers i.e. 1902 and 155251 during procurement season.

The details of Paddy sold by the farmers to the rice millers will be recorded by the staff of RBKs and examining whether the paddy was purchase at MSP and about price.

ENHANCEMENT OF PENSIONS TO LANDLESS POOR IN CAPITAL REGION

L.A.Q No.1544(35)

Sri Anagani Satya Prasad, Dr.Dola Sree Bala Veeranjaneya Swamy, Smt. Adireddy Bhavani, M.L.A's.

Will the Minister for Municipal Administration be pleased to state:

a. Whether it is a fact that the Government has assured to increase the pension to the landless poor in the Capital Region of Amaravati from Rs.2500/- to Rs.5000/-;
b. Whether it has been brought to the notice of the Government that pensions for the last few months have not been disbursed to them; and

c. The steps being taken by the Government to increase the pension amount to Rs.5000/- and to clear the arrears?

HON'BLE MINISTER FOR MUNICIPAL ADMINISTRATION AND URBAN DEVELOPMENT (SRI BOTCHA SATYANARAYANA)

a. Government earlier had assured as per the Act 27 of 2020 to enhance the pension for landless poor in capital region Amaravati from Rs.2500/- to Rs.5000/- per month. However, the Act 27 of 2020 has since been repealed.
b. Monthly bills for the pensions have been paid upto the month of December, 2021. Payments for January, 2022 and February, 2022 is under process.
c. Does not arise as the Act 27 of 2020 has been repealed.

INVESTMENTS IN THE STATE

L.A.Q No.1496(36)

Sri Kothari Abbaya Chowdary, Sri Maddisetty Venugopal, Sri Vasantha Venkata Krishna Prasad, Sri Kadubandi Srinivasa Rao and Sri Merugu Nagarjuna, M.L.A's.

Will the Minister for Industries and Commerce be pleased to state:

a. The aims and objectives of conferences that have been held to attract foreign investments since, 2019 to till date in the State; and
b. The outcome and the details thereof?

HON'BLE MINISTER FOR FINANCE, PLANNING, LEGISLATIVE AFFAIRS, INDUSTRIES AND COMMERCE (SRI BUGGANA RAJENDRANATH)

a. Government have conducted various Investor outreach programmes such as conferences/Round Tables/ Road Shows / Webinars / Summits Diplomatic Outreach programs with Ambassadors, High Commissioners and Consul Generals with an aim to market Andhra Pradesh as an Investment Destination both in India and Abroad, for attracting investments and to make collaborations in areas of interest to the State.
b. As a result of the outreach programmes conducted, the State has attracted the following Large and Mega Projects:
    - 91 Large and Mega Projects with committed investment of INR 36,303.86 Crore were grounded since June 2019.
    - 70 Large and Mega Projects (Incl 5 PSUs) with committed investment of INR 1,61,154.85Cr are under active implementation
    - In addition, 31 Large and Mega projects with an investment of Rs.41,434Cr are in the initial stages of implementation.

ILLEGAL TRANSPORTATION OF PDS RICE

L.A.Q No.1545(37)

Sri Atchannaidu Kinjarapu, Dr.Dola Sree Bala Veeranjaneya Swamy, Sri Nimmakayala China Rajappa, Sri Mantena Ramaraju, Dr.Nimmala Rama Naidu, M.L.A's.

Will the Minister for Civil Supplies be pleased to state:

a. Whether it has been brought to the notice of the Government that the cases of illegal transportation of Public Distribution System (PDS) rice are on rise;
b. If so, the district-wise details of the quantum of ration rice that has been seized from 2019 to till date; and
c. The action taken by the Government against the persons responsible thereof?

HON'BLE MINISTER FOR CONUSMER AFFAIRS, FOOD AND CIVIL SUPPLIES (SRI KODALI SRI VENKATESWARA RAO)(NANI)

a. No Sir.
b. However, during the surprise inspections conducted by the enforcement staff, 1.53 lakh quintals of rice were seized from 2019.
c. Cases under Section 6-A of the Essential Commodities Act, 1955 were booked against the persons who involved in diversion of PDS rice. Apart from booking 6-A cases, criminal cases were also filed against the persons involved in diversion of PDS rice.

YSR ZERO INTEREST LOAN SCHEME

L.A.Q No.1508(38)

Sri Jogi Ramesh, Sri Kottu Satyanarayana, Sri Thopudurthi Prakash Reddy, Sri Annabathuni Siva Kumar, Sri Dulam Nageswara Rao, Sri Parvatha Sri Purnachandra Prasad, M.L.A's.

Will the Minister for Agriculture be pleased to state:

a. Whether the Government has aimed at uplifting the standards of living of the farmers by providing YSR zero interest Loans;
b. If so, the details thereof; and
c. The number of farmers benefitted and the quantum of amount spent so far by the Government from 2019 to till date?

HON'BLE MINISTER FOR AGRICULTURE AND COOPERATION (SRI KURASALA KANNABABU)

a. Yes Sir.
b. The Banks charging 7 percent interest on crop loans. In which 3 percent interest subsidy paid by the Central Government and remaining 4 percent interest subsidy was provided by the State Government to all the farmers who availed crop loans upto 1.00 lakh and repaid in time i.e. maximum period of one year.

   The State Government aimed to uplift the standards of living of the farming community by reducing the interest burden of all the small and marginal farmers including tenant farmers who are duly enrolled in e-Crop booking.

c. An amount of Rs.1282.11Cr was settled till date from 2019 onwards benefitting to 6565191 farmers under this scheme. The year wise details are enclosed in the annexure.

Answer to clause (c) of the LAQ No.1508

VLR and SVPR claims payment details from June 2019 to till date

Sl.No.	Scheme	Year in which claims were settled	Claims settled	
			No of Farmers	Amount (Rs in Cr.)
1	VLR 2017-18 claims	2019	64431	96.43
2	VLR (Pending claims from 2014-15 to 2018-19)	2020-21	3842094	688.28
3	SVPR Kharif 2019	2020-21	1426994	289.68
4	SVPR Rabi 2019-20	2021-22	561540	92.39
5	SVPR Kharif 2020	2021-22	670132	115.33
Grand Total			**6565191**	**1282.11**

UNEMPLOYMENT IN THE STATE

L.A.Q No.1469(39)

Sri Yeluri Sambasiva Rao, Dr.Dola Sree Bala Veeranjaneya Swamy, Sri Anagani Satya Prasad, Sri Mantena Ramaraju, M.L.A's.

Will the Minister for Skills Development and Training be pleased to state:

a. The district – wise details of number of unemployed in the State;
b. Whether it is a fact that the Andhra Pradesh is ailing behind in Employment Generation in the Country; and
c. The steps being taken by the Government to provide employment to all educated in the State?

HON'BLE CHIEF MINISTER (SRI Y.S.JAAGANMOHAN REDDY)

a. The District wise details of un-employed youth registered in the Employment Exchanges as on the end of January 2022 is as follows:

Sl. No.	District	Men	Women	Total
1	P&E Vskp	26378	12984	39362
2	Vizianagaram	28482	13813	42296
3	Krishna	25882	14059	39941
4	YSR Kadapa	40427	18410	58837
5	East Godavari	32640	15867	45807
6	VSKP (Tech)	23297	3221	26518
7	Srikakulam	20771	10803	31574
8	Prakasam	27142	10315	37457
9	West Godavari	37365	18300	55665
10	Guntur	20873	11611	32484
11	VSKP (Clerical)	18734	13890	32624
12	Chittoor	27023	16616	43737
13	Anantapur	11469	7261	18730
14	SPS Nellore	30932	13829	44761
15	Kurnool	50639	13655	64294
	Total :	**422055**	**194634**	**616689**

b. No Sir.

c. Government have issued Job Calendar for filling up of posts in various departments of the State. In addition to this , the Andhra Pradesh Government is taking initiatives through various departments viz., Andhra Pradesh State Skill Development Corporation (APSSDC), Society for Employment Generation and Enterprise Development in AP (SEEDAP), Higher Education, Employment and Training, National Academy of Construction (NAC) through various skilling programmes in the sectors of Information Technology, Automobile, Construction, Electrical and Electronics, Agro and Food Processing, Tourism and Hospitality, Health Care services etc., conducted for providing Employment to the Unemployed Youth in the State.

GALIGOPURAM OF SRI LAKSHMI NARASIMHA SWAMY TEMPLE

L.A.Q No.1454(40)

Sri Alla Rama Krishna Reddy, M.L.A

Will the Minister for Endowments be pleased to state:

a. The Galigopuram of Sri Laksmi Narasimha Swamy Temple, Mangalagiri is getting damaged.
b. If so, the steps taken by the Government to protect the said Galigopuram?

HON'BLE MINISTER FOR ENDOWMENTS (SRI VELLAMPALLI SRINIVASA RAO)

a. Yes Sir.
b. As per the expert committee suggestions in 2010 the following steps are taken up to protect the said Galigopuram.

a) Provided Iron Supports to the Cracked Lintel over Main Dwaram,
b) Anti termite treatment, Painting to the wood rafters in Rajagopuram was taken up and completed.
c) Removed, unnecessary Electrical lines and accessories from Rajagopuram.
d) Restrictions and diversion of the Vehicular traffic was adopted to minimize the vibration effects to the structure.
e) Addressed the IIT, Chennai and Department of Archaeology and Museums Department for verification of the soundness of the structure and for necessary suggestions. The team is expected in the last week of March 2022.

MR.DEPUTY SPEAKER: Paper included in the agenda is deemed to have been laid on the Table of the House.

PAPER LAID

"A copy of the 5th Annual Report of the Andhra Pradesh Greening and Beautification Corporation for the year 2019-20, as required under section 395 of the Companies Act, 2013".

వాయిదా తీర్మానం

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ (MR.DEPUTY SPEAKER): 'పశ్చిమ గోదావరి జిల్లా, చింతలపూడి నియోజకవర్గం జంగారెడ్డి గూడెంలో నాటుసారా, కల్తీ మద్యంపై ఎక్సైజ్ డిపార్ట్‌మెంట్ దాడుల గురించి' శ్రీ అనగాని సత్యప్రసాద్ మరియు ఇతరులు ఇచ్చిన వాయిదా తీర్మానం తిరస్కరించడమైనది.

Now, let us take up Government Bill.

GOVERNMENT BILL

1. THE ANDHRA PRADESH PRIVATE UNIVERSITIES (ESTABLISHMENT AND REGULATION) (AMENDMENT) BILL, 2022.

MR.DEPUTY SPEAKER: I shall now request the Minister for Animal Husbandry, Dairy Development and Fisheries on behalf of the Minister for Education to move the motion for leave to introduce the Andhra Pradesh Private Universities (Establishment and Regulation) (Amendment) Bill, 2022.

DR.SEEDIRI APPALARAJU (MINISTER FOR ANIMAL HUSBANDRY, DAIRY DEVELOPMENT AND FISHERIES) (ON BEHALF OF THE MINISTER FOR EDUCATION): Sir, I beg to move:

"That leave be granted to introduce the Andhra Pradesh Private Universities (Establishment and Regulation) (Amendment) Bill, 2022".

MR.DEPUTY SPEAKER: Motion moved. Now, the question is:

"That leave be granted to introduce the Andhra Pradesh Private Universities (Establishment and Regulation) (Amendment) Bill, 2022".

Those who are for the motion, please say 'Aye'

Those who are against, please say 'No'

'Ayes' have it, 'Ayes' have it

The motion is carried and the Bill is Introduced.

MR.DEPUTY SPEAKER: Now, zero hour.

జీరో అవర్

శ్రీ బుర్రా మధుసూదన్ యాదవ్ (SRI BURRA MADHUSUDAN YADAV)(కనిగిరి): ధన్యవాదాలు అధ్యక్షా, బడ్జెట్ మొదలైనప్పటి నుంచి తెలుగుదేశం పార్టీ వాళ్లు చేస్తున్న పనులను చూస్తున్నాం. కొత్తగా మేం ఎమ్మెల్యేలుగా వచ్చాం. గవర్నర్ గారు ప్రసగించడానికి వచ్చినపుడు వాళ్లు చేసిన విధానాన్ని చూస్తే మాకే బాధ వేస్తోంది. చాలా ఇబ్బందిగా ఫీల్ అవుతున్నాం. ఇక్కడ కూర్చున్న సభ్యులందరం కూడా బాధపడుతున్నాం. ముఖ్యంగా స్పీకర్ గారిపై, గవర్నర్ గారిపై పేపర్లు చింపి విసిరెయ్యడం చాలా బాధగా ఉంది. మా నియోజకవర్గంలో వెలిగొండ ప్రాజెక్టుకు సంబంధించి సొరంగ మార్గం అంతా పూర్తి చెయ్యడం జరిగింది. త్వరితగతిన పనులు జరుగుతున్నాయి. ముఖ్యంగా పైప్‌లైన్ ద్వారా మా కనిగిరి నియోజకవర్గానికి నీళ్లు ఇవ్వగలిగితే ప్రజలందరూ చాలా ఆనందపడతారు. దాని గురించి మీ ద్వారా ముఖ్యమంత్రి గారికి తెలియజేస్తున్నాను. ఆ మిగిలిన పని అయిపోతే మా ప్రాంతమంతా కూడా తాగునీరు, సాగునీరుతో సస్యశ్యామలం అవుతుంది. అదే విధంగా గౌరవ ముఖ్యమంత్రి అబ్దుల్ కలాం ఇంజనీరింగ్ కాలేజ్‌ను శాంక్షన్ చెయ్యడం జరిగింది. దానికి సంబంధించి ల్యాండ్ కూడా అక్వైర్ చేశాం. దానికి సంబంధించి టెండర్లు పిలుస్తామని చెప్పారు. వీలైనంత తొందరగా టెండర్లను పిలవగలిగితే మా వెనుకబడిన ప్రాంతంలో ఉన్న పిల్లలందరు ఆ కాలేజ్‌లో చదువుకుని ప్రయోజకులు అవ్వాలని తల్లిదండ్రులు కోరుకుంటున్నారు. ముఖ్యంగా సంక్షేమ పథకాలన్నీ కూడా వెనుకబడిన ప్రాంతమైన మా కనిగిరికి అందుతున్నాయి. ఈ మధ్య కాలంలో కొన్ని గ్రామాలకు వెళ్లినపుడు ఆ ప్రాంతమంతా బడుగు, బలహీన వర్గాలు ఎక్కువ మంది ఉన్నారు. సంక్షేమ పథకాల వల్ల

మేము చాలా ఆనందపడుతున్నాం, మా అందరి జీవితాలు మారాయి. కొవిడ్ వల్ల ఇబ్బందిపడుతున్నా ఈ పథకాల వల్ల మేమందరం కొవిడ్‌ని జయించాం అని చెప్పారు. ప్రభుత్వ పథకాలన్నింటివల్ల మా వెనుకబడిన ప్రాంతంలోని ప్రజలంతా ఆనందంగా ఉన్నారని మీ ద్వారా ముఖ్యమంత్రి గారికి తెలియపరుస్తున్నాను. ధన్యవాదాలు.

శ్రీ అమ్జత్ బాషా షేక్ బేపారి(SRI AMZATH BASHA SHAIK BEPARI) : అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకోవడం జరిగింది. సంబంధిత మంత్రిత్వ శాఖకు తెలియపరుస్తాం.

డా.సతి సూర్యనారాయణ రెడ్డి (DR. SATHI SURYANARAYANA REDDY)(అనపర్తి) : ధన్యవాదాలు అధ్యక్షా, మన గౌరవ ముఖ్యమంత్రి గారు పరిపాలన సౌలభ్యం గురించి ప్రతి పార్లమెంటును కూడా ఒక జిల్లాగా ఏర్పాటు చెయ్యడం జరిగింది. అందులో భాగంగా మా అనపర్తి నియోజకవర్గం పెదపూడి మండలాన్ని రాజమండ్రి జిల్లాలో కలపడానికి కసరత్తులు జరుగుతున్నాయి. కానీ పెదపూడి మండలం కాకినాడకు ఐదు కిలోమీటర్ల దూరంలో ఉండడం, అదే విధంగా విద్య, వైద్యం, వ్యాపార పరంగా కాకినాడతో ఎక్కువ అటాచ్‌మెంట్ కాబట్టి పెదపూడి మండలాన్ని కాకినాడ జిల్లాలో కలపవలసిందిగా మీ ద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను. దీని గురించి జర్నలిస్టు సోదరులు, వివిధ ప్రజా సంఘాలు, వివిధ పక్షాల సహకారంతో ఉద్యమం కూడా జరిగింది. అది ప్రభుత్వం దృష్టికి రావడం జరిగింది కాబట్టి ప్రభుత్వం పెదపూడి మండలాన్ని కాకినాడ జిల్లాలో కలిపేలాగా ప్రయత్నం చెయ్యాలని మీ ద్వారా విజ్ఞప్తి చేస్తున్నాను.

అదే విధంగా పౌల్ట్రీ పరిశ్రమలో దేశంలోనే మన రాష్ట్రం ప్రథమ స్థానంలో ఉంది. ఈరోజు పౌల్ట్రీ ఫీడ్ కాస్ట్ పెరగడం, గుడ్డు రేటు పడిపోవడంతో పౌల్ట్రీ పరిశ్రమ చాలా గడ్డు పరిస్థితిలో ఉంది. విపరీతమైన నష్టాల్లో ఉంది. దీనిని ముఖ్యమంత్రి గారి దృష్టికి తెచ్చిన వెంటనే స్పందించి ఒక కమిటీని ఏర్పాటు చేసి ఆ ప్రతినిధులతో సమావేశాన్ని ఏర్పాటు చేసినందుకు ముఖ్యమంత్రిగారికి మీ ద్వారా మా అనపర్తి నియోజకవర్గం తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

శ్రీమతి పాముల పుష్ప శ్రీవాణి (SMT.PAMULA PUSHPA SRIVANI) : అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పింది నోట్ చేసుకున్నాం. సంబంధిత మంత్రివర్యులకు తెలియజేస్తాం.

శ్రీమతి విశ్వాసరాయి కళావతి (SMT.VISWASARAYI KALAVATHI)(పాలకొండ): ధన్యవాదాలు అధ్యక్షా, మా ప్రాంతంలో గత పదిహేను సంవత్సరాల నుంచి ఏనుగుల సమస్య తీవ్రంగా ఉంది. దాని గురించి గత అసెంబ్లీలో కూడా అడగడం జరిగింది. మన ప్రభుత్వంలో గౌరవ ముఖ్యమంత్రివర్యులు ఏనుగుల దాడిలో చనిపోయిన వారికి తక్షణమే రూ.5లక్షల నష్టపరిహారాన్ని ఇచ్చి కుటుంబాన్ని ఆదుకున్నారు. మొన్న కురుపాంలో ఏనుగు దాడిలో ఎలిఫెంట్ ట్రాకర్ చనిపోతే దానికి కూడా మంత్రివర్యుల ద్వారా నష్టపరిహారం అందింది. గత రెండు సంవత్సరాల నుంచి ఒకే ట్రాక్‌లో

40మంది ట్రాకర్స్ ఉన్నప్పటికీ కూడా పాలకొండ, పాతపట్నం, కురుపాం, సాలూరు వరకు పది ఏనుగులు తిరుగుతున్నాయి. మా నియోజకవర్గంలో నాలుగు ఏనుగులు, కురుపాంలో ఆరు ఏనుగులు ఉంటున్నాయి. వాటిని తరలించడానికి కొన్ని చట్టపరమైన ఇబ్బందులు ఉన్నాయి. ఆ ఏనుగులు ఒడిశా నుంచి వచ్చాయి. ఒడిశా అటవీ శాఖాధికారులతో మన రాష్ట్ర అటవీ శాఖాధికారులు చర్చలు జరిపి వాటిని తరలించడానికి సుప్రీంకోర్టులో ఉన్న ఆటంకాలను తొలగించాల్సిందిగా కోరుతున్నాను. అలాగే ఇప్పుడు మా భామిని మండలంలో గణసరి నుంచి కోసలి, కేసలి, తాలాడ గ్రామాలు, సీతంపేట మండలంలో మొత్తం మొక్కజొన్న, చెరకు పంటలను నాశనం చేస్తున్నాయి. రైతుల బోర్లకు కూడా నష్టాన్ని కలిగిస్తున్నాయి. పంట నష్టం పరిహారం హార్టికల్చర్ డిపార్ట్‌మెంట్, అగ్రికల్చర్ డిపార్ట్‌మెంట్, రెవిన్యూ డిపార్ట్‌మెంట్‌లు అంచనా వెయ్యడంలో కొన్ని ఇబ్బందికర పరిస్థితులు ఎదురవుతున్నాయి. రైతులు నష్టపోతున్న మొక్కజొన్న, చెరకు, ఇతర పంటలను అంచనా వేసి నష్ట పరిహారం అందించాలని కోరుతున్నాను. ఆ గ్రామాలలో ఉన్న రైతులకు ఆరు నెలలు లేదా సంవత్సరం పాటు క్రాప్ హాలిడే ప్రకటించి వారికి నష్టపరిహారం ఇప్పించాలని కోరుతున్నాను. ముంపు ప్రాంతాలలో ఇన్‌పుట్ సబ్సిడి ఎలా ఇస్తున్నారో అదే విధంగా రైతులకు కూడా నష్టపరిహారం అందించాలని మీ ద్వారా తెలియజేస్తున్నాను.

అలాగే ఇంధన శాఖామంత్రివర్యులు ఉన్నారు. వారికి కూడా ఒక విజ్ఞప్తి. కొండప్రాంతాలలో ఉన్న గిరిజనుల ఇళ్ల పై నుంచి హైటెన్షన్ వైర్లు వెళ్తున్నాయి. కేంద్ర ప్రభుత్వ సహకారంతో హైటెన్షన్ వైర్లకు కవర్ కండక్టర్‌లు ఏర్పాటు చెయ్యాలని, అలాగే తిత్లీ తుపాను, హుద్ హుద్ తుపాను సమయంలో కూలిపోయిన విద్యుత్ స్తంభాలని కేంద్రప్రభుత్వ సహకారంతో పునఃనిర్మించాలని, మా నియోజకవర్గానికి Integrated Tribal Development Agency (ITDA) ద్వారా నిధులు ఇవ్వాలని మీ ద్వారా మంత్రివర్యులను కోరుతున్నాను.

శ్రీ బాలినేని శ్రీనివాసరెడ్డి (వాసు) (SRI BALINENI SRINIVASA REDDY) (VASU) : అధ్యక్షా, శాసనసభ్యురాలు చెప్పిన విషయాలను నోట్ చేసుకున్నాం. వాటికి సంబంధించిన సమాచారం తీసుకుని చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

ఉ.10.50

శ్రీ గొర్లె కిరణ్ కుమార్ (SRI GORLE KIRAN KUMAR)(ఎచ్చెర్ల): అధ్యక్షా, మాది ఎచ్చెర్ల నియోజకవర్గం, శ్రీకాకుళం జిల్లా. మా ఎచ్చెర్ల నియోజకవర్గంలో 11 మల్టీ నేషనల్ కంపెనీలు ఉన్నాయి. అలాగే సుమారు 20 మీడియం కంపెనీలు ఉన్నాయి. మా నియోజకవర్గంలో ఉద్యోగాల కోసం చాలా ఇబ్బంది పడే పరిస్థితులు ఉన్నాయి. మా నియోజకవర్గంలో డిగ్రీ, బిటెక్, ఐటిఐ, డిప్లమా పూర్తి చేసిన వారు నిరుద్యోగులుగా ఉన్నారు. మన ముఖ్యమంత్రిగారు అధికారంలోకి వచ్చిన తరవాత స్థానికులకు 75శాతం రిజర్వేషన్‌తో ఉద్యోగాలు కల్పిస్తామని చెప్పారు. స్థానికంగా ఉన్న ఫ్యాక్టరీ వాళ్లు ఎవరూ దాని గురించి పట్టించుకోవడం లేదు. ఎంప్లాయ్‌మెంట్ గురించి నిరుద్యోగులు వెళ్లినా "ఫ్యాక్టరీ వాళ్లు

స్థానికులకు మేము అవకాశం ఇవ్వము అని చెబుతూ, నిరుద్యోగులకు అవకాశం కల్పించడం లేదు. మా ఆఫీసులోనే సుమారు 10వేల మంది రిక్వెస్ట్ పెటుకున్నారు. మేము రిక్వెస్టులను ఫ్యాక్టరీకి పంపినా, వారు నిరుద్యోగులకు ఉద్యోగవకాశాలు కల్పించడం లేదు. అనేకసార్లు అధికారులకు చెప్పాం. కానీ స్థానికులకు 75శాతం కాదు, 10శాతం కూడా ఉద్యోగవకాశాలు కల్పించడం లేదు. అసలు ఫ్యాక్టరీ యాజమాన్యాలు పట్టించుకోవడం లేదు. దీనిపై నిర్ణయం తీసుకొని ప్రతి యువతీ, యువకులకు ఉద్యోగవకాశాలు కల్పించే విధంగా న్యాయం చేయాలని కోరుకుంటున్నాను.

అలాగే మా ఎచ్చెర్ల నియోజకవర్గంలోని రణస్థలం మండలంలో సుమారు ఏడు జూనియర్ కాలేజీలు ఉన్నాయి. మాకు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేసి స్థానిక పిల్లలు డిగ్రీ చదువుకునే అవకాశం కల్పించమని కోరుకుంటున్నాను.

మా నియోజకవర్గంలో 25వేల నుంచి 30వేల వరకు నీలగిరి తోటలు వేసుకొని మెట్ట భూముల ఆధారంగా జీవనం సాగిస్తున్నారు. మూడు నాలుగు సంవత్సరాల క్రితం ఒక టన్ను ధర రూ.5000ల నుంచి రూ.6000ఉంటే, ఈరోజు ఒక టన్ను ధర రూ.1500లు, రూ.1800లు,రూ.2000లకు పడిపోయి చాలా మంది రైతులు ఇబ్బంది పడుతున్నారు. కాబట్టి మద్దతు ధర పరిశీలన చేసి రూ.5000 వరకు పెంచి రైతులను ఆదుకోవాలని సభాముఖంగా కోరుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ అమ్జత్ బాషా షేక్ బేపారి (SRI AMZATH BASHA SHAIK BEPARI) : గౌరవ సభ్యులు చెప్పిన విషయం నోట్ చేసుకోవడం జరిగింది. సంబంధిత మంత్రిగారికి తెలియజేస్తాం.

శ్రీ ఆళ్ల రామకృష్ణా రెడ్డి (ఆర్కే) (SRI ALLA RAMAKRISHNA REDDY) (RK) (మంగళగిరి): ధన్యవాదాలు అధ్యక్షా, ఈ రోజు గౌరవ ముఖ్యమంత్రిగారు, గౌరవ హోం మంత్రిగారు ప్రజల రక్షణ కోసం, భద్రత కోసం ఎంతగా పనిచేస్తున్నారో మనందరికీ తెలిసిన విషయమే. ఈ వ్యవస్థలో ఐపీఎస్ స్థాయి అధికారి నుంచి కానిస్టేబుల్ వరకు ఎంతో సమర్థవంతంగా పనిచేస్తున్నారు. కాబట్టి ఈరోజున దేశ వ్యాప్తంగా ఆంధ్రప్రదేశ్‌లో పోలీసు శాఖకి ఎన్నో అవార్డులు వస్తున్నాయి. ఐపీఎస్ స్థాయి అధికారులు అయితే పర్వాలేదు కానీ కానిస్టేబుల్, హెడ్ కానిస్టేబుల్ స్థాయి, పై స్థాయి అధికారులు మాత్రం కొన్ని ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కొన్ని సంవత్సరాల నుంచి surrender leave encashment రావడం లేదు. అలాగే అడిషనల్ surrender leave encashment రావడం లేదు. సుమారుగా ఒక సంవత్సరం నుంచి టీఏ బిల్లులు అందడం లేదు. GPFకి సంబంధించి పెండింగ్ బిల్లులు ఇంతవరకు రాకపోవడం ఇబ్బందిగా ఉందని మీ ద్వారా సభకు తెలియజేస్తున్నాను. కానిస్టేబుల్స్, హెడ్ కానిస్టేబుల్స్ వారి పిల్లల పెళ్లిళ్లకు సంబంధించి GPF withdrawal బిల్లుల పైన ఆధారపడ్డారు. కాబట్టి కానిస్టేబుల్స్, హెడ్ కానిస్టేబుల్స్‌కు సంబంధించి surrender leave encashment, TA bills, GPF withdrawals వీలైనంత త్వరగా మంజూరు చేయాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ అమ్జత్ బాషా షేక్ బేపారి (SRI AMZATH BASHA SHAIK BEPARI) : గౌరవ సభ్యులు చెప్పిన విషయం నోట్ చేసుకోవడం జరిగింది. సంబంధిత మంత్రిగారికి తెలియజేస్తాం.

శ్రీ అలజంగి జోగారావు (SRI ALAJANGI JOGARAO)(పార్వతీపురం): అధ్యక్షా, మాది పార్వతీపురం నియోజకవర్గం. ఈరోజు చాలా ఆనందంగా ఉంది. ఈ రాష్ట్రంలో పేదవాడి పక్షాన, రైతన్న పక్షాన, డ్వాక్రా అక్కచెల్లెమ్మల పక్షాన, ముఖ్యంగా బడుగు, బలహీన వర్గాలు, ఎస్సీ, ఎస్టీల పట్ల ఈ ప్రభుత్వానికి ఎంత చిత్తశుద్ధి ఉందో నిన్న, మొన్న జరిగిన బడ్జెట్ డిస్కషన్‌లో తెలుస్తోంది. మా నియోజకవర్గంలో అడారి గడ్డకి రాజశేఖర రెడ్డిగారి ప్రభుత్వంలో స్ట్రక్చర్స్ నిర్మించారు. గతంలో మేము అనేక సందర్భాల్లో Excavation of the canal పెండింగ్‌లో ఉందని అడగడం జరిగింది. ఈ అడారి గడ్డ పూర్తి చేయాలని మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాం.

పార్వతీపురంను పారిశ్రామికంగా అభివృద్ధి చేయాలని మీ ద్వారా సభను కోరుకుంటున్నాను. మా ప్రాంతంలో అందరు ఎస్సీ, ఎస్టీ, బీసీలే. చాలా మంది నిరుద్యోగ యువతీ, యువకులు ఉన్నారు. వాళ్లందరు దూర ప్రాంతాలకు వెళ్లి పై చదవులు చదువుకునేందుకు ఆర్థిక స్థోమత లేక, గ్రామాల్లో కూడా ఏ పనీ లేకఇబ్బంది పడుతున్నారు.

మా నియోజకవర్గాన్ని కొత్త జిల్లాగా ఏర్పాటు చేసిన గౌరవ ముఖ్యమంత్రిగారికి, మా నియోజకవర్గ ప్రజల తరఫున ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. అదే విధంగా మా జిల్లా హెడ్‌క్వార్టర్‌లో ఒక స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్‌ని ఏర్పాటు చేయాలని మీ ద్వారా గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను. మా నియోజకవర్గానికి సంబంధించిన అవసరాలు తీరుస్తారని నమ్ముతూ సెలవు తీసుకుంటున్నాను. థ్యాంక్యూ.

శ్రీ అమ్జత్ బాషా షేక్ బేపారి (SRI AMZATH BASHA SHAIK BEPARI) : గౌరవ సభ్యులు చెప్పిన విషయం నోట్ చేసుకోవడం జరిగింది. సంబంధిత మంత్రిగారికి తెలియజేస్తాం.

శ్రీ శంబంగి వెంకట చిన అప్పలనాయుడు (SRI SAMBANGI VENKATA CHINA APPALANAIDU) (బొబ్బిలి): మా బొబ్బిలి నియోజకవర్గంలో ఏపీఐఐసి వారు నిర్మించిన గ్రోత్ సెంటర్ ఉంది. అందులో చాలా కంపెనీలు మూతపడ్డాయి. రీసెంట్‌గా Maithan Alloy Company ని తెరిచేందుకు అక్కడున్న కార్మికులు అలాగే కంపెనీ వారు గొడవ పడుతున్నారు. తక్షణమే డిపార్ట్‌మెంట్ జోక్యం చేసుకొని కార్మికులకు న్యాయం చేయాలని మీ ద్వారా కోరుతున్నాను.

మాజీ ముఖ్యమంత్రి గారు తోటపల్లి రైట్ మెయిన్ కెనాల్‌లో రెండు లిఫ్ట్ ఇరిగేషన్‌లను మంజూరు చేసి ఎన్నికల ముందు శంకుస్థాపన చేసి వదిలేశారు. ఆ విషయాన్ని మన ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకువస్తే, వారు ఆ పనులను పరిశీలించి, అక్కడున్న అవసరాన్ని, వెనుకబడిన మెట్ట ప్రాంతాన్ని గుర్తించి, ఆ రెండు లిఫ్ట్ ఇరిగేషన్‌లను మంజూరు చేసి అనౌన్స్ చేయడం జరిగింది. ఈ రెండూ

రాముడువలస ఎత్తి పోతల పథకం, లోచెర్ల ఎత్తిపోతల పథకం పూర్తి అయితే 4500ఎకరాల భూమి సాగులోకి వస్తుంది. ఈ రెండు లిఫ్ట్ ఇరిగేషన్ పనులకు అడ్మినిస్ట్రేటివ్ అప్రూవల్, అవసరమైన నిధులు మంజూరు చేయవలసిందిగా ప్రభుత్వాన్ని తమ ద్వారా కోరుతున్నాను.

శ్రీ అమ్జత్ బాషా షేక్ బేపారి (SRI AMZATH BASHA SHAIK BEPARI) : గౌరవ సభ్యులు చెప్పిన విషయం నోట్ చేసుకోవడం జరిగింది. సంబంధిత మంత్రిగారికి తెలియజేస్తాం.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ (MR.DEPUTY SPEAKER): నవాజ్ బాషాగారు

(ఆ సందర్భంలో నవాజ్ బాషా గారు అందుబాటులో లేరు)

ఉ.11.00

శ్రీ నంబూరి శంకరరావు (SRI NAMBURI SANKARA RAO)(పెదకూరపాడు): ధన్యవాదాలు అధ్యక్ష. పరిపాలనా సౌలభ్యం కోసం మా పెదకూరపాడు నియోజక వర్గాన్ని నరసరావుపేటలో కలపడం జరిగింది. మా పెదకూరపాడు నియోజక వర్గాన్ని నరసరావుపేట పార్లమెంటు నియోజక వర్గంలో కలిపినందుకు గౌరవ ముఖ్యమంత్రి గారికి ధన్యవాదాలు. అయితే మాకు రెవెన్యూ పరంగా కొంత ఇబ్బంది కలిగింది. గతంలో మా పెదకూరపాడు నియోజక వర్గం మొత్తం గుంటూరు జిల్లాలో ఉండేది. ఇప్పుడు కొంత భాగం నరసరావుపేట లోనూ కొంత భాగం గురజాల డివిజన్‌లో కలపడం జరిగింది. సంబంధిత అధికారులకు, గౌరవనీయులైన ముఖ్యమంత్రి గారికి నేను నా వినతిపత్రం కూడా ఇచ్చాను. సానుకూలంగా స్పందించారు. మాది సత్తెనపల్లి డివిజన్ చేయాలని నేను కోరాను. మా పెదకూరపాడు నియోజక వర్గానికి విచిత్రమైన పరిస్థితి ఉంది. విద్యుత్ శాఖ విషయంలో సత్తెనపల్లిలో అచ్చంపేట, కోసూరుకి ఒక ఏ.డి. ఉంటారు. అమరావతి, పెదకూరపాడుకి ఒక ఏ.డి. ఉంటారు. అది సిఆర్‌డిఏ పరిధిలో ఉంటుంది. బెల్లంకొండ మండలం గురజాల పిడుగురాళ్ల ఏ.ఈ. మాచెర్ల కింద ఉంటుంది. ఇది మొత్తం కలిపి ఒక ఏ.డీ. కిందకు తీసుకురావాలని కోరుతున్నాను. ఇప్పుడు ఏ పని కావాలన్నా ఎవరికి ఫోన్ చేయాలన్నా ముగ్గురు, నలుగురికి ఫోన్ చేయాల్సి వస్తుంది. మాకు ఇబ్బందిగా ఉంది.

అధ్యక్షా, పోలీస్ డిపార్ట్‌మెంటుకు సంబంధించి అమరావతి, పెదకూరపాడులు తుళ్లూరు డిఎస్పీ పరిధిలోకి వస్తాయి. అచ్చంపేట, కోసూరు, సత్తెనపల్లి కిందకు, బెల్లంకొండ పిడుగురాళ్ల కిందకు వస్తుంది. ఈ ఐదూ కలిపి ఒక డిఎస్పీ, ఇద్దరు సి.ఐ.ల పరిధిలోకి వచ్చేలా ప్రత్యేకంగా ఏర్పాటు చేయాలని నేను సంబంధిత మంత్రి గారిని కోరుతున్నాను. మా నియోజక వర్గం నుంచి గతంలో ఎంతో మంది ఎంఎల్ఏలు మంత్రులుగా చేశారు. ప్రస్తుతం ఏ శాఖను తీసుకున్నా కూడా ముగ్గురు, నలుగురు అధికారులకు ఫోన్ చేయవలసి వస్తోంది. ఇరిగేషన్, విద్యుత్, పోలీస్ శాఖలు లాంటి ప్రతీ శాఖలో ఒకే అధికారి కిందకు వచ్చేలా చేయాలని మీద్వారా మంత్రివర్యులని, గౌరవ ముఖ్యమంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ అమ్జత్ బాషా షేక్ బేపారి (SRI AMZATH BASHA SHAIK BEPARI): అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పిన విషయం నోట్ చేసుకోవడం జరిగింది. సంబంధిత శాఖ మంత్రులకు తెలియపరుస్తాను.

డా.మేరుగు నాగార్జున (DR.MERUGU NAGARJUNA) (వేమూరు): ధన్యవాదాలు అధ్యక్ష. మాది వేమూరు నియోజక వర్గం. 75 శాతం ఎస్సీ పాపులేషన్ ఉన్న నియోజక వర్గం. మా నియోజక వర్గంలో సోషల్ వెల్ఫేర్ హాస్టల్ ఒక్కటి కూడా లేదు. చంద్రబాబు నాయుడు గారి టైమ్‌లో అన్ని హాస్టళ్లు మూసేశారు. విచిత్రం ఏమిటంటే హాస్టల్ బిల్డింగులున్నాయి. హాస్టల్ స్టాఫ్ ఉన్నారు. వాళ్లకు శాలరీస్ ఇస్తున్నారు. కానీ హాస్టల్స్ రన్ కావడం లేదు. మీద్వారా మంత్రి గారిని తక్షణమే మా నియోజక వర్గంలో ఉన్న వెల్ఫేర్ హాస్టళ్లని పునఃప్రారంభించివలసిందిగా కోరుతున్నాను. ఎందుకంటే అంతా పేదవాళ్లు. హాస్టల్ ఉంటే పిల్లలు చదువుకోవడానికి అవకాశం ఉంటుంది. ప్రభుత్వ హాస్టల్ బిల్డింగులను వెంటనే రీఓపెన్ చేయించి మూసివేసిన ప్రైవేటు హాస్టళ్లకు ఆల్టర్నేటివ్ చూసి వాటిని కూడా రీఓపెన్ చేయించాలని మీద్వారా ముఖ్యమంత్రి గారిని, సంబంధిత మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ అమ్జత్ బాషా షేక్ బేపారి (SRI AMZATH BASHA SHAIK BEPARI): అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పిన విషయం నోట్ చేసుకోవడం జరిగింది. సంబంధిత మంత్రిత్వ శాఖకు తెలియపరుస్తాను.

శ్రీ బొల్లా బ్రహ్మనాయుడు (SRI BOLLA BRAHMA NAIDU)(వినుకొండ): అధ్యక్షా, నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు. మా వినుకొండ నియోజక వర్గం బాగా వెనుకబడ్డ ప్రాంతం. వినుకొండ నియోజక వర్గంలో 17,500 ఎకరాల అగ్రహారపు భూములున్నాయి. మా నియోజక వర్గంలో చాలా మంది రైతులకు పాస్ పుస్తకాలు లేవు. రైతులకు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న రైతు భరోసా లేదు. వారి కుటుంబ అవసరాలకోసం గానీ, వారి పిల్లల చదువుల కోసం గానీ బ్యాంకు నుంచి రుణం తీసుకోవాలన్నా వారికి అవకాశం లేదు. ఈ అగ్రహారం భూములు నూజెండ్ల మండలంలో 6222 ఎకరాలు, తిమ్మాపురంలో 1850 ఎకరాలు, కొండ్రపోలులో 2300 ఎకరాలు, అప్పాపురంలో 2067 ఎకరాలు, వినుకొండ మండలంలో 2673 ఎకరాలు, ఈపూరు మండలం అందలూరు గ్రామంలో 1270 ఎకరాలు, బొల్లాపల్లి మండలం గుమ్మనంపాడులో 6000 ఎకరాల అగ్రహారం భూములున్నాయి. వీళ్లందరికీ ఈ అగ్రహారం భూములపై హక్కు కల్పించాలి. గతంలో ఎన్నో ప్రభుత్వాలు వచ్చాయి. ఎందరో వచ్చారు. కానీ ఎవరూ ఈ అగ్రహారపు భూములపై అధికార పరంగా వారికి అవకాశం కల్పించలేదు. గౌరవ ముఖ్యమంత్రి గారు మనసున్న మహారాజు కాబట్టి తప్పనిసరిగా ఈ అవకాశాన్ని కల్పిస్తారని కోరుతూ, నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు మీకు ధన్యవాదాలు తెలియచేస్తున్నాను.

అధ్యక్షా, ఒక్క మాట. అగ్రహారం భూములు 17,500 ఎకరాలు ఉన్నాయి. గౌరవ ముఖ్యమంత్రి గారి దృష్టిలో పెడుతున్నాను. తప్పనిసరిగా రైతులకు అవకాశం ఇవ్వాలని రైతుల తరఫున ప్రార్థిస్తూ మా వినుకొండ నియోజక వర్గ రైతులందరూ గౌరవ ముఖ్యమంత్రి గారు అన్ని విధాలా అవకాశం ఇస్తారని నమ్మకంతో ఉన్నారని ఈ సందర్భంగా తెలియపరచుకుంటూ మీకు ధన్యవాదాలు తెలియచేస్తున్నాను.

శ్రీ అమ్జత్ బాషా షేక్ బేపారి (SRI AMZATH BASHA SHAIK BEPARI)ః అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పిన విషయం నోట్ చేసుకోవడం జరిగింది. సంబంధిత శాఖ రెవెన్యూ శాఖకు తెలియపరుస్తాను.

శ్రీ మల్లాది విష్ణు (SRI MALLADI VISHNU)(విజయవాడ సెంట్రల్)ఃఅధ్యక్షా,నమస్కారం. విజయవాడ సెంట్రల్ నియోజక వర్గంలో పట్టాల పంపిణీ కార్యక్రమం పెండింగ్‌లో ఉంది. మీద్వారా రెవెన్యూ మంత్రి గారిని కోరుతున్నాను. 75 గజాలపైన ల్యాండ్ ఉన్న వాళ్లకి మార్కెట్ వాల్యూలో 75 శాతం కట్టాలని అడుగుతున్నారు కాబట్టి జీ.ఓ.నెం.225 ని సవరించాలని కోరుతున్నాను. మాది పేద ప్రజలు ఉండే నియోజక వర్గం. కొంచెం సవరించి దానిని మార్చాలని మీద్వారా రెవెన్యూ శాఖా మంత్రి గారిని కోరుతున్నాను. అర్బన్ ల్యాండ్ సీలింగ్‌లో ఉన్న వాళ్లకు కూడా ఈ మధ్య జీ.ఓ.నెం.36 ఇవ్వడం జరిగింది. అది కూడా మార్కెట్ వాల్యూలో ఒకటిన్నర శాతం అదనంగా కట్టాలని అంటున్నారు. దీని ద్వారా పేద ప్రజలపైన అధిక భారం పడుతుంది. పేదల గురించి ఆలోచించి ఈ రెండూ సవరిస్తే బాగుంటుందని కోరుతున్నాను.

అధ్యక్షా, మధురానగర్‌లో ఇందిరా కాలనీ ఉంది. అక్కడ 136 మంది కొన్ని సంవత్సరాలుగా నివాసం ఉంటున్నారు. మొత్తం మీద విజయవాడ నగరంలో పేద ప్రజలకు హక్కుతో కూడుకున్న పట్టాలు ఇచ్చేటప్పుడు ప్రభుత్వం కొంచెం ముందుకు వచ్చి త్వరితగతిన పూర్తి చేస్తే బాగుంటుందని మీద్వారా రెవెన్యూ మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ అమ్జత్ బాషా షేక్ బేపారి (SRI AMZATH BASHA SHAIK BEPARI)ః అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పింది నోట్ చేసుకోవడం జరిగింది. సంబంధిత రెవెన్యూశాఖకు తెలియపరుస్తాను.

శ్రీమతి రెడ్డి శాంతి (SMT. REDDY SHANTHI)(పాతపట్నం)ఃధన్యవాదాలు అధ్యక్ష. మాది శ్రీకాకుళం జిల్లాలోని పాతపట్నం నియోజక వర్గం. అత్యంత వెనుకబడి ఉన్న నియోజక వర్గం. 2011 తలసరి ఆదాయం ప్రకారం అత్యంత తక్కువ ఆదాయం ఉన్న ప్రాంతం. తలసరి ఆదాయంలో 175వ స్థానంలో ఉన్న నియోజక వర్గం నుంచి నేను ఎంఎల్ఏగా గెలిచాను. మా నియోజక వర్గంలో ఇప్పటికీ కొన్ని గ్రామాలకు ఒడిశా నుంచి ప్రవహిస్తున్న మహేంద్రతనయ నది, వంశధార నదులు దాటి వెళ్లాలంటే బోటులో వెళ్లవలసి వస్తుంది. అయితే గౌరవ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారు ప్రజల సదుపాయాలకు, ప్రజలకు అన్ని సౌకర్యాలు కల్పించాలనే ధ్యేయంతో పరిపాలన సాగే విషయంలో అక్కడ

హీరామండలం మండలంలోని కల్లట, జిల్లేడుపేట అనే ఈ రెండు గ్రామాల మధ్యన బ్రిడ్జి శాంక్షన్ చేయడం జరిగింది. అయితే కొవిడ్ మహమ్మారి వలన ఆ బ్రిడ్జి పనుల్లో జాప్యం జరుగుతున్నది. సంబంధిత మంత్రి గారికి నేను ఇంకోసారి గుర్తు చేస్తున్నాను. అక్కడ అధికారులను అడిగితే డ్రాయింగ్స్ ఉన్నా పనులు కావడం లేదన్నారు. కానీ ప్రజలందరూ రెండు సంవత్సరాల క్రితమే ఆ బ్రిడ్జి శాంక్షన్ అయింది,ఇంత వరకూ ఏమీ కావడం లేదనే ఆవేదనలో, ఆందోళనలో ఉన్నారు కాబట్టి జగనన్న మాకు శాంక్షన్ చేసిన బ్రిడ్జిని త్వరగా పూర్తి చేయాలని కోరుతున్నాను. ముఖ్యమంత్రి గారికి ధన్యవాదాలు తెలియచేస్తూ సంబంధిత మంత్రి గారు ఈ విషయంపై తక్షణ చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ అమ్జత్ బాషా షేక్ బేపారి (SRI AMZATH BASHA SHAIK BEPARI): అధ్యక్షా, గౌరవసభ్యురాలు చెప్పింది నోట్ చేసుకున్నాను. సంబంధిత మంత్రిత్వ శాఖ ఆర్ అండ్ బి డిపార్ట్‌మెంటుకి తెలియపరుస్తాను.

ఉ.11.10

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ (MR.DEPUTY SPEAKER): ఉదయభాను గారూ...

శ్రీ సామినేని ఉదయభాను (SRI SAMINENI UDAYA BHANU) (జగ్గయ్యపేట): అధ్యక్షా, రాష్ట్రంలో ఇనామ్ భూములు ఉన్నాయి. ఇనామ్ భూముల సమస్య చాలా కాలంగా ఉంది. రాష్ట్రంలో సుమారు 32 వేల ఎకరాల ఇనామ్ భూములను 13 జిల్లాల్లో కూడా ఏనాడో దాతలు దేవాలయాల నిర్మాణం కొరకు ఇచ్చిన భూములను రజకులకు, కొంత మంది కులవృత్తులు చేసుకునే వాళ్లకు ఆనాడు దేవాలయాలు దానం చేస్తే ఆ భూములన్నీ 1956 సంవత్సరం నుండి చేతులు మారిన కారణంగా అనేక మంది రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. తిరిగి ఆ భూములన్నీ కూడా కిరణ్ కుమార్ రెడ్డి గారు ముఖ్యమంత్రిగా ఉన్న కాలంలో, 2013 సంవత్సరంలో భూములకు సంబంధించిన రిజిస్ట్రేషన్స్ ఆపివేసి నిషేధిత జాబితాలో పెట్టారు. దాని వల్ల సుమారుగా 32 వేల ఎకరాలకు సంబంధించిన భూముల రిజిస్ట్రేషన్లు ఆగిపోయాయి. ఈ సమస్య 13 జిల్లాల్లో ఉంది. సుమారు ఐదు లక్షల మందికి పైగా రిజిస్ట్రేషన్లు నిలిచిపోయినందువల్ల ఇబ్బందులకు గురి అవుతున్నారు. ఇనామ్ భూముల అమ్మకాలు, కొనుగోళ్లు గతంలో ఏ విధంగా జరిగాయో అదే విధంగా కొనసాగించాలని 2013 సంవత్సరంలో పెట్టిన నిషేధిత జాబితా నుండి తొలగించాలని అన్ని జిల్లాల నుంచి చాలా మంది కోరుతున్నారు. రిజిస్ట్రేషన్లు నిలిచినందువల్ల చాలా కుటుంబాల్లో పెళ్లిళ్లు ఆగిపోయి, చదువులు మధ్యలోనే నిలిచిపోయి అనేక రకాలుగా ప్రజానీకం ఇబ్బందులు పడుతున్నారు. ఇనామ్ భూముల సమస్యను త్వరితగతిన పరిష్కరించాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ అమ్జత్ బాషా షేక్ బేపారి (SRI AMZATH BASHA SHAIK BEPARI): అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పిన అంశాన్ని నోట్ చేసుకున్నాను. సంబంధిత మంత్రిత్వ శాఖ ఎండోమెంట్స్

డిపార్ట్‌మెంట్‌కు తెలియజేసి, సంబంధిత మంత్రి గారి దృష్టికి కూడా సదరు అంశాన్ని తీసుకువెళ్లి త్వరితగతిన సమస్య పరిష్కారానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది.

శ్రీ కిలారి వెంకట రోశయ్య(SRI KILARI VENKATA ROSAIAH)(పొన్నూరు): అధ్యక్షా, పొన్నూరు నియోజకవర్గంలో స్టేట్ హైవే పొన్నూరు పట్టణం మీదుగా వెళ్తుంది. బాపట్ల, చీరాల అలాగే రేపల్లె వెళ్లాలంటే పొన్నూరు పట్టణం మీదుగానే వెళ్లాలి. వెళ్లే మార్గం పొన్నూరు పట్టణంలో స్టేట్ హైవే రోడ్డు బాగా congested అయింది. కేవలం 30 అడుగుల వెడల్పులోనే రోడ్డు ఉంది. అందువల్ల నిత్యం ఆ రోడ్డులో ట్రాఫిక్ ఆగిపోతుంది. సదరు అంశాన్ని సంబంధిత రెవెన్యూ మరియు మునిసిపల్ శాఖాధికారుల దృష్టికి తీసుకువెళ్లాం.త్వరితగతిన రోడ్డు వైడనింగ్ చేసి బాపట్ల, రేపల్లె, చీరాల పట్టణాలకు సులభతరంగా వెళ్లేందుకు అవకాశం కల్పించమని కోరుతున్నాను. ప్రస్తుతం బాపట్ల, రేపల్లె మార్గాల్లో రోడ్ వైడనింగ్ పనులు చేస్తున్నారు. అట్లాగే పొన్నూరు పట్టణంలో కూడా పనులను త్వరితగతిన చేపట్టినట్లైతే ప్రజలకు ప్రయోజనకరంగా ఉంటుందని భావిస్తున్నాను.

రెండవ అంశం అదే స్టేట్ హైవే మీద పొన్నూరు పట్టణానికి చెందిన మైనారిటీ సోదరులు ఎక్కువ మంది ఆటో మెకానిక్‌లు షెడ్లు వేసుకుని జీవనం సాగిస్తున్నారు. వందలాది మంది రోడ్డు మీదే మెకానిక్ షెడ్లు ఏర్పాటు చేసుకున్నారు. ఎప్పటి నుంచో పొన్నూరు నియోజకవర్గ కేంద్రంలో ఆటోనగర్ ఫార్మేషన్ కోసం కూడా చాలామంది డిమాండ్ చేస్తున్నారు. నన్ను కూడా చాలా మంది అడుగుతున్నారు. కాబట్టి ఆటోనగర్ ఫార్మేషన్ కూడా జరగాలి. పొన్నూరు నగరంలో ప్రభుత్వ భూములు లేనందువల్ల ఇబ్బంది ఉంది. కానీ ఎండోమెంట్స్ భూములున్నాయి. ఎండోమెంట్స్ భూములను లీజ్‌కు తీసుకుని ఆటోనగర్ ఫార్మేషన్ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని నేను ప్రభుత్వాన్ని కోరుతున్నాను. కాబట్టి ఎండోమెంట్స్ డిపార్ట్‌మెంట్ అలాగే ఏపీఐఐసీ సమన్వయంతో ముందకువచ్చి త్వరితగతిన చర్యలు తీసుకోవాలి. తద్వారా వందలాది మంది మైనారిటీ సోదరులకు లాభం చేకూరుతుంది. త్వరగా ఆటోనగర్ ఫార్మేషన్ జరిగితే మైనారిటీ సోదరుల జీవనోపాధికి ఇబ్బంది ఉండదు. తద్వారా మౌలిక సదుపాయలు మెరుగుపడి, ఉద్యోగావకాశాలు కూడా పెరుగుతాయి. ఆ దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుని పొన్నూరు పట్టణంలో ఆటోనగర్ ఫార్మేషన్ పనులను త్వరితగతిన పూర్తిచేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. థ్యాంక్యూ, అధ్యక్ష.

శ్రీ అమ్జత్ బాషా షేక్ బేపారి (SRI AMZATH BASHA SHAIK BEPARI): అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పిన అంశాన్ని నోట్ చేసుకున్నాను. సంబంధిత మంత్రిత్వ శాఖకు తెలియజేసి, త్వరితగతిన సమస్య పరిష్కారానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది.

శ్రీ మద్దిశెట్టి వేణుగోపాల్ (SRI MADDISETTI VENUGOPAL)(దర్శి): ధన్యవాదాలు అధ్యక్షా, దర్శి హెడ్‌క్వార్టర్ నుంచి రెండు మండలాలకు అంటే దొనకొండ మరియు తాళ్లూరు మండలాలకు సింగిల్ రోడ్లు మాత్రమే ఉన్నాయి. అందులోనూ దొనకొండ అనేది చాలా సంవత్సరాలుగా

అనేక ప్రాజెక్టుల కోసం గుర్తించబడి ఉంది. చాలా ప్రపోజల్స్ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల్లో పెండింగ్‌లో ఉన్నాయి. దాంట్లో ముఖ్యంగా నేవీకి సంబంధించి రెండు వేల ఎకరాల్లో ఒక ప్రాజెక్టు ఏర్పాటుకు సిద్ధపడుతున్నారు. నేను కూడా కేంద్ర ప్రభుత్వంతో చర్చలు జరిపి ఆ ప్రాజెక్టు ఏర్పాటు విషయంలో ముందడుగు వేస్తున్నాను. అదే విధంగా ఎయిర్‌ఫోర్స్ ప్రాజెక్టు కూడా ఒకటి కేంద్ర ప్రభుత్వంలో పెండింగ్‌లో ఉంది. అదే విధంగా సోలార్ ప్రాజెక్టు ఏర్పాటుకు సంబంధించిన ప్రపోజల్ కూడా ప్రభుత్వం వద్ద పెండింగ్‌లో ఉంది. ప్రాజెక్టులన్నీ సత్వరమే ఏర్పాటైనప్పుడు దొనకొండకు వెళ్లాలంటే సింగిల్ రోడ్డు ఉన్న మూలంగా చాలా ఇబ్బందులు పడతారు. దొనకొండకు వెళ్లే మార్గంలో టూ లేన్ రోడ్డు నిర్మాణం జరగాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. గౌరవ మంత్రి గారిని కోరుతున్నాను. దొనకొండకు వెళ్లే మార్గాన్ని టూ లేన్ రోడ్డు క్రిందకు మార్చవల్సిందిగా కోరుతున్నాను. అదే విధంగా దర్శి నుండి తాళ్లూరు అనే మండలానికి వెళ్లే మార్గం మధ్యలో గంగవరం అనే గ్రామం ఉంది. గంగవరం గ్రామం వరకు దర్శి నుండి తాళ్లూరు వెళ్లేటప్పుడు టూ లైన్ రోడ్డు ప్రస్తుతం ఉంది. గంగవరం నుండి తాళ్లూరు వెళ్లే మార్గంలో మాత్రం సింగల్ రోడ్డు ఉంది. ఆ మార్గంలో కూడా టూ లైన్ రోడ్డు అవసరం ఉంది. రెండు రోడ్లను త్వరితగతిన నిర్మాణం చేసే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని మీద్వారా సంబంధిత మంత్రి గారిని, ముఖ్యమంత్రి గారిని కోరుతున్నాను. త్వరితగతిన రెండు మార్గాల్లో టూ లైన్ రోడ్డు నిర్మాణం జరిగితే ప్రజలకు మరింత ప్రయోజనం చేకూరుతుంది కాబట్టి త్వరలో రోడ్డు పనులకు మంజూరు ఇవ్వవల్సిందిగా కోరుతున్నాను. థ్యాంక్యూ.

శ్రీ అమ్జత్ బాషా షేక్ బేపారి (SRI AMZATH BASHA SHAIK BEPARI): అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పిన అంశాన్ని నోట్ చేసుకున్నాను. సంబంధిత రహదారులు మరియు భవనాల మంత్రిత్వ శాఖకు తెలియజేసి, త్వరితగతిన సమస్య పరిష్కారానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది.

శ్రీ అన్నా వెంకట రాంబాబు(SRI ANNA VENKATA RAMBABU)(గిద్దలూరు): ధన్యవాదాలు అధ్యక్షా, 2014-19 మధ్య కాలంలో గత ప్రభుత్వం ఏర్పాటు చేసిన అసైన్‌మెంట్ కమిటీలకు తెలియకుండానే ఇష్టానుసారంగా గత ప్రభుత్వ పాలకులు భూములను ఆన్‌లైన్లో ఎక్కించారు. తద్వారా అర్హులైన నిరుపేదలకు భూములు ఇవ్వకుండా ఇబ్బందులకు గురిచేశారు. చాలా అన్యాయం జరిగింది. కాబట్టి 2014-19 మధ్య కాలంలో అసైన్‌మెంట్ కమిటీలకు తెలియకుండా ఆన్‌లైన్ చేసిన భూముల వివరాలను పరిగణలోకి తీసుకుని అక్రమంగా ఆన్‌లైన్ చేసిన భూములపై విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవలసిందిగా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను. ఎందుకంటే అర్హులైన పేదవాళ్లకు భూములివ్వాలనే ప్రభుత్వ నిబంధనను ప్రక్కనపెట్టి గత పాలకులు దాన్ని రియల్ ఎస్టేట్ వ్యాపారం క్రిందకు మార్చారు. చాలా అన్యాయం జరిగింది. అట్లాగే సెటిల్‌మెంట్ ల్యాండ్స్ కూడా, పూర్వీకుల నుంచి సంక్రమించిన భూములను కూడా గత పాలకులు వాళ్ల ఇష్టానుసారంగా చేసి చాలా మందిని ఇబ్బంది పెడుతున్నారు కాబట్టి ప్రభుత్వం ప్రధానంగా రెవెన్యూ శాఖ సదరు అంశంపైన దృష్టి

సారించి పేద ప్రజలకు న్యాయం చేయవలసిందిగా నేను గౌరవ ఉప ముఖ్యమంత్రి గారికి విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ ధర్మాన కృష్ణదాస్ (SRI DHARMANA KRISHNADAS): అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పిన అంశాన్ని నోట్ చేసుకున్నాను. సంబంధిత అధికారులకు తగు చర్య నిమిత్తం పంపించడం జరుగుతుంది.

MR.DEPUTY SPEAKER: Now, moving of Demands for Grants. I shall now request the Minister for Housing to move the Demand No.XVIII (18).

SRI CHERUKUVADA SRIRANGANADHA RAJU (MINISTER FOR HOUSING): Sir, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs.4,791,69,35,000/- under Demand No.XVIII (18) – Housing."

MR.DEPUTY SPEAKER: I shall now request the Minister for Animal Husbandry, Dairy Development and Fisheries on behalf of the Minister for Social Welfare to move the Demand No.XXI (21).

DR.SEEDIRI APPALARAJU (MINISTER FOR ANIMAL HUSBANDRY, DAIRY DEVELOPMENT AND FISHERIES) ON BEHALF OF THE MINISTER FOR SOCIAL WELFARE: Sir, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs.9,225,27,56,000/- under Demand No. XXI (21) - Social Welfare".

MR.DEPUTY SPEAKER: I shall now request the Deputy Chief Minister (Tribal Welfare) to move the Demand No.XXII (22).

SMT.PAMULA PUSHPA SRIVANI (DEPUTY CHIEF MINISTER (TRIBAL WELFARE): Sir, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs.3,502,98,56,000/- under Demand No. XXII (22) - Tribal Welfare".

MR.DEPUTY SPEAKER: I shall now request the Minister for Backward Classes Welfare to move the Demand No.XXIII (23).

SRI CHELLUBOINA SRINIVASA VENUGOPALA KRISHNA (MINISTER FOR BACKWARD CLASSES WELFARE): Sir, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs.31,163,66,11,000/- under Demand No. XXIII (23) - Backward Classes Welfare".

MR.DEPUTY SPEAKER: I shall now request the Deputy Chief Minister (Minorities Welfare) to move the Demand No.XXIV (24).

SRI AMZATH BASHA SHAIK BEPARI (DEPUTY CHIEF MINISTER (MINORITIES WELFARE): Sir, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs.2063,14,56,000/- under Demand No. XXIV (24) - Minorities Welfare".

MR.DEPUTY SPEAKER: I shall now request the Minister for Women and Child Welfare to move the Demand No.XXV (25).

SMT. TANETI VANITHA (MINISTER FOR WOMEN, CHILD AND DISABLED WELFARE): Sir, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs.4,322,86,05,000/- under Demand No. XXV (25) - Women, Child and Disabled Welfare".

MR.DEPUTY SPEAKER: Demands moved. Cut motion Nos. 1 and 2 are deemed to have been moved.

DEMAND NO. XVIII – HOUSING

1 Dr.Nimmala Rama Naidu : Sir, I beg to move:

To reduce the allotment of Rs.4,791,69,35,000/- for Housing by Rs.100/-

టిడ్కో ఇళ్ల నిర్మాణం పూర్తయి మూడేళ్లైనా, ఉచితంగా ఇళ్లు ఇస్తామని చెప్పి ఇప్పటికి కేటాయించకుండా ఉన్నందుకు నిరసనగా

DEMAND NO.XXI – SOCIAL WELFARE

2 Sri Dola Bala Veeranjaneya Swamy : Sir, I beg to move:

To reduce the allotment of Rs.9,225,27,56,000/- for Social Welfare by Rs. 100/-

రాష్ట్రంలో షెడ్యూల్డ్ కులాల విద్యార్థులకు విదేశీ విద్యానిధి పథకం అమలుచేయనందుకు నిరసనగా

ఉ.11.20

మిస్టర్ డెప్యూటి స్పీకర్(MR.DEPUTY SPEAKER): ఇప్పుడు హౌసింగ్‌పై చర్చను కొనసాగిద్దాము. చింతల రామచంద్రా రెడ్డి గారూ, మాట్లాడండి.

శ్రీ చింతల రామచంద్రా రెడ్డి (SRI CHINTHALA RAMACHANDRA REDDY)(పీలేరు): అధ్యక్షా, ఈ ప్రభుత్వం నేడు దేశ చరిత్రలో ఎన్నడూ కనీవినీ ఎరుగని విధంగా పేదవాడి స్వంత ఇంటి కలను ఏవిధంగా సాకారం చేస్తూ ఉందో ప్రత్యక్షంగా మనమంతా చూస్తున్నాము. ఇప్పటివరకూ ఈ రాష్ట్ర ప్రభుత్వం 31 లక్షల పేదవారికి ఇళ్ల పట్టాలను మంజూరు చేయడం జరిగింది. ఆ 31 లక్షల ఇంటి స్థలాల విలువ అక్షరాలా రూ.26వేల కోట్లు. గత ప్రభుత్వాల్లో కూడా మనం పనిచేయడం జరిగింది. గతంలో కాలనీల్లో ఇల్లు కట్టిస్తే రోడ్లు ఉండవు, రోడ్లు ఉంటే కరెంటు ఉండదు, కరెంటు ఉంటే డ్రైనేజీలు ఉండవు, డ్రైనేజీలు ఉంటే త్రాగడానికి నీరు ఉండదు. కానీ, ఈనాటి ప్రభుత్వం కల్పిస్తున్న మౌలిక

సదుపాయాలను కూడా కలుపుకుంటే రూ.5లక్షల నుంచి రూ.10లక్షల వరకూ పేదవాడికి మేలు జరుగుతోంది. నేను నాల్గవసారి శాసనసభ్యునిగా పనిచేస్తున్నాను. గతంలో ఎన్.టి.రామారావు గారి ప్రభుత్వంలో, చంద్రబాబు నాయుడు గారి ప్రభుత్వంలో కూడా పనిచేశాను. పేదవాడి ఇంటికి అన్ని రకాల సదుపాయాలను కల్పించి పట్టణంలో ఉన్న మాదిరిగా జగనన్న కాలనీలు నేడు రూపుదిద్దుకుంటున్నాయనే విషయాన్ని మీద్వారా నేను తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి పేద వారికి ఇంటి స్థలాలను ఆయా ప్రభుత్వాలు ఇస్తున్నప్పటికీ ఆ ఇంటి పట్టాలను, ఆ ఇంటిపై పేదవారికి సర్వ హక్కులు ఇచ్చేందుకు నేడు సంపూర్ణ గృహ వసతి పథకాన్ని తీసుకువచ్చిన ఘనత జగన్మోహన్ రెడ్డి గారి ప్రభుత్వంలోనే మనం చూస్తున్నాము. చంద్రబాబు నాయుడు గారి ప్రభుత్వంలో కూడా నేను చూశాను. ఇంటి పట్టాలను తాకట్టు పెట్టుకుని సగం మొత్తం లోన్, సగం సబ్సిడీ అని చెప్పేవారు. ఆనాడు లబ్ధిదారులు కొన్ని సంవత్సరాల పాటు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరిగే పరిస్థితి ఉండేది. పూర్తిగా రుణం చెల్లించే వరకూ ఆ ఇంటి పట్టా తనఖా క్రింద ఉంటుందని చెప్పి ఆ డబ్బులు తిరిగి చెల్లించాలనే నియమ నిబంధనలు గతంలో ఉండేవి. కానీ, జగన్మోహన్ రెడ్డి గారి ప్రభుత్వం వచ్చిన తర్వాత మొట్టమొదటిసారిగా కేవలం రూ.10వేలకే ఇంటిని రిజిస్ట్రేషన్ చేయిస్తామని చెప్పడం, సంపూర్ణంగా ఆ ఇంటిపై సర్వహక్కులు ఉంటాయని చెప్పడం, భవిష్యత్తులో లబ్ధిదారుడు అవసరమైతే ఆ ఇంటిని తనఖా పెట్టుకోవడం లేదా అమ్ముకోవడానికి కూడా వీలు కల్పించడం జరిగింది. నేడు దాదాపు 52లక్షల మంది గృహ నిర్మాణ లబ్ధిదారులకు రూ.10వేలకోట్ల రుణమాఫీ చేయడం జరుగుతోంది. ఒక్కొక్క యూనిట్‌కు రు.1.80లక్షలు లబ్ధిదారులకు అందుతోంది. ప్రతి ఇంటిని బెడ్ రూమ్, లివింగ్ రూమ్, కిచెన్, బాత్ కమ్ టాయిలెట్ మరియు వరండాతో 340 చదరపు అడుగుల విస్తీర్ణంలో పేద వారికోసం మన ప్రభుత్వం ఇళ్లను నిర్మించడం జరుగుతోంది. గత ప్రభుత్వాల హయాంలో నిర్మించిన ఇళ్లు చాలా ఇరుకుగా, ఎటువంటి సౌకర్యాలు లేకుండా పేదవాడికి ఇల్లు అంటే బీదరికంలో ఉన్నట్లుగానే కనపడే విధంగా ఉండడం మనమంతా చూశాము. కానీ, ఈ రోజు మా పీలేరు నియోజకవర్గంలో కూడా దాదాపు ఒకే చోట 3వేల నుంచి 4వేల మందికి మన ప్రభుత్వం ద్వారా ఇళ్లను నిర్మిస్తున్నామంటే మాకు చాలా ఆశ్చర్యంగా ఉంది. అంతేగాక, నేడు భవన నిర్మాణ సామగ్రిని కూడా లబ్ధిదారులకే ప్రభుత్వం అందజేసి వారే తమ ఇళ్లను నిర్మించుకునే వెసులుబాటు కూడా కల్పిస్తోంది. ప్రస్తుతం సిమెంటు బస్తా మార్కెట్ విలువ రూ.350ల నుంచి రూ.450లు ఉంటే పిపిసి సిమెంట్ బస్తాకు రూ.225ల చొప్పున, ఒపిసి సిమెంట్ బస్తాకు రూ.235ల చొప్పున లబ్ధిదారులు స్వయంగా నిర్మించుకోవడం కోసం ప్రభుత్వం వెసులుబాటు కల్పిస్తోంది. ఈ విధంగా ప్రతి లబ్ధిదారునికి 90 బస్తాల వరకూ సిమెంట్‌ను అందజేస్తున్నాము. పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వకూడదు, జాప్యం చేయాలి, ఈ ప్రభుత్వానికి ప్రజల్లో చెడ్డపేరు రావాలనే ఆలోచనతో చంద్రబాబు నాయుడు గారు కోర్టులో కేసులు వేయించడం మనం చూశాము. ఇంతవరకూ చరిత్రలో 31లక్షల మందికి ఇళ్లు కట్టాలనే ఆలోచన ఒక గొప్ప సత్సంకల్పం. మనం గతంలో కూడా ఎన్నో సార్లు చూశాము. ఇంత పెద్దఎత్తున పేదల కోసం ఇళ్లు

కట్టించాలనే తపన, తాపత్రయం ఉన్న నాయకుడు వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి గారే అని నేను మనవిచేస్తున్నాను.

అధ్యక్షా, One Time Settlement ద్వారా లబ్ధిదారునికి ఎంత మేలు జరుగుతుందంటే, రూ.10వేలకే రిజిస్ట్రేషన్ అవుతుందని గ్రామాల్లో స్వచ్ఛందంగా ప్రజలు ముందుకు వచ్చి OTS ప్రకారం డబ్బులు కడతామని చెబితే, ఈ OTS కార్యక్రమం విజయవంతం కాకూడదనే ఉద్దేశంతో అక్కడ కూడా తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు మా పార్టీ వస్తుంది, మీరు OTS ప్రకారం డబ్బులు కట్టవద్దని పేదవారి దృష్టి మరల్చేలా చేస్తున్న ప్రయత్నాలను కూడా మనం చూస్తున్నాము. ఎందుకంటే, జగన్మోహన్ రెడ్డి గారు నేడు 31లక్షల మందికి ఈ పథకాన్ని విస్తరిస్తే, ఆ కార్యక్రమాన్ని ప్రభుత్వం పూర్తిచేస్తే ప్రభుత్వానికి మంచిపేరు వస్తుందనే ఉద్దేశంతో అడుగడుగునా అడ్డంకులు, ఆటంకాలు ఎదురయ్యే పరిస్థితిని మనం చూస్తున్నాము. ఏది ఏమైనా, మన ప్రభుత్వం కచ్చితంగా 31లక్షల మందికి పట్టాలిచ్చి ఇళ్లు నిర్మించాలనే ఆలోచనతో ఒక గొప్ప యజ్ఞాన్ని ప్రారంభించిందని నేను తెలియజేస్తున్నాను. ఈ ప్రభుత్వం పేదవాడికి ఇచ్చిన హామీని అమలుచేయడం కోసం నేడు జగనన్న సంపూర్ణ గృహవసతి పథకాన్ని తీసుకు రావడం జరిగిందని తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, మన రాష్ట్రంలో ఇళ్లు లేని పేద వారికి మన జగనన్న ప్రభుత్వం కచ్చితంగా ఇంటి స్థలం ఇవ్వడం జరుగుతుంది. సభలో ఈ డిమాండుపై మాట్లాడే అవకాశం ఇచ్చినందుకు తమరికి ప్రత్యేకంగా నా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

ఉ. 11.30

శ్రీ మల్లాది విష్ణు (SRI MALLADI VISHNU)(విజయవాడ సెంట్రల్)ః అధ్యక్షా, గృహ నిర్మాణాలపై జరుగుతున్న చర్చలో పాల్గొనేందుకు అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు. మాజీ ముఖ్యమంత్రి వైఎస్.రాజశేఖరరెడ్డిగారి కాలంలో విజయవాడ పట్టణంలో సుమారు 27వేల జేఎన్ఎన్యుఆర్ఎం (**Jawaharlal Nehru National Urban Renewal Mission**) స్కీమ్ క్రింద ఇళ్లు మంజూరయ్యాయి, రుణాలు ఇచ్చారు. వైఎస్. జగన్మోహన్ రెడ్డి గారు ముఖ్యమంత్రి అయిన తరువాత లబ్ధిదారు ప్రభుత్వానికి చెల్లించాల్సిన తన ఇంటి రుణం విషయంలో రూ.20వేల చెల్లించడం ద్వారా ఒన్‌టైమ్ సెటిల్‌మెంట్ (ఓటిఎస్) విధానాన్ని తీసుకు రావడం జరిగింది. నా నియోజకవర్గంలోని బకాయిలుగల లబ్ధిదారుల్లో సుమారు వెయ్యిమంది ఓ.టి.ఎస్ క్రింద రుణాలు చెల్లింపులు చేశారు, వారందరికీ ఇంటిపై యాజమాన్య హక్కులు కల్పించడం జరిగింది. గత ప్రభుత్వంలో విజయవాడలోని వాంబే కాలనీ హెచ్ బ్లాక్‌లో సుమారు 100 మంది లబ్ధిదారులు 2017–2018 సం. నాటి తమ ఇంటి బకాయిలు అరవై వేలు ప్రభుత్వానికి చెల్లించారు. రిజిస్ట్రేషన్ ఛార్జెస్ క్రింద మరో ఎనిమిది వేలు డిపాజిట్ చేసి ఇంటి పట్టాలు ఇవ్వాల్సిందిగా 2019 వరకు ప్రభుత్వాన్ని కోరుతూనే ఉన్నారు. వారందరు

ఇంటిపై యాజమాన్యపు హక్కు కల్పించ లేదన్న వారి మొరను గత ప్రభుత్వం పట్టించుకోలేదు. మన ప్రభుత్వం ఇంటి బకాయిలు ఎంత మొత్తం ఉన్నప్పటికీ ఓటిఎస్ స్కీమ్ కేవలం ఇరవై వేలతో బకాయిల మొత్తాన్ని రద్దు చేస్తోంది. గత ప్రభుత్వానికి మన ప్రభుత్వానికి తేడా అదే. తామంతా ఒకే కాలనీలో నివాసం ఉంటున్నాము, ఇప్పటికే అరవై వేలు కట్టాము, ఇప్పటికీ ఇంటిపై యాజమాన్యపు హక్కులు లేవు. ఓటీఎస్ స్కీమ్ ద్వారా ప్రభుత్వం నిర్ణయించిన ఇరవై వేల మొత్తాన్ని మినహాయించుకుని మిగిలిన రూ.40వేలను తిరిగి ఇవ్వడం తోపాటుగా మా ఇళ్లపై యాజమాన్యపు హక్కులు కల్పించాలని కోరుతున్నారు. కాబట్టి మీ ద్వారా ప్రభుత్వం న్యాయమైన ఆ కోరికను మన్నించాల్సిందిగా గృహనిర్మాణ శాఖ మంత్రి గారికి తెలియజేసుకుంటున్నాను.

రాజశేఖరరెడ్డి గారు, జగన్మోహన్‌రెడ్డి గారి హయాంలో విజయవాడ పట్టణ పరిధిలోగల మూడు నియోజకవర్గాల్లో కలిపి 95 వేలకు పైగా ఇళ్ల పట్టాలు ఇవ్వడం జరిగింది.

శ్రీమతి ఆర్.కె.రోజా (SMT. R.K.ROJA)(నగరి): 2022-23 ఆర్థిక సంవత్సరంలో గృహ నిర్మాణానికి సంబంధించి రూ.4,791 కోట్లతో డిమాండ్స్ ఉంచినందుకు గృహ నిర్మాణ శాఖ మంత్రి గారికి ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను. ప్రభుత్వం మహిళల పేరుతో ఇళ్ల పట్టాలు ఇవ్వడం తోపాటుగా గృహాలు నిర్మించి ఇస్తున్నందుకు మనస్ఫూర్తిగా గౌరవ ముఖ్యమంత్రి గారికి అభినందనలు తెలియజేసుకుంటున్నాను. ప్రజా ప్రతినిధులుగా మనం ప్రాతినిధ్యం విహిస్తున్న నియోజకవర్గాల తోపాటు రాష్ట్రంలోని అనేక ప్రాంతాల్లో పర్యటించాం, అక్కడ మహిళా సమస్యలను గురించి తెలుసుకోవడం జరిగింది. మహిళలు ఎప్పుడూ కూడా రెండు కోరుకుంటారు ఒకటి తమకు మరణం అంటూ వస్తే సుమంగళిగా భర్త ఒడిలో మరణించాలని, జీవితం అంటూ ఉంటే తమ కుటుంబంతో సంతోషంగా, ప్రశాంతంగా సొంత ఇంటిలో ఉండాలని. జగన్మోహన్ రెడ్డి గారు ఈ రాష్ట్ర చరిత్రలో ఎన్నడూ లేని విధంగా 29.24 లక్షల మహిళలకు ఇళ్లు నిర్మిస్తున్నారు. సూర్యుడు వెలుగు నిస్తాడు, చంద్రుడు వెన్నెలనిస్తాడు, జగనన్న ప్రతి పేద ఆడబిడ్డకు సొంతింటి కలను నిజం చేస్తున్నాడని రాష్ట్రంలోని ప్రతి అక్కా చెల్లెమ్మ సంతోష పడుతున్నారు. సొంతిల్లు అనేది ప్రతి ఒక్కరి జీవిత లక్ష్యం. దీనికోసం ప్రతి ఒక్కరూ అహర్నిశలు కష్టపడి రూపాయి రూపాయి కూడబెట్టి ఇల్లు కట్టుకోవడం మనందరం చూస్తున్నాము. జగన్మోహన్ రెడ్డి గారు ఇల్లు లేని పేదవాడి కష్టాన్ని గుర్తించారు, పేదవాడి కలను నిజం చేయాలని కంకణం కట్టుకున్నారు. మహిళలకు చేయూత, ఆసరా నిచ్చారు, అమ్మ ఒడి, ఫీజు రీయింబర్స్‌మెంట్ అలాగే సున్నా వడ్డీకి రుణాలు ఇచ్చారు. వీటన్నింటితోపాటు మహిళలకు శాశ్వతమైన ఆస్తిని కూడా ఇచ్చారని తెలియజేసుకుంటున్నాను. ఈ రాష్ట్రంలో ప్రతి పేద మాహిళ జగన్నతో రక్తం పంచుకుని పుట్టకపోయినా, రాఖీ కట్టకపోయినా తనకు ఒక అన్నగా జగనన్న అండగా ఉంటారని నమ్ముతున్నారని సగర్వంగా చెప్పగలను. జగన్మోహన్‌రెడ్డి గారు తన పాదయాత్రలో ప్రతి గడపకు వెళ్లినప్పుడు మహిళలు ఎదురువచ్చి, దిష్టి తీసి, కుంకుమ బొట్టుపెట్టి తన కష్టాలన్ని చెప్పుకోవడం జరిగింది. ఆ కన్నీళ్ల సాక్షిగా ప్రతి మహిళకు ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటూ ఒక కుటుంబం ఎలా

అయితే ఆడబిడ్డకు పసుపు, కుంకుమ ఇస్తుందో అదే విధంగా ఆడబిడ్డలకు ఇల్లును కట్టించి ఒక ఆస్తిని ఇవ్వాలని నిర్ణయం తీసుకుని ఇళ్లు ఇస్తున్న విషయాన్ని మనం చూస్తున్నాం. మహిళల గురించి ఆలోచిస్తూ ఆస్తిని కల్పించి ఇస్తున్న జగన్మోహన్ రెడ్డి గారి లాంటి ముఖ్యమంత్రి ఈ దేశంలో ఎవరూ లేరని గర్వంగా చెప్పగలను.

ఏ ముఖ్యమంత్రికీ సాధ్యం కాని రికార్డును జగన్మోహన్ రెడ్డి గారు సాధిస్తున్నారు. సుమారు 32 లక్షల మందికి ఇళ్ల పట్టాలు ఇవ్వడమే కాకుండా 29.24 లక్షల మందికి ఇళ్లు కట్టించి ఇవ్వడమనేది నభూతో నభవిష్యతి అని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. గత ప్రభుత్వాన్ని చూశాం. ఎప్పుడు చూసినా చరిత్ర అంటే మాది, చరిత్ర అంటే మాది అంటుండే వారు. అసలు వాళ్ల చరిత్ర చిత్తు కాగితంతో సమానం. వెన్నుపోట్లు, దోపిడీలు, అరాచకాలు, దాడులు తప్ప ఆ చరిత్రలో ఏమి కనిపించవు. కాని జగనన్న రాస్తున్న ఈ చరిత్రలో ప్రతి పేజి ఒక సువర్ణ అధ్యాయమని గర్వంగా చెప్పగలను. ఈ సభలో కొంతమంది కొత్తవారు ఉన్నారు, మరికొంత మంది సీనియర్లు ఉన్నారు, అధికారులు ఉన్నారు. చరిత్రలో ఎప్పుడైనా ఎక్కడైనా ఏ రాష్ట్రంలో అయినా ఒకే సారి ఇంత మందికి ఇళ్ల పట్టాలిచ్చి ఇళ్లు కట్టిస్తున్న కార్యక్రమం చూశామా, విన్నామా? జగన్మోహన్‌రెడ్డి గారు ఈ రోజు చేయగలుగుతున్నారంటే ఇది జగన్మోహన్ రెడ్డి గారి సత్తా అని నేను అంటున్నాను. ఎందుకంటే అన్ని రాష్ట్రాల్లో ముఖ్యమంత్రులకు ఒకే పవర్ ఉంటుంది కానీ ఏ రాష్ట్రానికైతే మనసున్న ముఖ్యమంత్రి ఉంటారో ఆ రాష్ట్రంలోనే ఇలాంటి పథకాలన్నీ వస్తాయని చెప్పవచ్చు. గతంలో వైఎస్. రాజశేఖరరెడ్డి గారు అధికారంలో ఉన్నప్పుడు చూశాం, ఇప్పుడు జగనన్న ముఖ్యమంత్రి అయిన తరువాత చూశాం. నాన్న రెండడుగులు ముందుకేస్తే నేను నాలుగు అడుగుల ముందుకేసి నాన్న ఆశయాలను నెరవేరుస్తూ నాన్నను అభిమానించే ఈ రాష్ట్ర ప్రజల కళ్లల్లో చిరునవ్వులు చూడాలనుకుంటున్నానని జగన్మోహన్‌రెడ్డి గారు తన పాదయాత్రలోనే అన్నారు.

అన్న మాట ప్రకారం జగనన్న నాలుగడుగులు ముందుకేసి నాన్న ఆశయాలను నెరవేరుస్తూ నాన్నను అభిమానించే ఈ రాష్ట్ర ప్రజల ముఖాల్లో చిరునవ్వులు చూడాలనుకుంటున్నాను అన్నారు. సంక్షేమ కార్యక్రమాలు చేస్తున్నందుకు రాష్ట్ర ప్రజలు జగనన్నను ఎలా ఆశీర్వదిస్తున్నారో మనం కళ్లారా చూస్తున్నాం. మన ప్రభుత్వం తొలి విడతలోనే రూ.28వేల కోట్లతో 15,60,000 పక్కా గృహాల నిర్మాణం చేపడుతుంది. ఇళ్లు మాత్రమే కాదు అధ్యక్షా ఊర్లకు ఊర్లనే కట్టిస్తున్నారు. అశోకుడు చెట్లు నాటెను అన్న మాట చరిత్రలో చదువుకున్నాం. చెట్లునాటినందుకే మనం ఎన్నో ఏళ్లుగా మన పిల్లలకు చెబుతున్నామంటే ఇలా ఊళ్లకు ఊళ్లు కట్టిస్తున్న జగనన్న చరిత్రలో శాశ్వతంగా ఉండాలని, ప్రజలంతా గుర్తుంచుకునే విధంగా ఉండాలని విద్యార్థుల పాఠ్యాంశాల్లో ఒక పాఠంగా పెట్టాలని ఈ సందర్భంగా కోరుకుంటున్నాను.

ఉ.11.40

అధ్యక్షా, తొలి విడతలోనే 9,025లేఅవుట్లు కడుతున్నారంటేనే జగనన్న సంకల్పం ఎంత గొప్పదో అర్థమవుతుంది. ఒక వైపు సంక్షేమ పథకాలను అమలుచేస్తూనే, మరో వైపు ఇంత పెద్ద ఆస్తిని క్రియేట్ చేస్తున్న నాయకుడు ఎవరైనా ఉన్నారా అంటే అది ఒక్క జగన్మోహన్ రెడ్డిగారే అని మేము గర్వంగా చెప్పుకోగలము. ఎందుకంటే రూ.51,000కోట్లతో ఇళ్లను నిర్మించడమే కాకుండా, జగనన్న కాలనీలకు మౌలిక వసతులు ఏర్పాటుచేయడానికి గాను రూ.33,000కోట్లు శాంక్షన్ కూడా చేశారు. తాగునీరు, రోడ్లు, విద్యుత్ సదుపాయం, డ్రెయినేజీ వ్యవస్థ, ఇంటర్‌నెట్‌తో సహా ఇతర సదుపాయాల కోసం రూ.33,000కోట్లు ఇవ్వడమన్నది మామూలు విషయం కాదు. ఈ రాష్ట్రాన్ని చంద్రబాబునాయుడుగారు అప్పుల్లో ముంచేసి వెళ్లిపోయారు. కానీ, ఏ రోజు కూడా చంద్రబాబునాయుడుగారిలా రాష్ట్రం విడిపోయింది, అప్పుల్లో ఉంది, ఇవన్నీ నేను చేయలేనని జగన్మోహన్ రెడ్డిగారు చెప్పలేదు. ఇచ్చిన వాగ్దానాలను ఎగ్గొట్టడానికి కుంటిసాకులు చెప్పిన చంద్రబాబునాయుడును ప్రజలు చూశారు. ఈ రోజు ఎన్ని కష్టాలు, ఎన్ని ప్రకృతి వైపరీత్యాలు వచ్చినా, వాటన్నిటినీ తట్టుకుని తన సుపరిపాలనతో తాను ఇచ్చిన ప్రతి వాగ్దానాన్ని నెరవేరుస్తున్న జగన్మోహన్ రెడ్డిగారిని కూడా ఈ రాష్ట్ర ప్రజలు గమనిస్తున్నారన్న విషయాన్ని మనం తెలుసుకోవాలి.

అధ్యక్షా, ఈ ఇళ్ల నిర్మాణం గనుక పూర్తయితే దాదాపు రూ.4లక్షల కోట్ల విలువైన ఆస్తిని సృష్టించి సరికొత్త చరిత్రను జగనన్న రాయబోతున్నారు. ఇది ఎందుకు చెప్పానంటే, ఈ విధంగా 32లక్షల మంది మహిళలకు ఇళ్ల పట్టాలు ఇవ్వడమే కాకుండా, 29లక్షల పైగా మహిళలకు ఇళ్లు కట్టించడం చూసి, కడుపు మంటతో తెలుగుదేశం పార్టీ కోర్టుకు వెళ్లింది. ఇవన్నీ పూర్తయితే ఎక్కడ జగన్మోహన్ రెడ్డిగారికి మంచి పేరు వచ్చేస్తుందో, ఎక్కడ ప్రజలు సంతోషంగా, ప్రశాంతంగా ఉంటారో అని. ఎవరైనా సంతోషంగా, ప్రశాంతంగా ఉంటే చంద్రబాబునాయుడు అండ్ కోకు అసలు నిద్ర రాదు. దానిని ఎట్లా అయినా చెడగొట్టాలనే ప్రయత్నం వాళ్లు చేయడం మనం గమనించాము. దానివల్లే ఈ రోజు ఈ ఇళ్ల నిర్మాణం కొంచెం ఆలస్యమయింది. దీనిని కూడా ప్రజలు బాగా అర్థం చేసుకున్నారు. చంద్రబాబునాయుడుగారు మహిళా ద్రోహి అని, జగనన్న మహిళా పక్షపాతి అని మరోసారి నిరూపితమయింది.

(అధికార పార్టీ సభ్యులు బల్లలు చరిచారు)

అధ్యక్షా, ఆస్తిలో సగ భాగం ఆడవాళ్లకు అని "ఆస్తి హక్కు" ఎన్.టి. రామారావుగారు కల్పిస్తే, ఆయన్ను గొప్ప నాయకుడు అన్నారు. మరి అలాంటిది, జగనన్న ఆడ బిడ్డలకు ఆస్తిని సృష్టించి ఇస్తున్నారు. అందుకే జగనన్న ప్రజా నాయకుడు మాత్రమే కాదు, యుగ పురుషుడు అని కూడా ప్రజలందరూ ఈ రోజు చెప్పుకుంటున్నారు.

(అధికార పార్టీ సభ్యులు బల్లలు చరిచారు)

అధ్యక్షా, ఇళ్లు నిర్మించడమే కాకుండా, గతంలో కట్టిన ఇళ్లకు కూడా శాశ్వత హక్కులు కల్పించాలని వన్ టైం సెటిల్‌మెంట్ (ఓటిఎస్) పథకాన్ని కూడా జగన్మోహన్ రెడ్డిగారు తీసుకొచ్చారు. దీని ద్వారా 51లక్షల మందికి లబ్ధి చేకూరుతుంది. "మేము అయితే ఇంట్లో ఉంటున్నాము గానీ ఇంటిమీద సర్వ హక్కులు లేవు. మాకు ఒక కష్టం వస్తే దానిని అమ్ముకోవడానికో, దానిని బ్యాంకులో పెట్టి రుణం తీసుకోవడానికో, లేదా వారి తదనంతరం వారి పిల్లలకు, లేదా వారికి ఇద్దరు, ముగ్గురు పిల్లలుంటే వారికి నచ్చిన వాళ్లకు అది బదిలీ చేయడానికి అవకాశం లేదు" అని చాలామంది పాదయాత్రలో చెప్పిన మాటలను గుర్తు పెట్టుకుని ఇప్పుడు వన్ టైం సెటిల్‌మెంట్ అని జగన్మోహన్ రెడ్డిగారు తీసుకొస్తే, దానికి ప్రతిపక్షం ఎంత విష ప్రచారం చేసిందంటే, గ్రామాల్లోకి వెళ్లి ఎవరూ కూడా ఓటీఎస్ కట్టొద్దు అని చెప్పి, అట్లా కూడా పేదవాళ్లకు ఇళ్ల హక్కులు రాకుండా చేశారన్నది మనం గమనించాలి.

తెలుగుదేశం పార్టీ వాళ్లకే కాదు, ఈ రాష్ట్ర ప్రజలకు కూడా చెబుతున్నాను. 32నెలల్లో అనేక సంక్షేమ కార్యక్రమాల రూపంలో పేద ప్రజలకు రూ.1,32,000 కోట్లను అందించిన జగన్మోహన్ రెడ్డిగారు, ఈ ఓటీఎస్ ద్వారా వచ్చే రూ.4,000కోట్లకు ఆశ పడి పథకాన్ని తీసుకొస్తారా అని అడుగుతున్నాను? వాళ్లు హౌసింగ్ కార్పొరేషన్‌లో తీసుకున్న అప్పు ఎంత ఉన్నా, ప్రభుత్వ ఇళ్లు కట్టుకున్నవాళ్లు గ్రామాల్లో అయితే రూ.10,000లు, మునిసిపాలిటీ పరిధిలో రూ.15,000లు, కార్పొరేషన్ పరిధిలో రూ.20,000లు కడితే చాలు. మొత్తం రుణం మాఫీ చేయడమే కాకుండా, ఇంటిని రిజిస్ట్రేషన్ చేయించి, వాళ్ల డాక్యుమెంట్స్‌తోపాటు ఆ రిజిస్టర్డ్ కాపీని కూడా ఇంటికి తీసుకొచ్చి ఇచ్చే కార్యక్రమం జగన్మోహన్ రెడ్డిగారు చేస్తున్న విషయాన్ని అందరూ గమనించాలి. దీనివల్ల రూ.10,000కోట్లు, ఈ రోజు పేద ప్రజలు ఎవరైతే లోన్లు తీసుకున్నారో వాళ్లందరికీ మాఫీ అవుతుంది. రుణాలను మాఫీ చేయడమే కాకుండా, ఎవరైతే రిజిస్ట్రేషన్ చేసుకోవాలనుకుంటున్నారో వారికి, రిజిస్ట్రేషన్ ఫీ, స్టాంప్ డ్యూటీ, యూజర్ చార్జీలు ఏమీ లేకుండా రూ.10,000తోనే గ్రామ, వార్డు సచివాలయాల్లో రిజిస్ట్రేషన్ చేసి వారికి ఇస్తున్నారు. రిజిస్టర్డ్ కాపీలుంటే ఎన్నో లాభాలు. ఆ ప్రభుత్వ ఇళ్లు "22-ఎ" లో ఉండడం వల్ల వాటిని అమ్మడానికి, కొనడానికి అవకాశం ఉండేది కాదు. కానీ, ఈ రోజు ఆ ఇళ్లకు ఓటీఎస్ ద్వారా రిజిస్ట్రేషన్ చేసి "22-ఎ" లోంచి తీసేయడం వల్ల వాళ్లు అమ్ముకోవచ్చు, కొనుక్కోవచ్చు, బదిలీ కూడా చేసుకోవచ్చు. అంతే కాకుండా, బ్యాంకులో 75శాతం వరకు లోన్ తీసుకునే అవకాశం కూడా ఉందన్న విషయం ఈ సభ ద్వారా ప్రజలకు తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, తెలుగుదేశం పార్టీ వాళ్లు అధికారంలోకి వస్తే ఫ్రీగా చేస్తామని ఈ రోజు అంటున్నారు. రూ.10,000లు కూడా తీసుకోము, రూ.15,000లు కూడా తీసుకోము, రూ.20,000లు కూడా తీసుకోము అని అంటున్నారు. 14 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబునాయుడుగారు 14 ఇళ్లు అయినా రిజిస్ట్రేషన్ చేసి ఇచ్చారా అని అడుగుతున్నాను. మళ్లీ నేను వస్తే, మళ్లీ నేను వస్తే అని అంటున్నారు. మళ్లీ రావడమేంటి? మొన్న 2014 నుంచి 2019వరకు ఈ చంద్రబాబునాయుడుగారే ముఖ్యమంత్రిగా ఉన్నారు కదా! మరి అప్పుడు చేయలేనిది ఇప్పుడు చేస్తారంటే ప్రజలు ఎలా

నమ్ముతారు? అప్పుడు ఎంతోమంది అడిగారు. వారి ఇళ్లను రిజిస్ట్రేషన్ చేసి ఇవ్వమంటే, ఆ ఇళ్ల మీద తీసుకున్న రుణాలు కాదు గదా కనీసం దానిమీద ఉన్న వడ్డీని అయినా మాఫీ చేయకుండా, ఒక రిజిస్ట్రేషన్ అయినా చేయని పెద్ద మనిషి ఈ రోజు చేస్తానని చెబితే ఏ విధంగా ప్రజలు నమ్ముతారో అర్థం చేసుకోవాలి.

అంతే కాదు, ఒకటే చెప్పాలనుకుంటున్నాను. జగన్మోహన్‌రెడ్డిగారు ఏ పథకం పెట్టినా అది ప్రజల్లోకి వెళ్లి మంచి పేరు వస్తుందనగానే ఏదో ఒక ఇస్యూను తీసుకొచ్చి ఇక్కడ గొడవ చేయడం మనం ఉదయం నుంచీ చూస్తున్నాము. ఎందుకంటే, ఇదే సభలో కాల్‌మనీ సెక్స్ రాకెట్‌లో ఎంతోమంది ఆడవాళ్ల జీవితాలను నాశనం చేస్తూ, తెలుగుదేశం పార్టీ నాయకులు ఇన్వాల్వ్ అయిన కేసు మీద మనం చర్చించాలంటే బుల్‌డోజ్ చేయడమే కాకుండా, ఒక మహిళ అని కూడా చూడకుండా, నన్ను ఒక సంవత్సరం పాటు సభ నుంచి సస్పెండ్ చేశారు. కోర్టు మళ్లీ నన్ను అసెంబ్లీలోకి తీసుకోవాలి, అలా చేయడం తప్పు అని చెప్పిన తరవాత కూడా కోర్టులను వాళ్లు గౌరవించకుండా ఏ విధంగా నియంతృత్వ పోకడలతో వెళ్లారో మనం చూశాము. కానీ, ఈ రోజు వాళ్లకు అన్ని రకాలుగా మాట్లాడటానికి అవకాశం ఇచ్చినా వాళ్ల ప్రశ్నలు నాలుగైదు ఉన్నా కూడా వాటిని పక్కన పెట్టి, కావాలనే ఒక ఇస్యూను పట్టుకుని, తిమ్మిని బమ్మిని చేయాలనే ప్రయత్నం వాళ్లు చేయడం రాష్ట్ర ప్రజలు గమనిస్తున్నారు.

అధ్యక్షా, ఈ రాష్ట్రంలో మహిళలు ప్రతిపక్షం చేసే మోసాలను, జగనన్న చేసే మంచి కార్యక్రమాలను గమనిస్తున్నారు. జగనన్న వాళ్లకు ఒక అన్నగా, ఒక అండగా, ఈ రోజు ఇళ్లను ఎలా కట్టిస్తున్నారో కూడా గమనిస్తున్నారు. వాళ్లు ఇళ్ల నిర్మాణం కోసం ఏదైతే పునాదులు తీస్తున్నారో ఆ పునాదుల్లో ఇసుక, సిమెంటు, ఇటుక మాత్రమే కాదు, వాళ్లు తీసిన గోతిలో ప్రజా వ్యతిరేక విధానాలతో ముందుకు వెళ్తున్న ప్రతిపక్షం, ప్రజలకు మంచి చేస్తుంటే ప్రతిదానికీ అడ్డు పడి కోర్టుకు వెళుతున్న ఈ తెలుగుదేశం పార్టీని పాతిపెట్టడానికి ఆ గోతులను ఉపయోగించి వాటిమీద ఇళ్లు కడుతున్నారన్న విషయాన్ని వాళ్లు తెలుసుకోవాలని చెబుతున్నాను.

చివరగా, ప్రతి ఇంటి పునాది కింద తెలుగుదేశం పార్టీని సమాధి చేయడమే కాకుండా, ఆ ప్రతి ఇంటి పైనా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మూడు రంగుల జెండాను రెపరెపలాడించబోతున్నారు ఈ రాష్ట్ర ప్రజలు అనేది టీవీలు చూస్తున్న చంద్రబాబునాయుడుగారు, తెలుగుదేశం పార్టీ నాయకులు తెలుసుకోవాలని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

(అధికార పార్టీ సభ్యులు బల్లలు చరిచారు)

ఇంత గొప్పగా ఇళ్ల నిర్మాణం చేపట్టినందుకు, ప్రతి మహిళ అన్న జగనన్నను తన గుండెల్లో పెట్టుకుని, జగనన్న కట్టించిన ఇంటిలో తన కుటుంబంతో సంతోషంగా, ప్రశాంతంగా జీవించే రోజులు అతి తొందర్లో ఉన్నాయని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. మహిళలకు ఇచ్చిన ఇళ్ల పట్టాల్లో వాళ్లు ఇళ్లు

కట్టుకోడానికి ఈ రోజు ఇంత డబ్బును ఇచ్చిన మన ప్రియతమ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిగారికి, అలాగే గౌరవ మంత్రివర్యులకు మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలియజేసుకుంటూ సెలవు తీసుకుంటున్నాను. జై జగన్.

ఉ.11.50

శ్రీ కొలుసు పార్థసారథి (SRI KOLUSU PARTHASARATHI)(పెనమలూరు): అధ్యక్షా. బలహీన వర్గాల సంక్షేమం మీద మాట్లాడే అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచీ భారతదేశంలో గానీ, మన రాష్ట్రంలో గానీ బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలను ఓటు బ్యాంకులుగా చూసి, వాళ్ళకు ఎటువంటి భవిష్యత్తును క్రియేట్ చెయ్యకుండా, కేవలం తాయిలాలు అప్పచెప్పి, రాజకీయ పబ్బం గడుపుతున్నారనే విషయం ఈ రాష్ట్రంలో బీసీలందరికీ తెలిసిందే. ఆ విధంగా, కేవలం ఓటు బ్యాంకుగా చూస్తూ, వీళ్ళందరినీ సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా తొక్కేస్తూ ఉండేవాళ్ళు. బీసీలు, ఎస్సీలు కూడా మా బ్రతుకులింతేలే, దేవుడే మాకు అన్యాయం చేశాడని, పరిస్థితులతో రాజీ పడడం తప్పితే, ఎక్కడా కూడా, ఎవ్వరూ కూడా, ఏ ప్రభుత్వం గానీ, ఏ రాజకీయ పార్టీ గానీ న్యాయం చేస్తాయని ఇన్ని సంవత్సరాలుగా నమ్ముకోలేదు అధ్యక్షా. మన దేశం కానీ, రాష్ట్రం కానీ అన్ని రంగాలలో అభివృద్ధి చెందింది. కానీ, ఆ అభివృద్ధి ఫలాలను అందుకునే మార్గాలలో మాత్రం వాళ్ళకి అడ్డుకట్ట వేసేసి, మీ బ్రతుకులింతేలే, మీరు చదువుకోవడానికి గానీ, వ్యాపారాలకి గానీ, దేనికీ పనికిరారు అనే ఒక ఐడియాని ఎస్సీ, బీసీలలో వీళ్ళే పెట్టి, వాళ్ళని పైకి రానివ్వకుండా, రకరకాల రాజకీయ పార్టీలు చేసిన విషయం మనందరికీ తెలిసిందే. ఇటువంటి పరిస్థితులలో, బీసీలు, ఎస్సీల అదృష్టం, భగవంతుడి ఆశీర్వాదంతో, జగన్మోహన్ రెడ్డి గారి ప్రభుత్వం అధికారంలోకి రావడం, వారు వచ్చిన తరువాత ఇతర రాజకీయ పార్టీల లాగా, ఇతర ప్రభుత్వాల లాగా, మాటలు చెప్పి పబ్బం గడుపుకోవాలనే ఆలోచనతో కాకుండా, బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీల అభివృద్ధికి మేము కట్టుబడి ఉన్నాము అని చెప్పడమే కాకుండా, ప్రజలలో కూడా నమ్మకం కలిగే విధంగా చేశారని సవినయంగా మనవి చేస్తున్నాను. ఈ 3 సంవత్సరాల సమయంలో, ప్రత్యేకంగా బలహీన వర్గాలకు, దళితులకు సంబంధించి సంక్షేమ రంగం గురించి మనం ఆలోచిస్తే డా.వైయస్ఆర్‌కి ముందు, జగనన్నకి ముందు, డా.వైయస్ఆర్ తరువాత, జగనన్న తరువాత అని చరిత్రలో చూడాల్సిన పరిస్థితి ఉంటుందని నేను భావిస్తున్నాను. ఎందుకంటే, నేను ఇందాక చెప్పినట్లు ఇన్ని సంవత్సరాలు మొక్కుబడిగా ఏవో కార్యక్రమాలు చేస్తున్నారు తప్పితే, వాళ్ళ జీవితాలు బాగుపడాలి అని చెప్పి ఏరోజు కూడా ఈ ప్రభుత్వాలు పనిచెయ్యలేదు. మన జగనన్న అధికారంలోకి వచ్చిన తరువాత ప్రత్యేకంగా బలహీన వర్గాలకు, దళితులకు ఎన్నో విప్లవాత్మకమైన, విసూత్నమైన సంక్షేమ పథకాలు దేశంలోనే కాదు, ప్రపంచంలో ఎక్కడా కూడా ఇటువంటి ఆలోచనా ధోరణి ఉన్న నాయకులున్నారా అని ఆశ్చర్యం కలిగే విధంగా కార్యక్రమాల రూపకల్పన చేశారు. ఇంతకు ముందు కూడా చంద్రబాబు నాయుడు గారు, ఇంకా వేరే వాళ్ళు చేశారు, కాంగ్రెస్ పార్టీలో మేము ఉన్నప్పుడు కూడా బీసీలకు సంబంధించిన విషయాలపై, బీసీ నాయకులను

కూర్చోపెట్టుకుని చర్చించిన సందర్భం మేము ఎక్కడా చూడలేదు. ఇక్కడ ఉన్న బీసీ నాయకులందరికీ కూడా జ్ఞాపకం వుంది. కానీ మన జగనన్న నాయకత్వం, పార్టీలో వున్న బలహీనవర్గాలకు చెందిన నాయకులందరినీ కూర్చోపెట్టి, మీ వర్గాల aspirations ఏమిటి? ఏమి చేస్తే న్యాయం జరుగుతుంది అని కూలంకషంగా చర్చించి, అందరి అభిప్రాయాలను తీసుకుని, ఈ రోజు మన మేనిఫెస్టో తయారుచేసి నవరత్నాల పథకాన్ని రచించి, అమలు చేస్తున్నారు. మన రాష్ట్రంలో నవరత్నాల పథకంలో బలహీన వర్గాలకు, మత్స్యకార భరోసా, వైఎస్సార్ చేయూత, వైఎస్సార్ నేతన్న నేస్తం, జగనన్న చేదోడు ఇంకా అనేక కార్యక్రమాలు జగనన్న విద్యా దీవెన, జగనన్న వసతి దీవెన ఇవన్నీ కూడా చేస్తున్నారు. ఇటీవల మన రాష్ట్రంలో వింత వాదనలు జరుగుతున్నాయి. ఎక్కడో చెట్ల కింద కూర్చుని, మిడి మిడి జ్ఞానంతో మాట్లాడే మేధావులు మన రాష్ట్రంలో చాలా మంది ఉన్నారు. జగన్మోహన్ రెడ్డిగారిని విమర్శించడం, వ్యతిరేకించడమే లక్ష్యంగా పెట్టుకున్న వాళ్ళందరూ కూడా రోడ్ల మీద, అరుగుల మీద కూర్చుని మాట్లాడుతూ ఉంటారు. ప్రజల సొమ్ముని జగన్మోహన్ రెడ్డిగారు ఎస్సీలకు, బీసీలకు పంచి పెట్టేస్తున్నారని అంటూ ఉంటారు అధ్యక్షా. అంటే ఏదో ఈ రాష్ట్ర అభివృద్ధికి, బీసీ, ఎస్సీలకు ఏమీ సంబంధం లేదు, ఈ డబ్బులన్నీ తీసుకువెళ్ళి వాళ్ళకి పెడుతున్నారని ప్రచారం చేస్తున్నారు. మొన్న ఎక్కడో చూశాను అధ్యక్షా Simon Kuznets, he is an American. 1971లో ఆయనకు ఆర్థిక శాస్త్రంలో నోబెల్ బహుమతి కూడా వచ్చింది. ఆయన ఏమంటారంటే countries which developed from 1750 to 1950 become developed as all had a common factor along with GDP (Gross Domestic Price). Qualitative aspects, like welfare and equality were more responsible for their development. మేమే మేధావులము, అభివృద్ధి అంటే మాకే తెలుసు అని తెలుగుదేశం వాళ్ళు చంకలు కొట్టుకుంటారు. Chandrababu garu is an intellectual cheat అని నేనంటాను, ఎందుకంటే ఈ రాష్ట్రంలో 70-80 శాతం వున్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలని జి.డి.పి. అని, పర్ క్యాపిటా ఇన్‌కం అని, రెవెన్యూ అని, సాఫ్ట్‌వేర్ అని, కంప్యూటర్ అని చెప్పేసి మోసం చేశారు. ఎందుకంటే ఆర్థిక వృద్ధి అనేది మీ ఆదాయం పెరగొచ్చు, జిఎస్‌డిపి పెరగొచ్చు, పర్ క్యాపిటా ఇన్‌కం పెరగవచ్చు, కానీ అది అభివృద్ధి అనడానికి సాధ్యం కాదు. ఎందుకంటే దేశంలో వున్న 80-85 శాతం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలు అభివృద్ధి చెందకుండా, నువ్వు చెప్పే జి.డి.పి, పర్ క్యాపిటా ఇన్‌కం, ఆర్థికపరమైన వృద్ధిలో వీరిని భాగస్వాములను చెయ్యకుండా, ఏ ఈ దేశం గానీ, రాష్ట్రం గానీ అభివృద్ధి చెందుతాయని నేను ప్రశ్నిస్తున్నాను? ఈ విధంగా ఇన్ని సంవత్సరాలు రకరకాల మాటలతో, పదజాలంతో మోసం చేస్తున్నారు తప్పితే ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలకు న్యాయం చెయ్యలేదు. Mahbub-ul-Haq అని ప్రపంచ ప్రఖ్యాత ఆర్థికవేత్త ఏమన్నారంటే we were taught to take care of our GNP/GDP and this will take care of our poverty. అంటే మనం జిడిపినీ, జిఎన్‌పిని పెంచితే, పేదరిక సమస్య కూడా తీరిపోతుందని. మనం అంతా కూడా చదువుకున్నాము, నేర్చుకున్నాము అని చెప్పి అట్లా కాదు మనం రివర్స్ చేద్దాము take care of our poverty and it will take care of our GDP. అంటే మనం పేదరికాన్ని పారద్రోలుదామని ప్రయత్నం చేస్తే, ఆటోమేటిక్‌గా జిడిపి పెరుగుతుందని Mahbub-

ul-Haq అన్నారు. ఇటువంటి అనుభవాలు, మేధావుల సూచనలు ఉన్నా, 14 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబు నాయుడు గారు బీసీలకు, ఎస్సీలకు అన్యాయం చేశారే తప్ప, న్యాయం చెయ్యలేదు. ఇటువంటి పరిస్థితులలో జగన్మోహన్‌రెడ్డి గారు ముఖ్యమంత్రి అవడమనేది రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలు చేసుకున్న అదృష్టంగా నేను భావిస్తున్నాను. ఈ ప్రభుత్వం యొక్క సంక్షేమ పథకాల అమలు యొక్క గొప్పతనమేమిటంటే, ఎక్కడా కూడా కులం, మతం, ప్రాంతం, నాకు ఓటు వేశారా, వెయ్యలేదా అని చూడకుండా, కేవలం అర్హత ఆధారంగానే ఈ సంక్షేమ పథకాల మంజూరు చేయడం జరుగుతోంది. ఎందుకంటే మనందరికీ తెలుసు, 5 సంవత్సరాలు మనం తెలుగుదేశం ప్రభుత్వం మీద పోరాడాము కారణమేమిటీ? మీరిచ్చే పథకాలని కులపరంగానో, మతపరంగానో మీకు ఓటు వేశారనో, వెయ్యలేదనో కాకుండా, అర్హత ఆధారంగా ఇవ్వండి అది మీ పార్టీ వాళ్ళకు కానివ్వండి, మా పార్టీ వాళ్ళకి కానివ్వండి, వేరే పార్టీ వాళ్ళు కానివ్వండి. అంతేకానీ కొంతమంది వెధవల్ని కూర్చోపెట్టి వాళ్ళ దయా దాక్షిణ్యాలతో మీరు మంజూరు చేసేట్లైతే, మళ్ళీ ఈ బీసీ, ఎస్సీ, ఎస్టీలు బానిసలు అవ్వాల్సిన పరిస్థితి వస్తుంది. వీళ్ళు మళ్ళీ చేతులు కట్టుకుని వాళ్ళని దేబిరించాల్సిన పరిస్థితి వస్తుంది. వాళ్ళ గౌరవాన్ని మీరు కాలరాస్తున్నారని మనందరం పోరాటం చేశాము అధ్యక్షా.

మ.12.00

కానీ చంద్రబాబునాయుడు ఆ విధంగా ఆలోచించలేదు. ఎస్సీలను, బీసీలను గుప్పిట్లో పెట్టుకొని వాళ్లను చెప్పుకింద తొక్కితే చెప్పినట్టు వింటారని ఇందాక తెలుగుదేశం పార్టీకి సంబంధించిన ఎమ్మెల్సీ సభ్యులు అన్నారు. చంద్రబాబునాయుడుగారికి మాన్యుఫాక్చరింగ్ డిఫెక్ట్ ఉంది. వారు ఆవిధంగానే భావించారు తప్పితే ఎక్కడా నిష్పక్షపాతంగా ఇద్దామని ఆలోచన చేయలేదు. జగన్మోహన్‌రెడ్డిగారు సభ్యులందరికీ డైరెక్షన్ ఇచ్చారు. మీ నియోజకవర్గాల్లో అర్హత ఉండి ఎవరికైనా సంక్షేమ పథకాలు రాకపోతే ప్రభుత్వం దృష్టికి తెచ్చి, వారికి ఇప్పించండి గాని మీరు రాజకీయాలు చేసి అర్హత ఉన్న వారికి సంక్షేమ పథకాలు అందకుండా చేయవద్దని గట్టిగా వార్నింగ్ ఇచ్చారు.

ఈ రోజు వాలంటీర్లను అపాయింట్ చేసి పథకాలన్నీ కూడా saturation modeలో మంజూరు చేస్తున్నాం. గతంలో పింఛన్ తీసుకునే వ్యక్తి చనిపోతే వారికి క్యాన్సిల్ చేసి మీకు ఇస్తామని చెప్పేవారు. ఇప్పుడు సంతృప్త స్థాయిలో అందరికీ పింఛన్ అందేలా చూస్తున్న ఏకైక ప్రభుత్వం ఈదేశంలో ఏదైనా ఉందంటే అది వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వమని తెలియజేస్తున్నాను.

ఒక విషయం సభ దృష్టికి తీసుకువస్తున్నాను. గతంలో ఒక పెద్ద నాయకుడి దగ్గరకు వెళ్లినా అక్కడ అగ్రకులాలకు సంబంధించిన వారు, డబ్బున్న వారు ఉంటారు నాలాంటి పేద నాయకుడు వారితో కూర్చొని మా బీసీలకు అన్యాయం జరుగుతోంది, మా బీసీలకు మార్కెట్ యార్డు ఇవ్వడంలేదు, మాకు డైరెక్టర్ పోస్టు ఇవ్వడం లేదని చెప్పడం గతంలో విని ఉంటారు. ఇప్పుడు ఎవ్వరూ ఎవరినీ బ్రతిమలాడే పరిస్థితి లేకుండా నామినేటెడ్ పదవుల్లో కూడా బీసీ, ఎస్సీ,ఎస్టీలకు 50శాతం రిజర్వేషన్

కల్పించారు. అది మా జగన్మోహన్‌రెడ్డిగారి చిత్తశుద్ధి అని మీ అందరికి సవినయంగా మనవి చేస్తున్నాను. ఇంతకుముందు మాజిల్లాలో నేను మార్కెట్‌యార్డు చైర్మన్ పదవికి బీసీ సామాజికవర్గానికి చెందినవ్యక్తిని ప్రపోజ్ చేస్తే నాతో ఎంపీలు బాగానే మాట్లాడేవారు. కానీ తరవాత ఇక్కడ బీసీ సామాజికవర్గానికి బలం లేదని నాన్చి నాన్చి బీసీ సామాజికవర్గానికి పదవి దక్కకుండా చేసే పరిస్థితి చూశాం. ఇదే పరిస్థితి రాష్ట్రంలో అన్ని చోట్ల ఉండేదని తెలియజేస్తున్నాను. కానీ ఈ ప్రభుత్వం వచ్చాక బిజినెస్‌లో కూడా రిజర్వేషన్ కల్పించడం అనేది కేవలం జగన్మోహన్‌రెడ్డిగారికి మాత్రమే సాధ్యమయిందని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

బీజేపీ, కాంగ్రెస్, ఆప్ పార్టీలు పాలిస్తున్న ఇతర రాష్ట్రాలకు వెళ్లి చూసినా బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలకు వ్యాపారంలో 50శాతం రిజర్వేషన్ కల్పించిన పరిస్థితి లేదు. నామినేటెడ్ వర్క్‌ల్లో50శాతం ఇవ్వాలని,నామినేటెడ్ పనులకు సంబంధించి ప్రతి వ్యాపారంలో కూడా 50శాతం రిజర్వేషన్ ఇవ్వాలని చెప్పిన గొప్ప ప్రభుత్వం జగన్మోహన్‌రెడ్డిగారి ప్రభుత్వమని మనవి చేస్తున్నాను.

అంతే గాకుండా పదవులు వస్తే అధికారం ఎంత ఉంటుందనేది కాదు. రాజకీయంగా ఒక గొప్ప నాయకుడనే గుర్తింపు చాలా సంతోషాన్ని, ఆనందాన్ని ఇస్తుంది. అసెంబ్లీ అయిపోయిన తరవాత ముఖ్యమంత్రిగారి దగ్గరకి వెళ్లి నమస్కారం పెట్టి వస్తాం ఎందుకు?ముఖ్యమంత్రిగారు నాయకుడిగా గుర్తించి మనల్ని పలకరిస్తే అదే పెద్ద గౌరవంగా భావిస్తాం. ఈరోజు అదే జరిగింది. 139 కులాలు ఉన్నాయనే విషయం ఏ బలహీనవర్గాల నాయకుడికీ తెలియదు. కేవలం జగన్మోహన్‌రెడ్డి గారు ఈ కులాలను బయటకు తీసి,గుర్తింపు ఇచ్చి, రాజకీయంగా ఎంపవర్ చేసినందుకు బీసీల తరఫున జగన్మోహన్‌రెడ్డిగారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

గ్రామాల్లో బీసీ, ఎస్సీ, ఎస్టీల పిల్లలను చదివించడానికి ప్రయత్నం చేసేవారు కాదు. దానికి కారణం, పది సంవత్సరాల స్కూలు చదువు తరవాత ఇంటర్, డిగ్రీ చదివించాలి. డిగ్రీ చదివించాలంటే గుడిసె అమ్ముకోవాలో, ఉన్న కుంట భూమిని అమ్ముకోవాలో అలా అమ్ముకుంటేమన కుటుంబం అంతా రోడ్డున పడుతుంది, అందుకనే చదవని చదువులకోసం ఇప్పుడు ఎందుకు స్కూల్‌కి పంపించడం అని చదువు మాన్పించి, పిల్లలను కూలి పనికో, పాలేరు పనికో పెడితే కుటుంబానికి ఆర్థిక పరమైన వెసులబాటు ఉంటుందని ఆలోచించేవారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ తల్లిదండ్రులకు పిల్లల మీద ప్రేమ లేదని కాదు. వాళ్లకు కూడామా పిల్లవాడు డాక్టర్, ఇంజనీర్ అయితే బాగుంటుంది, మా పిల్లవాడు కూడా ఉన్నత వర్గాల పిల్లల్లాగా, ఉద్యోగం చేస్తే బాగుంటుందనే ఆశ ప్రతి తల్లిదండ్రులకు ఉంటుంది. కానీ పరిస్థితులతో రాజీ పడటం తప్పితే వేరే మార్గం లేదనేది వాళ్ల ఉద్దేశం.

రాజశేఖరరెడ్డిగారి వారసుడిగా జగనన్న వచ్చారు. ఆయన ఒక అడుగువేస్తే జగనన్న నాలుగు అడుగులు ముందుకు వేశారు. ఈ రోజు పుట్టబోయే బిడ్డ నుంచి చదువు పూర్తి అయ్యేవరకు కూడా

మా జగనన్న ప్రణాళిక సిద్ధం చేశారనే నమ్మకంతో గర్భిణి స్త్రీలు సంతోషంగా ఉన్నారని తెలియజేస్తున్నాను.

ఈరోజుల్లో పిల్లలు పుడితే ఎలా చదివించాలి, తిండి లేదని బెంగపడాల్సిన అవసరం లేదు. జగనన్న ఉన్నాడు, ఒక తండ్రిగా, ఒక అన్నగా, ఒక తల్లిగా ఈ రాష్ట్రంలో అన్ని బాధ్యతలు తీసుకున్న గొప్ప నాయకుడు జగన్మోహన్‌రెడ్డిగారు అనడంలో ఎటువంటి సందేహం లేదని సవినయంగా తెలియజేస్తున్నాను.

అలాగే ఎడ్యుకేషన్‌లో ప్రీ మెట్రిక్ హాస్టల్స్ కోసం కొన్ని వేల కోట్ల రూపాయలు మంజూరు చేసినవిషయం తెలిసిందే. సభలో ఉన్న బీసీ సభ్యులు రకరకాల రంగుల చొక్కాలు వేసుకోవచ్చు. లోపల మాత్రం మా స్కిన్ అంతా బీసీలదే. అందుకని బీసీలకు జరుగుతున్న మంచికి మేము సంతోష పడి మాట్లాడుతున్నాం తప్పితే ఏదో ఉపన్యాసం కాదు.

ఇంతకుముందు బీసీలు ఎక్కడికి వెళ్లినా మాకు 50శాతం ఇవ్వమని పోట్లాడుతుండేవారని మీకు తెలిసిన విషయమే. బీసీలకు 50శాతం సీట్లు కావాలి. మాకు సబ్‌ప్లాన్ కావాలని అడిగేవారు. అమ్మ ఒడి కింద రూ.13000కోట్లు ఖర్చు పెడితే కేవలం రూ.5900కోట్లు బీసీల తల్లుల అకౌంట్లో వేశారు. దాదాపు 48శాతం బీసీల తల్లిదండ్రులకు ఇచ్చారు. అదే విధంగా వైఎస్సార్ చేయూత పథకానికి రూ.9,179.9కోట్లు ఇస్తే దాంట్లో రూ.569.9కోట్లు కేవలం బీసీలకు చెందిన మహిళలకు ఇస్తున్నామని ఈ రాష్ట్ర ప్రజలందరూ గుర్తించాలని మనవి చేస్తున్నాను.

వైఎస్సార్ ఆసరాకు రూ.12,000కోట్లు కేటాయిస్తే బీసీలకు రూ.6091కోట్లు ఇచ్చాం. బీసీ, ఎస్సీల దగ్గర disposable money ఉండడం జరిగింది.అదే విధంగా డిగ్రీ, ఇంజనీరింగ్, డాక్టర్ కోర్సులను ప్రభుత్వం ఫ్రీగా చదివిస్తోంది. ఈ disposable moneyని తన ఇష్టం వచ్చినట్లు వినియోగించుకుని తన కుటుంబాన్ని అభివృద్ధి చేసుకోవడానికి ఈ ఆర్థిక పథకాలు అవకాశం కల్పించాయి.

నేను గతంలో చాలాసార్లు చెప్పాను. మీరు సభాపతి కాబట్టి మీకు విన్న వించుకుంటున్నాను. జగన్మోహన్‌రెడ్డిగారి పేరుని గిన్నిస్ బుక్‌లో ప్రచురించమని ఈ సభ తీర్మానం చేసి పంపించాలని మీ అందరికీ సవినయంగా మనవి చేస్తున్నాను. ఈ ప్రపంచంలో ఎక్కడా ఒకటే రోజున 30లక్షల మందికి ఇళ్ల స్థలాలు ఇచ్చిన పరిస్థితి లేదు. ప్రపంచంలో ఏ నాయకుడూ ధైర్యం చేయలేదు. కేవలం జగన్మోహన్‌రెడ్డిగారు చేశారు. దురదృష్టం ఏమంటే ప్రతిపక్షం దయ్యాల పక్షమో, రాక్షసుల పక్షమో ఏ పక్షం అనాలో అర్థం కాదు. ఆఖరికి పేదవారికి మేలు జరిగే ఇళ్ల స్థలాల మీద కూడా కోర్టుకు వెళ్లి స్టే తీసుకువస్తున్నారు.ఇంత దౌర్భాగ్యమైన పరిస్థితి ఇంకెక్కడ ఉండదని భావిస్తున్నాను.

మ.12.10

చంద్రబాబునాయుడు గారి డిఎన్ఏలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలపై వ్యతిరేకత ఉంది. ఎప్పుడు ఆయన ముఖ్యమంత్రిగా ఉన్నా వారిపై ఉన్న వ్యతిరేకత ఆయన భావజాలంలో బయట పడేది. నాయి బ్రాహ్మణులు, మత్స్య కారులు ధర్నా చేసినా లేదా యాదవులు ఏదైనా కోరికతో ఆయన దగ్గరకు వెళ్లినా వాళ్లందరినీ కూడా 'తోలు తీస్తాను, తోకలు కత్తిరిస్తాను, ఎవరైనా దళితులలో పుట్టాలనుకుంటారా' అన్న ఆయన భావజాలాన్ని ప్రస్ఫుటంగా ప్రజల మధ్యలో ఉంచిన విషయాన్ని మనందరం జ్ఞాపకం చేసుకోవాలి. అది వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి గారిలో ఏ కోశాన లేదని మీ అందరికీ సవినయంగా మనవి చేస్తున్నాను. రాష్ట్రంలో ఆర్థిక ఇబ్బంది ఉందటున్నారు. ఆర్థికంగా అప్పులు పాలయ్యింది అంటున్నారు. ఇదే పరిస్థితి 2014లో చంద్రబాబునాయుడు గారికి వస్తే, ఆరోజు ఎన్నికల్లో రుణమాఫీ చేస్తాను, అదీ, ఇదీ అని 600 పేజీలు ఏవైతే హామీలు ఇచ్చారో, కేవలం పైన ఫ్యాను లేదు, కింద కుర్చీ లేదని చెప్పి వాటిని ఎగ్గొట్టిన విషయాన్ని మనందరం జ్ఞాపకంచేసుకోవాలి. ఆయన అధికారంలోకి రాగానే నేను ఇంకా రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు పరిశీలించలేదు. దీనిపై ఒక కమిటీ వేసి చెయ్యగలమో, లేదో చెబుతాను అని నాలుగు సంవత్సరాలు డేకించిన విషయాన్ని ప్రజలందరూ జ్ఞాపకం చేసుకోవలసిన అవసరం ఉందని మనవి చేస్తున్నాను. చంద్రబాబునాయుడు గారు అధికారంలోకి వచ్చేసరికి కేవలం రూ.1,20,000కోట్లు మాత్రమే అప్పు ఉంది. కానీ దాదాపు రూ.4,00,000 కోట్ల అప్పుల భారం జగన్మోహన్‌రెడ్డి గారి నెత్తిమీద పెట్టారు. అయినా ఎక్కడా ఆయన మాట తప్పలేదు. ఏ హామీలను, నాయకత్వాన్ని నమ్మి ఈ రాష్ట్ర ప్రజలు చారిత్రాత్మకంగా 151 సీట్లు అప్పజెప్పారో, ఆ హామీలన్నింటినీ అమలు చెయ్యాలి. విశ్వసనీయతే నా లక్ష్యం. నా క్యారక్టర్ విశ్వసనీయత అని అప్పులు ఉన్నా, ఎక్కడా తగ్గకుండా ఇచ్చిన హామీలలో 90 నుంచి 95 శాతం వరకు అమలు చేశారు. దీనిని అభివృద్ధి కాదని ఎలా అంటారు? చివరికి World Bank Human Development Index లో కొన్ని పేరామీటర్స్ ఇచ్చారు. ఒక దేశం కానీ, ఒక రాష్ట్రం కానీ అభివృద్ధి జరిగిందనడానికి ఎటువంటి పేరామీటర్స్ కావాలో అరవింద్ సుబ్రహ్మణ్యం చెప్పారు. దాంట్లో Education, Health, Efficiency, Capacity Building, Participation of Women in Decision Making, Better Living Conditions like floor area for the household అంటే ఇల్లు కట్టించడం కూడా... ఆ ఇంటి ఫ్లోర్ ఏరియా, ఎడ్యుకేషన్ వంటివి ఏ విధంగా ఉండాలని indices తీసుకుని యునైటెడ్ నేషన్ చేస్తుంటే చంద్రబాబునాయుడు గారు అధికారంలోకి రాగానే ఏం చేశారు? రుణమాఫీ చేస్తానని హామీ ఇచ్చి, దానిని ఎగ్గొట్టడమే కాకుండా చివరకు విద్యలో కూడా మోసం చేశారు. ఆయన చేసిన మోసానికి బీసీలందరికీ రక్తం మరిగి వాళ్లంతా జగన్మోహన్‌రెడ్డి గారిని ముఖ్యమంత్రిని చేశారని చెబుతున్నాను.

అధ్యక్షా, మొట్టమొదటిగా రాజశేఖర్‌రెడ్డి గారు ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాన్ని తీసుకువచ్చారు. ఆయన పుణ్యమా అని దేశంలో లక్షలాది మంది యువతీయువకులు ఇంజనీర్లు, డాక్టర్లు అయ్యారు. ఆ రోజు ఒక్క రూపాయి కూడా కట్టాల్సిన అవసరం లేకుండా కాలేజ్ వాళ్లు ఎంత ఫీజు వసూలు చేస్తే అంత ఫీజు ప్రభుత్వం చెల్లించేది. చంద్రబాబునాయుడు గారు అధికారంలోకి రాగానే

కాలేజ్ యాజమాన్యాలను పిలుచుకున్నారు. ఆయనకు కావలసిన కాలేజ్‌లన్నింటికీ మీ ఇష్టం వచ్చినట్లు ఫీజులు పెంచుకోమని చెప్పారు. ఆ ఫీజు రూ.80,000ల నుంచి రూ.1,50,000ల వరకు కాలేజ్‌ను బట్టి వాళ్లకు వాళ్లే ఫీజును నిర్ణయించుకున్నారు. వాటిలో ఎలాంటి లావాదేవీలు ఉన్నాయో మాకు అనవసరం. కానీ ఫీజు పెంచినపుడు ఫీజు రీయింబర్స్‌మెంట్ అంటే ఏమిటి? ఫీజు నీ తరఫున నేనే కడతాను అని కదా. కానీ రాజశేఖర్‌రెడ్డి గారు ఎంత అయితే ఇచ్చారో రూ.35,000లు లేక రూ.37,000లు అంతే ఫీజు ఇస్తానని అన్నారు. ఇంక పేదవాళ్లు ఎలా చదువుతారు? ఆ విధంగా విద్యా పరంగా కూడా బీసీలను, ఎస్సీలను, ఎస్టీలను చంద్రబాబునాయుడు గారు నాశనం చేశారని మనవి చేస్తున్నాను. (బెల్)

అదే విధంగా హెల్త్ పరంగా డాక్టర్ వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి గారిని ఆంధ్రప్రదేశ్, తెలంగాణా ఉన్నంత కాలం పేదవాళ్లకు ఆయన గుర్తుంటాడని మనవి చేస్తున్నా ను. పేదవాడు కుక్కిన మంచంలో పడుకుని నా గతి ఇంతే, నా పిల్లలు నాకు వైద్యం చేయించలేరు, వాళ్లైనా ఏం చేస్తారని తన జీవితాన్ని ముగించుకోవాలని ఎదురుచూస్తున్న పరిస్థితుల్లో అతను కూడా రఘుపతి గారు ఎక్కడ ట్రీట్‌మెంట్ చేయించుకుంటారో లేదా పార్థసారథి గారు ఎక్కడ ట్రీట్‌మెంట్ చేయించుకుంటారో ఆ పక్కన అతనికి బెడ్ వేసి ట్రీట్‌మెంట్ చేయిస్తానని ఆరోగ్యశ్రీ ప్రారంభించిన గొప్ప నాయకుడు రాజశేఖర్ రెడ్డి గారు. నాకు ఇప్పటికీ గుర్తుంది. ఒకసారి మంత్రిగా రాజస్థాన్ వెళ్లాను. ఆరోజు అశోక్ గేహ్లాట్ గారిని మర్యాదపూర్వకంగా కలిస్తే, ఆయన ఐదు నిమిషాలు సమయం ఇచ్చి అరగంట ఆరోగ్యశ్రీ గురించి చెప్పించుకున్నారు. ఆఖరికి నా దగ్గర కూడా పూర్తి సమాచారం లేకపోతే సారథి గారు హైదరాబాద్ వెళ్లగానే మీ ప్రభుత్వంలో ఆరోగ్యశ్రీకి సంబంధించిన డాక్యుమెంట్‌ని నాకు దయచేసి పంపించండని చెప్పారు. ఆయన ఈరోజు కూడా రాజస్థాన్‌కు ముఖ్యమంత్రిగా ఉన్నారు. అంత గొప్ప పథకాన్ని రాజశేఖర్‌రెడ్డి గారు ప్రవేశపెట్టారు. ఆ పథకాన్ని కూడా గత ప్రభుత్వంలో నీరు కార్చారు. గత ప్రభుత్వంలో కార్పొరేట్ హాస్పిటల్స్‌కి లాభం చెయ్యడం కోసం నెల, నెలా బిల్లులు చెల్లించకపోతే ఏ పేషెంట్ అక్కడకు వెళ్లినా ఆరోగ్యశ్రీ మాకు రావడం లేదు. కావాలంటే డబ్బులు కట్టి చేయించుకోండి, లేకపోతే గవర్నమెంట్ హాస్పిటల్‌కి వెళ్లండని చెప్పేవారు. నిన్న ముఖ్యమంత్రి గారు మాట్లాడుతూ ప్రతి నెలా ఆరోగ్యశ్రీకి సంబంధించిన డబ్బులను హాస్పిటల్స్‌కు చెల్లిస్తున్నామని చెప్పారు.

చంద్రబాబునాయుడు గారు అధికారంలో ఉన్నంత కాలం వ్యాపారస్తులకు, కాలేజ్‌లకు, కార్పొరేట్ హాస్పిటల్స్‌కు, బాబాలకు వేల ఎకరాలు ఇచ్చారు కానీ పేదవాళ్లకు ఒక వంద ఎకరాలు కొనిద్దామని ఆలోచన రాకపోవడం ఆయన దౌర్భాగ్యం. అంతకంటే నీచమైన రాజకీయ నాయకులు దేశంలో ఉండరని అంటున్నాను. ఇలా ఎందుకంటున్నానంటే వేల ఎకరాలు పారిశ్రామికవేత్తలకు కారు చౌకగా ఇచ్చేస్తున్నారే అలా ఇచ్చేటప్పుడు పేదవాడికి ఇల్లో లేక ఒకే గుడిసెలో రెండు, మూడు కుటుంబాలు ఉంటున్న పరిస్థితి మనందరికి కనపడుతోంది కదా, పోనీ వాళ్లకు కూడా వెయ్యి ఎకరాలు కొనిద్దామని ఆలోచన చెయ్యకపోవడం తెలుగుదేశం పార్టీ దౌర్భాగ్యం అని తెలియజేస్తున్నాను.

బలహీన వర్గాల అభివృద్ధి కోసం, సంక్షేమం కోసం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని నేను మనవి చేస్తున్నాను. ఈరోజు నాలుగు ఉప ముఖ్యమంత్రి పదవులను బీసీ, ఎస్సీ, ఎస్టీ కులాలకు సంబంధించిన వారికి ఇచ్చారు. రాజకీయాలలో ఈ విధంగా జరుగుతుందని బీసీలు ఎప్పుడు కూడా ఊహించి ఉండరు. ఎమ్మెల్సీలలో ఓసీలకు-14, అందులో రెడ్లకు-6, కమ్మ-2, క్షత్రియులకు-2, బలిజలకు-1, ఎస్సీలకు-5, బీసీలకు-9, అందులో యాదవులకు-3, కొప్పు వెలమకు-1, పద్మశాలికి-2 ఇచ్చారు. ఈ కులాల వారు అసలు ఎమ్మెల్సీలు అవుతారా, మా నాయకులు, మా నాయకులతోపాటు మేం కూడా ఎప్పుడైనా కౌన్సిల్‌కు, అసెంబ్లీకి వెళ్లచ్చు అని ఎవరూ కలలో కూడా ఊహించి ఉండరని భావిస్తున్నాను.

మీ తండ్రి గారు పీసీసీ ప్రెసిడెంట్‌గా చేశారు. ఎటువంటి వ్యక్తులు రాజ్యసభ సీటు గురించి ప్రయత్నించే వాళ్లో మీకు తెలుసు. ఒక్కొక్క ఎమ్మెల్యేకు ఓటు వేస్తే కారు ఇచ్చేసేవారని అప్పట్లో చెప్పుకునే వాళ్లు. తప్పో, ఒప్పో నాకు తెలియదు. తప్పు అయితే కనుక రికార్డులనుంచి తొలగించండి. ఒక్కొక్క ఓటు వేసినందుకు ఒక్కొక్క fiat car ఇచ్చారని నా చిన్నప్పుడు చెప్పుకునే వాళ్లు. అంటే కోటీశ్వరులు, పెట్టుబడిదారులు మాత్రమే రాజ్యసభ సీటుకి అర్హులు అనే భావన ఇన్ని సంవత్సరాలు ఈ రాజకీయ రంగంలో ఉంది. కానీ మొట్టమొదటిసారిగా ఎటువంటి ప్రయత్నం లేకుండా గౌడ కులస్తులకు, ఫిషర్‌మ్యాన్ కమ్యూనిటీకి చెందిన మా సోదరులకు రాజ్యసభ సీటు ఇచ్చే గొప్ప నాయకత్వం ఈ రాష్ట్రంలో ఉంది. బలహీన వర్గాలకు ఎంత సన్నిహితమైన నాయకత్వం, బలహీన వర్గాల సంక్షేమాన్ని జగన్మోహన్ రెడ్డి గారు ఏ విధంగా కోరుకుంటున్నారో మనందరం అర్థం చేసుకోవచ్చని మీ అందరికి మనవి చేస్తున్నాను. ఇంకా చాలా ఉంది. కానీ మీరు ఇప్పటికే మూడుసార్లు బెల్‌లు కొట్టారు. నేను ముందు మాట్లాడుతున్నానని మా వెనక ఉన్న సోదరులు నన్ను తిట్టుకుంటున్నారు. బీసీల గురించి మాట్లాడడం కంటే గొప్ప అనుభూతి ఉండదని చెబుతూ ఈ అవకాశాన్ని ఇచ్చిన మీ అందరికీ ధన్యవాదాలు తెలియజేస్తూ, సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ కారుమూరి వెంకట నాగేశ్వరరావు (SRI KARUMURI VENKATA NAGESWARA RAO)(తణుకు): అధ్యక్షా, ఆంధ్రరాష్ట్రంలో కాబోయే ముఖ్యమంత్రిగా ఆ రోజు ఎన్నికల ముందే బీసీ డిక్లరేషన్ బీసీలకు ఏం చేస్తాం అనేది ముందే చెప్పి , ఆయన ముఖ్యమంత్రి అయిన తరవాత దానికన్నా రెట్టింపు బీసీలకు ఒక ఆత్మధైర్యాన్ని, భరోసాను, రాజకీయంగా అవకాశాలను, ఆర్థికంగా బలపడడానికి అన్ని రకాలుగా ఆలోచించి భారతదేశ చరిత్రలో ఏ ముఖ్యమంత్రి చెయ్యని విధంగా బీసీలకు పెద్దపీట వేసిన గొప్ప ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి గారని ఈ సందర్భంగా మీకు మనవి చేస్తున్నాను.

మ.12.20

అధ్యక్షా, బీసీ కమీషన్‌ని శాశ్వత ప్రాతిపదికన నియమించిన మొట్టమొదటి రాష్ట్రం మనదే. బీసీలను గుర్తించి వాళ్లకు అన్ని విధాలా న్యాయం చేయాలి, అన్నీ సక్రమంగా జరగాలని నిర్ణయం తీసుకున్న గొప్ప

ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిగారని ఈ సందర్భంగా తెలియచేస్తున్నాను. ఈ రాష్ట్రంలో 139 బీసీ కులాలున్నాయన్న సంగతి నాకు తెలియదు. ఇన్ని కులాల వాళ్లున్నారని గత నాయకులకు కూడా ఎవరికీ తెలిసి ఉండదు. కానీ వాళ్లను వెలికి తీసి గణాంకాలతో సహా 56 కార్పొరేషన్లు ఇచ్చారు. ఉదాహరణకు మా నియోజక వర్గంలో సంచార జాతులకు చైర్మన్‌గా మా జిల్లా నుంచి వీరన్న అనే వ్యక్తికి ఇచ్చారు. అసలు ఆ జాతుల వారికి కనీసం పోలీసు వాళ్లు వచ్చినా, ఎవరన్నా కొట్టినా, తిట్టినా వాళ్లకు ఎవరి దగ్గరకు వెళ్లాలో తెలియని పరిస్థితుల్లో ఉండే వాళ్లకు ఒక చైర్మన్ పదవి ఇచ్చేసరికి వాళ్ల కష్టాలు చెప్పుకోవడానికి ఒక చైర్మన్ ఉన్నాడు. మా మెసేజ్ ముఖ్యమంత్రి గారి దాకా వెళుతుందని వాళ్లల్లో కూడా ఆత్మస్థైర్యం పెరిగింది. గతంలో ఎక్కడకు వెళ్లాలో, ఎవర్ని కలవాలో వారికి తెలియదు. వాళ్లను అంటరానివాళ్లుగా చూసే పరిస్థితులుండేవి. ఆ పరిస్థితులను మార్చి ఒక చైర్మన్‌ని నియమించడం ద్వారా ముఖ్యమంత్రి గారి దాకా వారి మాట చేరే విధంగా 56 కార్పొరేషన్లు ఇచ్చి వారందరికీ భరోసా కల్పించింది భారతదేశ చరిత్రలో ఒకే ఒక్క ముఖ్యమంత్రి శ్రీ జగన్మోహన్ రెడ్డి గారని ఈ సందర్భంగా తెలియచేస్తున్నాను.

అధ్యక్షా, కేబినెట్ కూర్పులో ఎప్పుడూ ఎవరూ చేయని విధంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు 60 శాతం మంత్రి పదవులు ఇచ్చిన ఘనత కూడా మన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారికే దక్కుతుంది. ఎందుచేతనంటే ఇంతకు ముందు ఇచ్చేవారు కానీ ఏదో ముగ్గురో, నలుగురికో ఇచ్చేసి వాళ్లతో నడిపే పరిస్థితులుండేవి. కానీ మన ముఖ్యమంత్రి గారు ఆ విధంగా కాకుండా జనాభాలో 50 శాతం పైనున్న బీసీలకు న్యాయం చేయాలని వారిలో ఆత్మస్థైర్యం కల్పించడం బీసీలందరికీ చాలా గొప్ప విషయమని ఈ సందర్భంగా తెలియచేస్తున్నాను. భారతదేశమంతా ఆంధ్రరాష్ట్రం వైపు తొంగి చూస్తోంది. బీసీల గురించి ఎంతో మంది ఎన్నో రకాల పోరాటాలు చేశారు. మాకింకా రిజర్వేషన్లు కావాలంటే వారు అడిగిన దానికంటే ఎక్కువ రిజర్వేషన్లు కల్పించిన ఘనత మా గొప్ప ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారికే దక్కుతుందని ఈ సందర్భంగా తెలియచేస్తున్నాను. ఐదుగురికి ఉప ముఖ్యమంత్రి పదవులు ఇస్తే వారిలో నలుగురు ఉప ముఖ్యమంత్రులు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలకు చెందినవారు. ఇది మామూలు విషయం కాదు. ఇది చాలా గొప్ప నిర్ణయం. భారతదేశ చరిత్రలోనే ఎవరూ చేయని విధంగా మన ముఖ్యమంత్రి గారు బీసీలకు చేశారు. ఆంధ్ర రాష్ట్రంలో అన్ని వర్గాల వారు జగన్మోహన్ రెడ్డి గారిని పెద్దవాళ్లు కొడుకు అనుకుంటున్నారు., కొంచెం చిన్నవాళ్లు తమ్ముడు అనుకుంటున్నారు., అంతకన్నా చిన్నవాళ్లు మామయ్య అనుకుంటున్నారు. ముసలివాళ్లు మా మనవడు అనుకుంటున్నారు. ప్రజల గుండెల్లో సుస్థిర స్థానం సంపాదించుకున్న ముఖ్యమంత్రి ఒక్క జగన్మోహన్ రెడ్డి గారనే విషయాన్ని తెలియచేస్తున్నాను. ఎందుకంటే చంద్రబాబు నాయుడు గారు బీసీలకు పెద్దపీట వేస్తాం, బీసీల గురించి నేను ఆలోచిస్తున్నాను, మా పార్టీకి బీసీలే వెన్నెముక, బీసీల కోసమే మేము పుట్టాము, బీసీల కోసమే మాపార్టీ ఉందని గొప్పలు పలికేవారు. చాలా చెప్పేవారు. ఆయన 2014లో ముఖ్యమంత్రి అయిన తరువాత సంవత్సరానికి రూ.10,000కోట్లు బీసీలకు బడ్జెట్‌లో కేటాయిస్తామని చెప్పి ఆయన

అధికారంలోకి వచ్చాక మొత్తం గాలికొదిలేసి ఐదు సంవత్సరాల్లో బీసీలకు ఖర్చు పెట్టింది కేవలం రూ.17,000కోట్ల చిల్లర. నేను బీసీలకు రూ.15,000కోట్లు సంవత్సరానికి కేటాయిస్తానని చెప్పి మొత్తం రూ.63,327కోట్లు కేటాయించిన ఘనత భారతదేశ చరిత్రలో జగన్మోహన్ రెడ్డి గారికే దక్కిందని ఈ సందర్భంగా తెలియచేస్తున్నాను.

అధ్యక్షా, ఈరోజు బీసీలందరూ ఆర్థికంగా బలపడుతున్నారు. బీసీలకు నేరుగా అకౌంట్లలోకి డబ్బులు పడుతున్నాయి. వాళ్లు ఆ డబ్బులను పాడు చేయడం లేదు. వారు ఆర్థికంగా బలపడుతున్నారు. వివిధ పథకాల ద్వారా రూ.63,327 కోట్లు వాళ్ల అకౌంట్లలోకి వెళ్లాయంటే వాళ్లు ఎంతో ఆత్మస్థైర్యంతో ఉంటారు. వాళ్లకు ఇళ్లు ఇచ్చి, ఇళ్ల పట్టాలిచ్చి, ఆరోగ్యశ్రీ ఇచ్చారు. తండ్రిని మించిన తనయుడు నాలుగు అడుగులు ముందుకేసి ఆ బిడ్డలకు నేను మావయ్యను అవుతాను అని చెప్పారు. ఐదు సంవత్సరాల క్రితం నేను అమెరికాకు వెళ్లాను. రాజశేఖర్‌రెడ్డి గారి వర్ధంతి కార్యక్రమం చికాగోలో పాల్గొన్నాము. అక్కడ మన తెలుగువారు ఐదు వందల మంది వచ్చారు. వారిలో ఒకబ్బాయి సమావేశం అయిన తరువాత నా దగ్గరకు వచ్చి మాది హనుమాన్ జంక్షన్ అండీ మీరు జెడ్పీచైర్మన్‌గా ఉన్నప్పుడు నేను చదువుకుంటున్నాను. మా తండ్రి రిక్షా తొక్కుకునేవాడు. నన్ను పదవ తరగతి తరువాత నేను చదివించలేను అని చెప్పాడు. పదవ తరగతి తరువాత ఒక ఆటో కొనుక్కుని సెటిల్ అవుదామని అనుకున్నాను. ఈలోపు రాజశేఖర్‌రెడ్డి గారు ముఖ్యమంత్రిగా పూర్తి ఫీజు రీయింబర్స్‌మెంటు ప్రకటించగానే నేను ఇంటర్మీడియట్ మొదటి, రెండు సంవత్సరాలు ఉచితంగా చదివాను. నాకు ఇంజనీరింగ్ సీటు వచ్చింది. ఫస్ట్ క్లాసులో పాసయ్యాను. క్యాంపస్ సెలక్షన్‌లో సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ అయ్యాను. చికాగోలో చేస్తున్నాను. సంవత్సరానికి నాకు రూ.24 లక్షలు శాలరీ ఇస్తున్నారు. నా తండ్రికి ఒక ఇల్లు కట్టించాను. ఒక మారుతీ కారు కొనిచ్చాను. నన్ను పుట్టించిన దేవుడు ఎలా ఉంటాడో తెలియదు కానీ నాకు ఈ స్థితి కల్పించిన దేవుడు రాజశేఖర్ రెడ్డి గారని ఆనంద భాష్పాలతో చెప్పడం జరిగింది.

అధ్యక్షా, రాజశేఖర్ రెడ్డి గారి తనయుడు నాలుగు అడుగులు ముందుకేసి మొక్కై వంగనిది మానై వంగునా అని చెప్పి ముందుగానే అమ్మ ఒడి ద్వారా తల్లుల అకౌంట్లలో రూ.15,000లు వేసి పిల్లలను ముందే స్కూళ్లల్లో వేసేందుకు వీలుగా పిల్లలను మరోచోటకు పనికి పంపించకుండా చిన్నప్పటి నుంచే చదువు మొదలు పెట్టే సువర్ణావకాశం కల్పించారు. డాక్టర్లు, ఇంజనీర్లు చదివించే బాధ్యత నాదని ముఖ్యమంత్రి గారు చెప్పారు. అంటే ఒక రిక్షా తొక్కుకునే వాడి కొడుకు ఒక సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ అయితే ఆ కుటుంబ పరిస్థితి ఎలా మారిపోయిందో చూడండి. బ్రహ్మాండమైన ఇల్లు, కారు కొనిచ్చాడు. వాళ్ల బంధువులకి కూడా సాయపడుతున్నాడు. అలాగ మనం డబ్బు ఇచ్చి ఆ కుటుంబానికి ఒక భరోసా కల్పించేకన్నా కూడా రియింబర్స్‌మెంట్ ఇవ్వడం వలన పేద కుటుంబాలను డాక్టర్లు, ఇంజనీర్లు అయి ఆ కుటుంబ పరిస్థితి మారుతుందనే ఉద్దేశంతో దూరాలోచనతో మన ముఖ్యమంత్రి గారు చేస్తున్న అమ్మ ఒడి కార్యక్రమం వలన భారతదేశమంతా మన రాష్ట్రం వైపు తొంగి చూస్తుందని ఈ సందర్భంగా

తెలియచేస్తున్నాను. ఇవాళ తెలుగుదేశం వాళ్లు రుణాలివ్వడం లేదని అంటున్నారు. అసలు మీరు ఇచ్చింది ఎంత? మీరు ఐదు సంవత్సరాల్లో రూ.17 వేల కోట్ల చిల్లర ఇస్తే రూ.63,656 కోట్లు జగన్మోహన్ రెడ్డి గారు మూడు సంవత్సరాల్లో ఇచ్చారు. ఇవే కాకుండా ఇళ్ల స్థలాలు ఇవ్వడం, ఆరోగ్యశ్రీ ద్వారా ఎన్నో నాన్ డీబీటీ ద్వారా రూ.20,450 కోట్లు బీసీలకు లబ్ధి చేకూర్చారు. భారతదేశ చరిత్రలో ఏ రాష్ట్రంలోనూ బీసీలకు ఇంత పెద్దపీట వేసిన ఘనత లేదని తెలియచేస్తున్నాను. మొన్న జరిగిన స్థానిక ఎన్నికల్లో 650 మండలాలకు గాను వై.ఎస్.ఆర్.సీ.పీ. 630 మండలాల్లో విజయం సాధించింది. అందులో 427 మండలాల్లో 67 శాతం పదవులు బీసీలకు ఇచ్చిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారికే దక్కుతుందని ఈ సందర్భంగా తెలియచేస్తున్నాను.

మ.12.30

అలాగే 13 జిల్లాలకు సంబంధించిన జిల్లా పరిషత్తు అధ్యక్షులకు గాను జరిగిన ఎన్నికల్లో ఎస్సీ, ఎస్టీ,బీసీ, మైనారిటీ వర్గాలకు చెందిన వాళ్లకు తొమ్మిది మందిని జిల్లా పరిషత్తు అధ్యక్షులుగా చేసి 69 శాతం మేరకు పదవులను ఆయా వర్గాలకు కల్పించారంటే అది మామూలు విషయం కాదని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, తణుకు నియోజకవర్గ పరిధిలోని ఒక మండల అధ్యక్ష పదవిని బీసీ వర్గానికి ఇవ్వమని గౌరవ ముఖ్యమంత్రి గారిని నేను కోరగా, వారు ఒక మాట అన్నారు. ఎలక్షన్స్ సందర్భంగా అక్కడ ఒక సామాజిక వర్గానికి మనం మాటిచ్చాం. వాళ్లకు ఇవ్వాల్సిందే, ఎట్టి పరిస్థితుల్లో కుదరదు. వేరే వాళ్లకు మాటివ్వలేమని అంత కచ్చితంగా మండల అధ్యక్ష పదవులను కూడా బీసీలకివ్వాలని నిర్ణయించి, ఆ నిర్ణయాన్ని అమలుచేసిన ముఖ్యమంత్రి భారతదేశ చరిత్రలో ఉండరు. మండల అధ్యక్ష పదవి విషయంలో ఆ విధంగా చెప్పే ముఖ్యమంత్రి ఒక్క జగన్మోహన్ రెడ్డి గారనే విషయాన్ని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, 13 నగర పాలక కార్పోరేషన్లకు చైర్మన్ ఎన్నికలు జరిగితే మొత్తం 13 నగర పాలక కార్పోరేషన్ల చైర్మన్ పదవులు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీనే గెలిచింది. అందులో 12 పదవులను ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలకు ఇచ్చారు. 92 శాతం మేరకు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాలకు, నగర పాలక కార్పోరేషన్ అధ్యక్ష పదవులు దక్కాయి. తద్వారా ఆయా వర్గాల గుండెల్లో గౌరవ ముఖ్యమంత్రి గారు చిరస్థాయిగా ఉండిపోయారు. అలాగే 67 మునిసిపాలిటీల్లో కూడా ఎక్కువ భాగం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు గెలిస్తే, అందులో 61 మందిని చైర్మన్లుగా ఎంపిక చేసి, 73 శాతం పదవులు బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలకు అవకాశం కల్పించిన ఆ ఘనత కూడా గౌరవ ముఖ్యమంత్రి గారికే దక్కుతుంది. 137 కార్పోరేషన్లకు సంబంధించిన నామినేటెడ్ పదవుల ఎంపిక జరగ్గా అందులో 58 శాతం బీసీ కులాలకు అవకాశం కల్పించిన ఘనత మన గౌరవ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారికి దక్కుతుంది. అలాగే 139 బీసీ కార్పోరేషన్లకు చైర్మన్ల ఎంపిక జరిగితే అందులో 56 మందిని చైర్మన్లుగా నియమించి బీసీ కార్పొరేషన్ల

చైర్మన్లకు గౌరవ ముఖ్యమంత్రి గారు వారధిగా నిలిచారు. గౌరవ ముఖ్యమంత్రి గారు బీసీ వర్గాల కష్టాల్లో పాలుపంచుకుంటున్నారు.

అధ్యక్షా, నేను గతంలో జిల్లా పరిషత్తు చైర్మన్‌గా పనిచేశాను. బీసీలు అప్పుడు ఎలా ఉండేవాళ్లో ఇప్పుడు ఎలా ఉన్నారనే విషయాన్ని సభ దృష్టికి ప్రజల దృష్టికి తీసుకురావలసిన అవసరం ఉంది. నేను రాజశేఖరరెడ్డి గారి హయాంలో కూడా పనిచేశాను. రాజశేఖరరెడ్డి గారికి వారి తనయుడికి మధ్య వ్యత్యాసం నాలుగు అడుగులు అని చెబుతుంటారు. అది కరెక్టే అనిపిస్తుంది. ఏ పథకంలోనైనా మధ్య దళారి లేకుండా కరెక్టుగా అర్హులకు ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ ఫలాలు అందేలా చూస్తున్న గొప్ప ముఖ్యమంత్రి, జగన్మోహన్ రెడ్డి గారు. గత ప్రభుత్వ హయాంలో ఏ పథకమైనా 30 శాతం లబ్ధిదారుడికి దక్కేది మిగతా 70 శాతం సొమ్ము దళారీలకు పోయేది. కానీ నూటికి నూరు శాతం లబ్ధి మన ప్రభుత్వ హయాంలో లబ్ధిదారుడికి చేరుతుంది. ఉదాహరణకు కోటి రూపాయలు లబ్ధి చేకూర్చే పథకమైనా గౌరవ ముఖ్యమంత్రి గారు బటన్ నొక్కిన వెంటనే లబ్ధిదారుడి ఖాతాకు జమ అయ్యే పరిస్థితిని మనం చూస్తున్నాం. ఇంత గొప్ప ముఖ్యమంత్రి భారతదేశంలో ఏ రాష్ట్రంలోనూ ఉండడు. మన ముఖ్యమంత్రి గారిని బీసీలకు గొప్ప వరంగా భావించాలి. ప్రతి కుటుంబం ఆయన్ను తమ ఇంటి బిడ్డగా భావిస్తున్నారు.

అలాగే గ్రామ సచివాలయాల్లో మన ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరవాత ఇచ్చిన ఉద్యోగాల్లో 83 శాతం ఉద్యోగాలను ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాలకే కేటాయించారు. ఇది మామూలు విషయం కాదు. పేద కుటుంబంలోని వ్యక్తికి ప్రభుత్వ ఉద్యోగం వస్తే, అతడు కుటుంబానికి అండదండగా ఉంటాడు. తద్వారా ఎన్నో రకాలుగా ఆ కుటుంబం బాగుపడుతుంది. రాష్ట్రవ్యాప్తంగా గ్రామ సచివాలయ ఉద్యోగాలు పొందిన వాళ్లలో సుమారు 60-70 వేల మంది ఉంటారు. ఆయా కుటుంబాలు ఎంతో సంతోషంగా ఉన్నాయి. తద్వారా కుటుంబ జీవన ప్రమాణాలు మారడమేకాకుండా వాళ్ల స్థితిగతులు కూడా మారాయి. అటువంటి అవకాశం కల్పించిన గొప్ప ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారు.

అలాగే ఇవాళ బీసీ వర్గాలు చాలా ఆనందంగా ఉన్నాయి. మేం చాలా గ్రామాల్లో నిత్యం తిరుగుతున్నాం, చూస్తున్నాం. వాళ్ల స్థితిగతుల్లో మార్పు వచ్చింది. వారి ఆర్థిక పరిస్థితి మారింది. వాళ్ల బిడ్డలకు మంచి చదువులు చెప్పిస్తున్నారు. కుటుంబాలు సక్రమంగా ఉన్నాయి. బీసీ విద్యార్థుల తల్లులకు గౌరవ ముఖ్యమంత్రి గారు భరోసా ఇచ్చారు. తల్లులందరూ మాకు తమ్ముడు ఉన్నాడు, అన్న ఉన్నాడు, బిడ్డ ఉన్నాడనే ధీమాలో ఉన్నారు. జగన్మోహన్ రెడ్డి గారు తమ ఇంటి మనిషి అనే భావనలో బీసీ తల్లులు ఉన్నారు. తద్వారా వాళ్లకు స్థామత, స్థితి, భరోసా కల్పించిన గొప్ప ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారని చెబుతున్నాను. అధికారం చేపట్టిన మూడు సంవత్సరాల్లోనే గొప్ప కార్యక్రమాలను అమలుచేస్తున్నందుకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. మేం గ్రామాల్లో తిరుగుతున్నప్పుడు మమ్మల్ని ప్రజలు ఆదరిస్తున్నారు. గతంలో మొక్కుబడిగా ప్రజలు పలుకరించేవారు. కానీ, ప్రజలు ఎమ్మెల్యేల పట్ల, రాజకీయ నాయకులతో ప్రేమభావంతో, అభిమానంతో మాట్లాడుతున్నారు. ప్రజలకు నచ్చని పనులను ప్రభుత్వం చేస్తే వాళ్లు పలకరించే తీరు వేరుగా

ఉంటుంది. కానీ ప్రజలకు నచ్చే పనులను చేసే ప్రభుత్వాన్ని ఎప్పటికైనా ప్రజలు ఆదరిస్తారనడానికి తార్కాణం మన ప్రభుత్వం అమలుచేస్తోన్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలే. గతంలో మహానేత రాజశేఖరరెడ్డి గారు ప్రవేశపెట్టిన పథకాలకు, సంక్షేమ కార్యక్రమాల అమలు వల్ల ఏ విధంగా ప్రజాప్రతినిధులను స్వాగతించేవారో అదే విధమైన ఆదరాభిమానం వారి తనయుడి పాలనలో మనం చూస్తున్నాం. అదే పద్ధతిలో మమ్మల్ని ప్రజలు ఆదరిస్తున్నారు. ఎమ్మెల్యేలకు గొప్ప వరంగా గౌరవ ముఖ్యమంత్రిగా ఉన్నారు. తద్వారా బీసీల్లో గొప్ప మార్పు వచ్చింది. ఇదొక చరిత్ర అని చెప్పుకోవాలి. బీసీ డిమాండ్‌పైన మాట్లాడే అవకాశం కల్పించిన మీకు మరొకసారి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ (MR.DEPUTY SPEAKER): భాగ్యలక్ష్మి గారూ, ట్రైబల్ వెల్ఫేర్ మీద మాట్లాడండి.

శ్రీమతి కొట్టగుల్లి భాగ్యలక్ష్మి (SMT. KOTTAGULLI BHAGYA LAKSHMI)(పాడేరు): ధన్యవాదాలు అధ్యక్షా, ఈరోజు గిరిజన సంక్షేమం గురించి సభలో మాట్లాడే అవకాశం కల్పించినందుకు ముందుగా మీకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

ఆదివాసులే ఈ దేశానికి మూలవాసులు. ఆదివాసుల ఆశాజ్యోతి, గిరిజన పక్షపాతిగా గిరిజన ప్రాంత ప్రజల కోసం, గిరిజన ప్రాంత ప్రజల అభ్యున్నతి కోసం ఎన్నో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రవేశపెట్టి ఈరోజున ప్రతి పథకం, ప్రతి కార్యక్రమంలో మమ్మల్ని భాగస్వామ్యులను చేసి, మా అభ్యున్నతి కోసం, గిరిజన ప్రాంత ప్రజల సాధికారత కోసం నిరంతరం కృషిచేస్తూ వెన్నుతట్టి మమ్మల్ని ప్రోత్సహిస్తున్న గౌరవ ముఖ్యమంత్రి గారికి పాదాభివందనాలు తెలియజేసుకుంటున్నాను.

అధ్యక్షా, చరిత్ర చూసుకుంటే, ఈరోజు భారతదేశ స్వాతంత్ర్యోద్యమంలో మన్నెం వీరుడు అల్లూరి సీతారామారాజు గారి ప్రధాన అనుచరులుగా బోనంగి పండు పడాల్ గారు కావచ్చు, గామ్ మల్లు దొర కావచ్చు, గామ్ గంటమ్ దొర కావచ్చు, వాళ్లందరిలో కూడా పోరాట స్ఫూర్తిని నింపి ఆనాడు దేశ స్వాతంత్ర్యం కోసం ఎలా పోరాడారో, ఎలాగైతే స్వాతంత్ర్యం కోసం పోరాటాలు చేసి, త్యాగాలు చేసి సాధించి పెట్టిన స్వాతంత్ర్య ఫలాలను మనం పొందుతున్నామో, ఆ మహానేతకు నివాళులర్పిస్తూ ఈరోజున పాడేరు నియోజకవర్గాన్ని జిల్లా కేంద్రంగా ఏర్పాటుచేసి దాన్ని అల్లూరి సీతారామరాజు జిల్లాగా పేరును ప్రకటించిన గౌరవ ముఖ్యమంత్రి గారికి మా తరఫున ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

(సభ్యులు బల్లలు చరిచారు)

గత ప్రభుత్వ పాలకులు గిరిజనులను అవమానిస్తూ, విస్మరిస్తే ఈరోజు మా గౌరవ ముఖ్యమంత్రి గారు చట్ట సభలో ఏడుగురు గిరిజన ఎమ్మెల్యేలకు స్థానం కల్పించడమే కాకుండా కేబినెట్‌లో అవకాశం కల్పించి గిరిజన సంక్షేమ శాఖకు శ్రీమతి పాముల పుష్ప శ్రీవాణి గారిని మంత్రిగా చేశారు. మంత్రిగా చేయడమే కాకుండా ఉప ముఖ్యమంత్రి హోదా కల్పించిన ఘనత కేవలం గౌరవ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారికి మాత్రమే దక్కుతుందని ఈ సందర్భంగా నేను తెలియజేస్తున్నాను.

(సభ్యులు బల్లలు చరిచారు)

గతంలో 2014 ఎన్నికలను మనం గమనించినట్లైతే, ఒకే ఒక ఎమ్మెల్యే గిరిజన కులానికి చెందిన వారు ఉండేవారు. తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో గిరిజన కులానికి కేబినెట్‌లో స్థానం కల్పించకుండా మన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తరఫున ఎమ్మెల్యేలు తెలుగుదేశం పార్టీలో చేరిన తరవాత అరకువ్యాలి ఎమ్మెల్యే కిడారి సర్వేశ్వరరావు గారి హఠాత్తు మరణం తరవాత ఆయన కుమారుడైన కిడారి శ్రావణ్ కుమార్ గారికి ఆరు నెలల ముందు మంత్రి పదవి ఇచ్చి చేతులు దులుపుకున్న సందర్భాన్ని మనం చూశాం. కానీ తన కుమారుడికి ఎమ్మెల్సీ పదవినివ్వడమే కాకుండా కేబినెట్‌లోకి తీసుకుని ఫుల్ టైమ్ మంత్రిగా బాధ్యతలు కట్టబెట్టిన ఘనత ఆయనకు మాత్రమే దక్కుతుందని ఈ సందర్భంగా నేను తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, ఈరోజు మన ప్రభుత్వం గిరిజన ప్రాంతాల్లో ఎన్నో రకాల అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను అమలుచేస్తోంది. ఆయా పథకాలను దిగ్విజయంగా అమలు చేస్తున్న ఘనత ముఖ్యమంత్రి గారికి దక్కుతుంది. ఈరోజు గిరిజన శాసనసభ్యురాలిగా నేను గర్వంగా చెప్పుకుంటున్నాను. నా పాడేరు నియోజకవర్గానికి ఆరోగ్యరీత్యా శాశ్వత పరిష్కారంగా ప్రభుత్వం రూ.500.00 కోట్లతో వైద్య కళాశాలను మంజూరు చేయడమే కాకుండా ఈరోజున ఆ దిశగా పనులు నిరాటంకంగా జరుగుతున్నాయనే విషయాన్ని సభ దృష్టికి తీసుకువస్తున్నాను. గతంలో అనేక రకాలుగా ఆరోగ్య సమస్యలతో గిరిజనులు ఇబ్బంది పడేవారు, సీజనల్ ఎపిడిమిక్స్ సీజన్‌లో మలేరియా జ్వరాలు కావచ్చు, టైఫాయిడ్ ఫీవర్‌తో కూడా గిరిజనులు చనిపోతున్నారు, గిరిజనుల ప్రాణాలు కూడా చాలా విలువైనవని గ్రహించి హెల్త్ ఎమర్జన్సీ శాశ్వత పరిష్కారం కాకూడదు, ఏదో ఒకటి చేసి శాశ్వత పరిష్కారం దిశగా అడుగులు వేయాలని మనసున్న నాయకుడిగా గౌరవ ముఖ్యమంత్రి గారు ఆలోచనా ఫలితమే ఈరోజున పాడేరు నియోజకవర్గ కేంద్రానికి వైద్య కళాశాల ఏర్పాటు. అదే విధంగా ప్రతి ఐటీడీఏ పరిధిలో కూడా ఒక సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ఏర్పాటుకు గౌరవ ముఖ్యమంత్రి గారు ఆమోదం తెల్పడమనేది సంతోషదాయకం. నిజంగా మేమంతా ఆరోగ్య ప్రదాతగా ఈరోజున గౌరవ ముఖ్యమంత్రి గారిని అభివర్ణిస్తున్నాం.

మ.12.40

అదే విధంగా, ప్రతి ఐటిడిఎ పరిధిలో ఒక సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిని నేడు గౌరవ ముఖ్యమంత్రి గారు ఆమోదించడం చూస్తుంటే నిజంగా మేమంతా కూడా ఒక ఆరోగ్య ప్రదాతగా గౌరవ ముఖ్యమంత్రి గారిని అభివర్ణిస్తున్నాము. ఈ రోజు Recognition of Forest Rights (RoFR) పట్టాలు గిరిజన సాంప్రదాయం ప్రకారం పేద గిరిజనులు ఎవరైతే ఉన్నారో పోడు వ్యవసాయంపై ఆధారపడిన గిరిజనులకు హక్కు కల్పించాలి, హక్కు పత్రాలను ఇవ్వాలనే ఆలోచన చేసి ఈ చట్టం ప్రవేశపెట్టిన నాయకుడు దివంగత నేత వై.ఎస్. రాజశేఖర రెడ్డి గారైతే, కొన్ని లక్షల మంది గిరిజనులకు ఆ హక్కు

కల్పించిన గొప్ప మహానేత గౌరవ ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి గారని ఈ సందర్భంగా నేను తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, దివంగత నేత డాక్టర్ వై.ఎస్.రాజశేఖర రెడ్డి గారు ఉన్నపుడు గిరిజన ప్రాంతంలో ఎంతోమంది తల్లిదండ్రులు వారి పిల్లలను ఉన్నత చదువులు చదివించాలి, ఉన్నత స్థాయిలో చూడాలి, సమాజంలో వారికంటూ ఒక గుర్తింపు రావాలని ఏదైతే ఆశించారో, ఆ ఆశయాలకు అనుగుణంగా ఫీజు రీయింబర్స్‌మెంట్ అనే పథకం ద్వారా ఎంతో గొప్ప వృత్తి కోర్సుల్లో వారి పిల్లలు చదువుతూ నేడు దేశ విదేశాల్లో ఉన్నత స్థానాలకు చేరుకుని వారి కుటుంబాలను పోషించుకుంటూ ఒక గౌరవ ప్రదమైన జీవితాన్ని గిరిజన బిడ్డలు గడుపుతున్నారంటే అది కేవలం డాక్టర్ వై.ఎస్. రాజశేఖర రెడ్డి గారి దయవల్లనే సాధ్యమైంది. తండ్రి బాటలో తనయుడు నేడు నడుస్తూ కురుపాం నియోజకవర్గంలో ఒక ఇంజనీరింగు కళాశాలను మంజూరు చేయడం, సాలూరులో గిరిజన విశ్వవిద్యాలయాన్ని స్థాపించడం కోసం గౌరవ ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి గారు అవకాశం కల్పించారు. దీని వల్ల లక్షలాది మంది యువత నేడు సమాజంలో ఒక గౌరవప్రదమైన స్థాయికి చేరుకోవడానికి అవకాశముంటుందని నేను తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, నేడు గౌరవ ముఖ్యమంత్రి గారు ఎంతో చొరవ తీసుకుని One Time Settlement కార్యక్రమాన్ని తీసుకురావడం జరిగింది. చాలా సందర్భాల్లో గిరిజన శాసభ్యులందరం గౌరవ ముఖ్యమంత్రి గారి వద్దకు వెళ్లి OTS వల్ల గిరిజన ప్రాంతంలో ఉన్న గిరిజనులకు భారంగా ఉంటుందని గిరిజన ప్రాంతానికి దయచేసి OTS నుంచి మినహాయింపు ఇవ్వాలని రిక్వెస్ట్ చేస్తే ఎంతో ఉదార స్వభావంతో షెడ్యూల్-5 పరిధిలో ఉన్నటువంటి అన్ని నియోజకవర్గాల్లో కూడా OTS కార్యక్రమాన్ని రద్దుచేసిన ఘనత వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి గారికే దక్కుతుంది. ప్రతిపక్ష సభ్యులంతా ఓర్వలేక నేడు గ్రామాల్లో దీని గురించి దుష్ప్రచారం చేస్తూ ఉన్నారు. మా ప్రాంతంలో ఉన్న ప్రతిపక్ష పార్టీకి చెందిన మాజీ శాసనసభ్యులందరికీ ఈ సభా వేదికగా నేను సూటిగా ఒక్కటే చెప్పదలచుకున్నాను. గిరిజనులకు జరిగిన అభివృద్ధిని చూసి ఆనందించకుండా ప్రతి విషయాన్ని విమర్శిస్తూ, విస్మరిస్తూ గౌరవ ముఖ్యమంత్రి గారి మీద, ప్రభుత్వం మీద ఏదైతే దుష్ప్రచారం చేస్తున్నారో అది వారి విజ్ఞతకే మేము వదలివేస్తున్నాము. మీరు ఏ పార్టీ అయినా కానివ్వండి, గిరిజనుల కోసం ఒక మంచి పనిని ఒక నాయకుడు చేస్తున్నపుడు అది మనకు వర్తిస్తుంది కాబట్టి దానికి హర్షాన్ని తెలియజేయవలసిన బాధ్యత మనందరిపై ఉందని ఈ సందర్భంగా నేను వారికి తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, గతంలో అనేక ప్రభుత్వాలు, అనేక మంది నాయకులు ఖనిజ సంపదతో ఉన్న గిరిజన ప్రాంతాన్ని దోచుకోవడం జరిగింది. గతంలో చంద్రబాబు నాయుడు గారు చాలా దుర్మార్గంగా 2014, ఆగస్టు 9వ తారీఖున ఆదివాసీ దినోత్సవాన్ని ఎంతో సంబరంగా జరుపుకుంటున్న రోజున జి.ఓ.నెం.97ను ప్రకటించడం జరిగింది. దానివల్ల గిరిజన ప్రాంతంలో పర్యావరణం నష్టపోతుంది, ఎన్నో

జాతులు కనుమరుగయ్యే అవకాశముంది, గిరిజన మనోభావాలను దెబ్బతీసే ఇటువంటి జి.ఓ. రద్దు చేయాలని మేము రోడ్డు మీదకు వచ్చి ఉద్యమాలు చేశాము. ఆ రోజు ప్రధాన ప్రతిపక్షంలో ఉన్న జగన్మోహన్ రెడ్డి గారు మారుమూల ప్రాంతమైన చింతపల్లికి వచ్చి అక్కడ జరిగిన మహాసభలో మాట్లాడుతూ, మన ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకున్నాక జి.ఓ.నెం.97ను తృణప్రాయంగా రద్దు చేస్తానని, గిరిజన మనోభావాలను నేను గౌరవిస్తానని, పర్యావరణాన్ని కాపాడే బాధ్యత మన ప్రభుత్వం తీసుకుంటుందని ఆ రోజు తాను ఇచ్చిన మాటను మొట్ట మొదటి శాసనసభ సమావేశాల్లోనే జి.ఓ.నెం.97ను రద్దుచేశారు. అదే విధంగా బాక్సైట్‌తో పాటు ఎలాంటి మైనింగ్ కూడా ప్రోత్సహించము, పర్యావరణాన్ని కాపాడడమే మా బాధ్యత అని నేడు ఎలాంటి మైనింగ్‌కు కూడా మన ప్రభుత్వం అనుమతి ఇవ్వలేదు. దీనిని కూడా రాజకీయ లబ్ధి కోసం మనం మాట్లాడే ప్రతి అంశాన్ని కూడా ప్రతిపక్షం వారు వేరే కోణంలో తీసుకువెళుతూ నేడు గిరిజన ప్రజలను ఒక భయాందోళనకరమైన వాతావరణంలోకి నెట్టుతున్నారు. దీనిని దయచేసి ప్రతిపక్ష నాయకులు కూడా అర్థం చేసుకుని ప్రభుత్వాన్ని విమర్శించే ముందు వాస్తవంగా ప్రభుత్వం ఏమి చేస్తుందనే దానిపై కూడా ఆలోచించాలని ఈ సందర్భంగా కోరుతున్నాను.

అధ్యక్షా, గత ప్రభుత్వంలో వైఎస్సార్‌సీపీ నుంచి 6గురు గిరిజన శాసనసభ్యులు ఉన్నా కూడా ఒక్క ట్రైబల్ అడ్వయిజరీ కౌన్సిల్ మీటింగును నిర్వహించకుండా రాజ్యాంగాన్ని కూడా అపహాస్యం చేసినటువంటి ఘనత ప్రతిపక్షానికే దక్కుతుంది. కానీ, మన ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాజ్యాంగం కల్పించిన హక్కులను గౌరవిస్తూ నేడు ట్రైబల్ అడ్వయిజరీ కౌన్సిల్ సమావేశంలో ఎన్నో శాశ్వత సమస్యలన్నింటికీ కూడా తీర్మానం చేసి ప్రభుత్వానికి పంపించే ప్రయత్నంలో మేము ఉన్నామని ఈ సందర్భంగా నేను తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, మన దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాల తర్వాత కూడా గిరిజనుల యొక్క హక్కులను, చట్టాలను నిర్వీర్యం చేసిన నాయకులను, ప్రభుత్వాలను మనం చూశాము. కానీ, నేడు ఆ విధంగా జరగకూడదనే ఆలోచనతో ఉమ్మడిగా ఉన్నటువంటి ఎస్సీ, ఎస్టీ కమిషన్‌ను కూడా వేరు చేస్తూ, గిరిజన హక్కుల పరిరక్షణ కోసం ప్రత్యేక ఎస్టీ కమిషన్‌ను ఏర్పాటు చేసిన ఘనత గౌరవ ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి గారికి మాత్రమే దక్కుతుందని నేను తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, గిరిజనుల కోసం ఉన్న ఒకే ఒక కార్పొరేషన్ గిరిజన్ కోఆపరేటివ్ కార్పొరేషన్. గిరిజనులు తయారుచేసిన అటవీ ఉత్పత్తులను సేకరించి, ఆ వస్తువులకు వ్యాల్యూ అడిషన్ చేసి ఆ సంస్థ మార్కెటింగ్ చేయడం జరుగుతోంది. లక్షలాది మంది గిరిజనులు నేడు ఆ కార్పొరేషన్‌పై ఆధారపడుతున్నారు. నేడు అటువంటి కార్పొరేషన్‌ను కూడా బ్రతికించి ఒక చైర్మన్ మరియు సభ్యులను నియమించిన ఘనత వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి గారికే దక్కుతుంది.

2014వ సంవత్సరంలో చంద్రబాబు గారు ముఖ్యమంత్రిగా ఉండగా, ప్రతి ఒక్క గిరిజన హక్కును, చట్టాన్ని కాలరాస్తున్నారని, గిరిజనులకు రావలసిన ఫలాలన్నీ రాకుండా చేస్తున్నారని అప్పుడు ప్రతిపక్షంలో ఉన్న గిరిజన శాసనసభ్యులు నిలదీస్తే, ఎన్నికలకు కేవలం రెండు నెలల ముందు గిరిజన కోఆపరేటివ్ కార్పొరేషన్ చైర్మన్‌ను ప్రకటించడం జరిగింది. ఇది ఎంత దుర్మార్గమో మనమంతా కూడా ఆలోచించాలి.

అధ్యక్షా, Primitive Vulnerable Tribal Groups సభ్యులందరూ కూడా ఆర్థికంగా అభివృద్ధి చెందడం కోసం ట్రైకార్ సంస్థ నుంచి రుణాలిచ్చే కార్యక్రమాన్ని అమలుచేయడం కోసం ఆ సంస్థకు ఒక చైర్మన్‌ను నియమించిన ఘనత వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి గారికే మాత్రమే దక్కుతుందని ఈ సందర్భంగా నేను తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, నేడు మన దేశంలో గిరిజన జనాభా గల రాష్ట్రాలు చాలా ఉన్నాయి. ఉదాహరణకు, మన రాష్ట్రంలో గిరిజనుల కోసం అమలుచేస్తోన్న పథకాలు ఒడిశా, జార్ఖండ్, చత్తీస్‌ఘడ్ వంటి రాష్ట్రాల్లో అమలుచేయడం లేదు. నేడు గిరిజనప్రాంత అభివృద్ధి మరియు సంక్షేమం కోసం గౌరవ ముఖ్యమంత్రి గారు ఎంత కమిట్‌మెంట్‌తో కట్టుబడి ఉన్నారనేది చెప్పడానికి ఇంతకంటే నిదర్శనం ఏదీ ఉండదని ఈ సందర్భంగా నేను తెలియజేస్తున్నాను.

మ. 12.50

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో చింతపల్లి మండలం తాజంగి పంచాయితీలో ఫ్రీడమ్ ఫైటర్ పేరుతో సుమారు రూ.35 కోట్లతో ఒక ట్రైబల్ మ్యూజియంను ఏర్పాటు చేసేందుకు ముందుకు వచ్చిన గౌరవ ముఖ్యమంత్రి గారికి గిరిజనులంతా రుణపడి ఉంటారని తెలియజేసుకుంటున్నాను. ఏ విధంగా అయితే రాజశేఖర రెడ్డి గారిని గిరిజనులంతా గుండెల్లో ఉంచుకున్నారో అదే విధంగా జగన్మోహన్ రెడ్డి గారు శాశ్వత ముఖ్యమంత్రిగా ఉండాలని యావత్ గిరిజనుల తరఫున ఆకాంక్షిస్తున్నాను. గిరిజన సంక్షేమంపై మాట్లాడేందుకు అవకాశం కల్పించిన గౌరవ సభాపతి గారికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ (MR.DEPUTY SPEAKER): శ్రీమతి విడదల రజినీ గారూ.. ఉమన్ అండ్ చైల్డ్ వెల్ఫేర్ పై మాట్లాడవలసిందిగా కోరుతున్నాను.

శ్రీమతి విడదల రజిని (SMT. VIDADALA RAJINI)(చిలకలూరిపేట): అధ్యక్షా, రాష్ట్రంలో మహిళా సాధికారిత, మహిళా సంక్షేమం రెండూ కూడా ప్రపంచం ఊహించలేని పరిస్థితిలో మనం ముందుకు వెళుతున్నాము. దీనికి గల కీలకమైన కారణాలు మీతో పంచుకుంటాను. Paris లో ఉన్న ప్రపంచ అసమానతల అధ్యయన సంస్థ (World Inequality Lab) 2020-2022 రిపోర్టును విడుదల చేసింది. ఈ సంస్థకు మంచి విశ్వసనీయత ఉంది. ఈ రిపోర్టులో కొన్ని కీలకమైన విషయాలున్నాయి. First of all, India crossed about 140crore population. So, the World inequality report

says, extreme income inequalities in India. This report states, the average national income of the Indian adult population is Rs.2,04,200. While the bottom 50 percent earns Rs.53,610, the top 10 percent earns more than 20 times more which is about Rs.11,66,520. While the top 10 percent and top 1 percent hold respectively 57 percent and 22 percent of total National income, the bottom 50 percent share has gone down to 13 percent. India stands out as a poor and very unequal country, with an affluent elite. Really, this situation is pathetic.

అధ్యక్షా, ప్రభుత్వం అధికారం చేపట్టిన తరవాత ఎన్నో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రవేశపెట్టి అమలుచేస్తున్నది. ఎన్నికల మేనిఫెస్టోలో ప్రజలకు ఇచ్చిన హామీలతో పాటు ఇవ్వని హామీలను కూడా అమలుచేస్తున్న ఘనత గౌరవ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారికి దక్కుతుంది. తద్వారా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాలకు మేలు చేకూరుతుంది. ఆయా వర్గాల ఆర్థిక స్థితిగతులు మెరుగుపడాలనే ఉద్దేశంతో గౌరవ ముఖ్యమంత్రి గారు చాలా పథకాలను ప్రవేశపెట్టి నిర్విఘ్నంగా అమలుచేస్తున్నారు. గ్రామాల్లో, పట్టణాల్లో ప్రజల స్థితిగతులు, జీవన ప్రమాణాలు మెరుగుపడాలనే తపన మన ప్రభుత్వానికి ఉంది. డా.బాబా సాహెబ్ అంబేడ్కర్ గారు, జ్యోతిరావ్ ఫూలే, జగజ్జీవన్ రామ్ గారు కన్న కలలను సాకారం చేసే దిశగా గౌరవ ముఖ్యమంత్రి గారు అడుగులు వేస్తున్నారు. అందుకు వారి పరిపాలనే నిదర్శనం. డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్‌ఫర్ స్కీమ్ ద్వారా నేరుగా లబ్ధిదారుడి ఖాతాకు ప్రభుత్వ ఫలాలు అందుతున్నాయి. అందులో జనగన్న అమ్మ ఒడి, జగనన్న వసతి దీవెన, జగనన్న విద్యా దీవెన, విదేశీ విద్యా దీవెన, వైఎస్సార్ రైతు భరోసా, వైఎస్సార్ సున్నా వడ్డీ పథకం వంటివి వస్తాయి. సుమారు 35 వరకు సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు మన రాష్ట్రంలో పేదలకు అమలు అవుతున్నాయి. డీబీటీ స్కీమ్

ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 9 లక్షల మందికి పైగా లబ్ధిదారులున్నారు. అందుకు గాను రూ.1,75,36,000.00 కోట్లు గడిచిన 29 నెలల కాలంలో మన ప్రభుత్వం పేదల అభ్యున్నతి కోసం ఖర్చు చేసింది. తద్వారా ప్రభుత్వం పారదర్శకత, గౌరవ ముఖ్యమంత్రి గారికి పేదల పట్ల ఉన్న నిబద్ధత అర్థం అవుతుంది. మన రాష్ట్రం వైపు ప్రక్క రాష్ట్రాలు కూడా చూస్తున్నాయి. మన రాష్ట్రంలో అమలవుతున్న కార్యక్రమాల పట్ల ప్రక్క రాష్ట్ర ప్రభుత్వాలు ఆకర్షితులవుతున్నాయి. అందుకే ఇతర రాష్ట్ర ప్రభుత్వాలు పర్యవేక్షణ నిమిత్తం కమిటీలను ఏర్పాటుచేసి మన రాష్ట్రానికి పంపుతున్నాయి.

అధ్యక్షా, రాష్ట్రంలోని అనేక ప్రాంతాల్లో నివశిస్తున్న ప్రజల జీవన ప్రమాణాలు ఏ విధంగా ఉన్నాయో మనం చూస్తున్నాం. గత 14 సంవత్సరాల కాలంలో చూస్తే, బీసీలు, ఎస్సీలు, ఎస్టీలు, మైనారిటీలు నిరాదరణకు గురైనారు. అంతకు ముందు సాగిన రాజశేఖరరెడ్డి గారి పాలనలో తప్ప ఆయా వర్గాలకు తెలుగుదేశం పార్టీ ప్రభుత్వ హయాంలో ఒరిగిందేమీ లేదు. మళ్లీ ఇప్పుడు జగన్మోహన్ రెడ్డి గారి నేతృత్వంలోని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ హయాంలో ఆయా వర్గాల అభ్యున్నతికి, సంక్షేమానికి పెద్ద పీట వేయడం జరిగింది. రెక్కాడితే తప్ప డొక్కాడని పరిస్థితి పేద ప్రజలది. వర్షాలు సకాలంలో కురిస్తే తప్ప రైతుకు పంట పండి ఆదాయం వచ్చే పరిస్థితి ఉండదు. ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిన నవరత్నాల్లో భాగంగా చేర్చిన తొమ్మిది అంశాలనే కాకుండా మేనిఫెస్టోలో చేర్చని అంశాలపై కూడా దృష్టి సారించి ఇచ్చిన హామీల్లో 95 శాతం హామీలను ఈరోజున అమలుచేస్తున్నారంటే, ఆ ఘనత గౌరవ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారికి దక్కుతుంది. అందుకే ఎస్సీ,ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాలు జగన్మోహన్ రెడ్డి గారిని దేవుడిలా కొలుస్తున్నారు. అందుకు ప్రధాన కారణం వారి పాలనే అని చెప్పక తప్పదు.

అధ్యక్షా, క్షేత్ర స్థాయిలో సామాన్య ప్రజల కనీస అవసరాలను గుర్తించిన వాడే నాయకుడు అవుతాడు. ప్రతి ఒక్కరికీ కూడు, గుడ్డ, నీడ కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వానికి ఉంటుంది. ఆ కోవలో అందరికీ సమపాళ్లలో అభివృద్ధి, సంక్షేమ పథకాల ఫలాలను అందించిన ఘనత మన ప్రభుత్వానిది మరియు మన రాష్ట్ర ముఖ్యమంత్రిది అని చెప్పడంలో ఎటువంటి సందేహం లేదు.

అధ్యక్షా, నాడు-నేడు కార్యక్రమం ద్వారా గౌరవ ముఖ్యమంత్రి గారు ప్రభుత్వ పాఠశాలలను సమూలంగా మార్చారు. గత ప్రభుత్వ హయాంలో రేషనలైజేషన్ పేరుతో ఉన్న ప్రభుత్వ పాఠశాలలను మూసివేశారు. కానీ మన ప్రభుత్వం అధికారం చేపట్టిన తరవాత నాడు- నేడు కార్యక్రమం ద్వారా ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలను మార్చింది. దానితో పాటు ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లీషు మీడియంను ప్రవేశపెట్టారు. తద్వారా పేద విద్యార్థులు కూడా ఇంగ్లీషు మీడియం చదువుకు దగ్గరయ్యారు. గతంలో ఇంగ్లీషు మీడియం డబ్బు ఉన్నవాడికే ఉపయోగపడేది. ఆర్థికంగా నిలబడిన వాళ్లకే ఉన్నత చదువులు దక్కేవి. గతంలో పేద పిల్లలు ఇంగ్లీషు మీడియం చదువుకు దూరంగా ఉండేవాళ్లు. వారి హయాంలో గవర్నమెంట్ స్కూల్‌కు వెళ్లి చదువుకునే పరిస్థితి ఉండేది కాదు.

అందువల్లే గతంలో పేదవాళ్లు కూడా తమ పిల్లలను అప్పు చేసి ప్రైవేటు స్కూల్స్‌లో చేర్చే వాళ్లు. గౌరవ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారు అధికారం చేపట్టిన అనతికాలంలోనే మన బడి, నాడు- నేడు కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన తరవాత ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలు మారినాయి. ఈరోజున ప్రభుత్వ పాఠశాలల్లో చేరే వారి సంఖ్య పెరిగింది. ప్రైవేటు స్కూల్స్‌కు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలు ఉన్నాయి. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, అగ్రవర్ణ నిరుపేదల పిల్లలు ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులతో పాటు డిజిటల్ క్లాస్ రూమ్‌లను ఏర్పాటు చేసిన ఘనత గౌరవ ముఖ్యమంత్రి గారికి దక్కుతుంది. ప్రభుత్వ పాఠశాలల్లో అడ్మిషన్లు దొరకడం కూడా కష్టంగా ఉంది. అందుకు కారణం ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలను మార్చడమే. ఈ ఘనత మన ప్రభుత్వానిది అని చెప్పడంలో ఎటువంటి సందేహం లేదు.

ప్రభుత్వం ప్రవేశపెట్టి అమలుచేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు, కార్యక్రమాల పట్ల అన్ని వర్గాల ప్రజలు సంతృప్తికరంగా ఉన్నారు. అన్ని వర్గాల ప్రజలందరి తరఫున గౌరవ ముఖ్యమంత్రి గారికి మీద్వారా ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ, మాట్లాడే అవకాశం కల్పించినందుకు ప్రత్యేకంగా మీకు నా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను. థాంక్యూ.

శ్రీ టి.జె.ఆర్. సుధాకర్ బాబు (SRI T.J.R. SUDHAKAR BABU) (సంతనూతలపాడు): ధన్యవాదాలు అధ్యక్షా, ఈనాటి సభలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సాంఘిక సంక్షేమ గ్రాంట్ల కొరకు డిమాండ్లు మరియు బడ్జెట్ ఫలితాలకు సంబంధించిన వివరణలో మాట్లాడే అవకాశం కల్పించిన మీకు, మీద్వారా గౌరవ సభా నాయకులు, గౌరవ ముఖ్యమంత్రివర్యులకు నమస్కారాలు తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, ఇది చాలా గొప్ప బడ్జెట్‌గా అభివర్ణించవచ్చు. బడ్జెట్ కేటాయింపుల్లో పెద్ద ఎత్తున అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరిగిన విధానం కళ్లెదుటే సంఖ్యల ద్వారా తెలుసుకోగల్గుతున్నాం. బి.ఆర్.అంబేడ్కర్ మహాశయుడు చెప్పిన ఒక కొటేషన్ ద్వారా ఈ సభకు కొన్ని అంశాలను తీసుకురాదలిచాను.

"దేశానికి గానీ, జాతికి గానీ సంఖ్యాబలం ఉంటే సరిపోదు, విద్యావంతులైన, ఆత్మ గౌరవం కల్గిన జాతి ఉండాలని, అప్పుడే ఆ జాతి బాగుపడుతుందని" బాబా సాహెబ్ అంబేడ్కర్ గారు చెప్పారు.

రాష్ట్ర జనాభాలో 17.08శాతం ఉన్న షెడ్యూల్డ్ కులాలకు బడ్జెట్‌లో రూ.9,225.28కోట్లు కేటాయించడం ద్వారా గౌరవ ముఖ్యమంత్రివర్యులు షెడ్యూల్డ్ జాతి పట్ల తనకున్న ఉదారతను, గౌరవాన్ని, అంకిత భావాన్ని చూపించారని సగర్వంగా మీద్వారా తెలియచేస్తున్నాను. ఎందుకు ఇంత ఆనందమంటే, ఈ రాష్ట్రంలో ఏమి జరుగుతుందంటే, ఇంతకు ముందు జరగలేదా అంటే, ఇంతకు ముందు ఎవ్వరూ జరపలేదా అంటే, జరిపే ప్రయత్నమైనా చేశారా, లేదా అని అంటే కచ్చితంగా వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి గారి కంటే ముందు కేవలం రాజశేఖరరెడ్డి గారి హయాంలో షెడ్యూల్డ్ కులాలకు

న్యాయం జరిగింది. మళ్లీ ఇప్పుడు వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి గారి నాయకత్వంలోని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ హయాంలో న్యాయం జరుగుతుందని చెప్పడంలో ఏ మాత్రం అతిశయోక్తిలేదని, ఇది మా గుండె చప్పుడని మీద్వారా గౌరవ ముఖ్యమంత్రివర్యులకు తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, ఒకరేమో పప్పుబెల్లాలని అంటున్నారు, ఒకరేమో ప్రజలు కట్టిన పన్నులను, రాజ్య సంపదను, రాష్ట్రానికి సంపాధించిన ఆదాయాన్ని పప్పుబెల్లాల్లాగా పంచుతున్నారని అవహేళన చేశారు. వాళ్లకెందుకు పప్పు బెల్లాల్లాగ కనిపిస్తుందో తెలియడంలేదు. రాష్ట్రంలోని అణగారిన వర్గాల ప్రజలు, తినడానికి తిండి లేని వాళ్లు, కట్టుకోవడానికి బట్టలు లేనివాళ్లు, కనీసం ఉండడానికి ఇళ్లులేని నిరుపేదలు ఈ రాష్ట్రంలో ఉన్నారనే సత్యాన్ని గ్రహించలేకపోతున్నారా, లేకపోతే ప్రతిపక్షనాయకుడిలాగానే ప్రజలకు అబద్దాలు చెప్పి, తీరా అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రజలను నయవంచనచేసి మమ్మల్ని ఓటు బ్యాంకులు గానే చూడాలని మీరు కోరుకుంటున్నారనే విషయాన్ని ఈ సభలో ఉన్న ప్రతి సభ్యుడు ఆలోచించాలని, టెలివిజన్ ద్వారా వీక్షిస్తున్న ఈ రాష్ట్ర ప్రజానీకం ఆలోచించాలని కోరుకుంటున్నాను.

అధ్యక్షా, జగన్మోహన్ రెడ్డి గారు 2019 సంవత్సరం నుండి రాజ్యాన్ని పరిపాలించడం మొదలుపెట్టారు. అంతకంటే ముందు 2014 నుండి 2019 సంవత్సరం వరకు నారా చంద్రబాబు నాయుడు గారు రాష్ట్రాన్ని పరిపాలించారు.

మ.2.00

2014 నుంచి 2019 వరకూ నారా చంద్రబాబు నాయుడు గారు అధికారంలో ఉండగా షెడ్యూల్డు కులాలకు న్యాయం జరిగిందా, లేదా అనేది ఈనాటి ప్రధానమైన చర్చ. అదే విధంగా 2019 నుంచి ఈరోజు వరకూ ఎలాంటి న్యాయం జరిగిందనేదే ప్రధానమైన చర్చగా మేము భావిస్తున్నాము. సుధాకర్ బాబు వైఎస్సార్సీపీ సభ్యుడు కాబట్టి, దళిత వర్గానికి చెందిన వాడు కాబట్టి మా పార్టీకి సంబంధించిన గణాంకాలను నేను చెబుతున్నాననుకుంటే, సంఖ్యలు ఎప్పుడూ చెరిగిపోవు. నారా చంద్రబాబు నాయుడు గారు ముఖ్యమంత్రిగా ఉన్న కాలంలో జరిగిన న్యాయం, వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి గారు ముఖ్యమంత్రి అయిన నాటి నుంచి జరుగుతున్న న్యాయాలు చూడాలి. నారా చంద్రబాబు నాయుడు గారి తండ్రి గారి ఆస్తినో, వారి తాతగారి ఆస్తినో, వారికి సంబంధించిన ఏ వ్యక్తిగత ఆస్తులు షెడ్యూల్డు కులాల వారు కోరుకోలేదు. ఎవరూ ఆ విధంగా కోరుకోవడానికి కూడా వీలు లేదు. మేము కోరుకుంటున్నది ఈ రాజ్యానికి సంబంధించిన సంపద అనగా పన్నుల ద్వారానో లేక రాజ్యానికి సంబంధించిన సహజ సిద్ధమైన వనరుల ద్వారానో, ఈ రాష్ట్రానికి సమకూరుతున్న నిధుల నుండి మా వాటా ఎంత అని ప్రశ్నించుకున్నపుడు, మేము అధికారంలోకి వస్తే మీ జాతికి ఇంత వాటాను పంచిపెడతామని నారా చంద్రబాబు నాయుడు ఎన్నికల సమయంలో అనేక హామీలిచ్చి, అధికారపీఠంపై కూర్చుని మర్చిపోయిన దాఖలాలు మనం అనేకసార్లు చూడడం జరిగింది. నేను కనుక అధికారంలోకి వస్తే షెడ్యూల్డు కులాలకు, షెడ్యూల్డు తెగలకు, బలహీన వర్గాలకు న్యాయం చేస్తానని గౌరవ ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి గారు ఎన్నికలకు ముందు హామీలివ్వడం జరిగింది. ఈ

వర్గాలన్నింటికీ ఆయన ఇచ్చిన ఎన్నికల హామీలను నవరత్నాల పేరుతో నెరవేర్చడం జరిగిందని బడ్జెట్ పుస్తకంలో స్పష్టంగా కనపడుతోంది.

అధ్యక్షా, స్వతంత్ర భారతదేశంలో మాకు ఇంకా పెన్షన్ల అవసరం ఎందుకు వచ్చింది? ఇళ్లు లేని షెడ్యూల్డు కులాల వారు ఇంకా ఎందుకు ఉన్నారు? చదువుకునే అవకాశం లేక ఇంకా కునారిల్లుతున్న కుటుంబాలు ఇంకా ఎందుకు ఉన్నాయని నేడు మేము ప్రశ్నిస్తున్నాము. జగన్మోహన్ రెడ్డి గారి కంటే ముందు ఈ రాష్ట్రాన్ని పరిపాలించిన ముఖ్యమంత్రులకు షెడ్యూల్డు కులాలపై ప్రేమ లేదా అంటే ఒక్క డాక్టర్ వై.ఎస్.రాజశేఖర రెడ్డి గారికి తప్పించి ఏ ఒక్క ముఖ్యమంత్రికీ ప్రేమ లేదనే విషయాన్ని చేతులు జోడించి ఈ నిండు సభలో మీద్వారా నేను గౌరవ ముఖ్యమంత్రి గారికి తెలియజేస్తున్నాను. షెడ్యూల్డు కులాలకు వారిచ్చిన హామీలను నెరవేర్చాలంటే బడ్జెట్ కేటాయింపులతో పాటు ఆ నిధులు సక్రమంగా అమలవుతున్నాయా లేదా అనేది కూడా గమనించాలని నేను మీద్వారా కోరుతున్నాను.

అధ్యక్షా, నేడు సబ్‌ప్లాన్ అవసరం ఎందుకు వచ్చింది? షెడ్యూల్డు కులాలకు సబ్‌ప్లాన్‌ను ఏర్పాటుచేసి ఆ కాలనీలను అభివృద్ధి చేసే ఆవశ్యకత ఈ సమాజంలో ఎందుకు వచ్చిందో ఈ సభ ఆలోచించాలని నేను కోరుతున్నాను. గతంలో ఈ వివక్ష ఎందుకు జరిగింది? ఇంకా అడుక్కోవాలనే చూస్తున్నారా? ఇంకా దేబిరించుకుని మీవైపు మేము చూడాలని కోరుకుంటున్నావు కాబట్టే రాజధానిలో మాకు కేటాయించిన స్థలాలను నువ్వు న్యాయస్థానాలకు వెళ్లి అడ్డుకోవడం జరిగింది. ప్రతిపక్ష నాయకుడు నారా చంద్రబాబు నాయుడుగారు సభలో లేకపోయినా ఈ భూమి ఉన్నంత కాలం ఆయన ముద్దాయిగానే ఉంటాడని నేను తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, ఈ వర్గాలకు ఇళ్లపట్టాలు ఇద్దామంటే తప్పు. పెన్షన్లు ఇద్దామంటే తప్పు. ఏదైనా మేలు చేద్దామంటే తప్పు. ప్రతి విషయానికి న్యాయస్థానాలకు పోతున్నారు. న్యాయస్థానాల్లో వారికి అనుకూలమైన తీర్పులు వస్తున్నాయి. అవి జగన్మోహన్ రెడ్డి గారికి ప్రతిబంధకాలుగా మారుతున్నాయి. నేడు చట్టసభలో హక్కులతో కూడుకున్న మా స్వరాలు మాట్లాడాలో లేదో, మేము కూర్చోవాలో లేదో, సభలోకి రావాలో లేదో అని ఆటంకంతో, అమాయకత్వంతో భయపడుతూ, భంగపడుతూ... ఈ నిండు సభలో ప్రతిరోజూ మా హక్కులకు భంగం కలుగుతూనే ఉంది. ఈ సభలో మాట్లాడి మీద్వారా గౌరవ ముఖ్యమంత్రి గారి దృష్టికి సమస్యలను తీసుకువెళ్లాలని వస్తాము. మా నియోజకవర్గంలో మమ్మల్ని గెలిపించిన ప్రజల కనీస అవసరాలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళితే, ఆ సమస్యలు పరిష్కారం కాగలిగితే, ఆ పరిష్కారాలను మా ప్రజలకు ఇవ్వాలని కొండంత ఆశతో వచ్చే మా ఆశలపై ప్రతిరోజు ప్లకార్డులు పట్టుకుని ఒక వికృత రాజకీయ క్రీడను నారా చంద్రబాబు నాయుడు ఈ సభలో తీసుకువస్తోన్న విధానాన్ని గౌరవ సభ్యులందరికీ తెలియజేస్తున్నాను. దయచేసి ఈ క్రీడను ఇంతటితో ఆపాలని, ఈ వివక్షను ఆపాలని నేను కోరుతున్నాను. మాకు కూడా హక్కులున్నాయని, మేము ప్రజల యొక్క ఆకాంక్షను తీర్చడానికే చట్టసభకు వచ్చామన్న విషయాన్ని మీద్వారా నేను తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, మీరు ఒక విషయాన్ని గమనించండి. సామాజిక న్యాయమంటే సమానత్వంతో కూడిన పంపకాలు ఏవిధంగా జరుగుతున్నాయని అర్థం. గౌరవ ముఖ్యమంత్రి గారు ఎక్కడా తన యొక్క పరిపాలనా ధర్మాన్ని విడనాడకుండా సమానమైన ఓ సామాజిక న్యాయాన్ని, పరిపూర్ణమైన న్యాయాన్ని ఎలా చేసుకు వస్తున్నాడో మీరే గమనించాలని నేను కోరుతున్నాను. నవరత్నాల పథకాల్లో ప్రధానమైన జగనన్న విద్యా దీవెన పథకం ద్వారా నేడు 3,87,552 మంది ఎస్సీ విద్యార్థులు లబ్ధి పొందుతుంటే, వారి కోసం రూ.1116.37కోట్లు కేటాయించిన గౌరవ ముఖ్యమంత్రి గారికి ఆ సామాజిక వర్గాల్లో పుట్టి వచ్చిన మేము నమస్కారాలను తెలియజేస్తూ ఎంతో తృప్తిగా ఉన్నామనే విషయాన్ని కూడా నేను తెలియజేస్తున్నాను.

జగనన్న వసతి దీవెన పథకం ద్వారా 3,89,068 మంది ఎస్సీ విద్యార్థులకు మేలు కలుగుతుంటే రూ.47.98కోట్లు కేటాయించడం జరిగింది. ఈ విషయంలో కూడా మేము సంతృప్తికరంగా ఉన్నామని గౌరవ ముఖ్యమంత్రి గారికి నేను ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, నేడు గౌరవ ముఖ్యమంత్రి గారి నాయకత్వంలో మా సోదరుడు విద్యాశాఖ మంత్రి ఆదిమూలపు సురేశ్ గారి సమర్థతతో అమ్మ ఒడి పథకం లబ్ధిదారుల సంఖ్యను ఈ నిండు సభలో బల్లలు పగిలిపోయేలా, గుండెలవిసే విధంగా, జై జగన్ అనే నినాదాలతో మేము అరిచినా తృప్తి తీరదు. 8,84,131 మంది దళిత మహిళలకు 2,02,628.54కోట్ల నిధులను ప్రతి తల్లి బ్యాంకు ఖాతాలో రూ.15వేల చొప్పున అమ్మ ఒడి పథకం ద్వారా గౌరవ ముఖ్యమంత్రి గారు అందించారు. నేడు రాష్ట్రంలో ఎక్కడా వివక్ష గానీ, దళారీ వ్యవస్థ గానీ, మధ్యవర్తి వ్యవస్థ గానీ, దోపిడీ వ్యవస్థ గానీ లేదు. ఎక్కడా జన్మభూమి కమిటీల వంటి రాజ్యాంగ వ్యతిరేక శక్తుల ప్రమేయం కూడా లేదు. కేవలం అర్హత ఉంటే చాలు. అర్హత కలిగిన ప్రతి తల్లి బ్యాంకు ఖాతాలోకి గౌరవ ముఖ్యమంత్రి గారు సచివాలయం నుంచి కాలు మీద కాలు వేసుకుని చిరునవ్వుతో, తెల్లచొక్కా, క్రీము కలర్ ప్యాంటుతో ఒక బటన్ నొక్కితే తల్లుల ఖాతాల్లోకి అమ్మ ఒడి పథకం నిధులు చేరిపోతున్నాయి. ఇదే మేము కోరుకున్న స్వరాజ్యం, ఈయనే మేము కోరుకున్న రాజు, ఇదే సామాజిక న్యాయమని, ఈ రాజు పరిపాలిస్తేనే ఈ రాష్ట్రంలో ఉన్న అట్టడుగు వర్గాల ప్రజలకు సామాజిక న్యాయం జరుగుతుందని నమ్మాము కాబట్టే ఈ రాష్ట్ర జనాభాలో ఉన్న 80శాతం మంది ప్రజలు జగన్మోహన్ రెడ్డి గారి నాయకత్వం కోరుకున్నారు. అందుకే నారా చంద్రబాబు నాయుడుకి కోపం. ఈ 80శాతం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలు తింటే ఓర్చుకోలేడు. మంచి బట్ట కట్టుకున్నా, మంచి ఇంట్లో ఉన్నా ఓర్చుకోలేడు. ప్రతిపక్ష నాయకుడి ముందు కనీసం నిలబడడానికి కూడా భయపడిపోయే వాళ్లు ఎక్కడ, నాలాంటి టి.జె.ఆర్. సుధాకర్ బాబును, జోగులు లాంటి వాడిని, డాక్టర్ సుధాకర్ లాంటి వాడిని, మా ఎలీజ లాంటి వాడిని, ఈ సభలో లేకపోయినా పార్లమెంటు సభ్యులు సురేష్ లాంటి వాడిని ఈ చట్ట సభల్లోకి తీసుకువచ్చిన వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి గారు ఎక్కడ అని మీద్వారా ఈ నిండు సభలో రాష్ట్ర ప్రజలందరికీ నేను తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, వైఎస్సార్ అమ్మ ఒడి పథకం గురించి మీరు ఒకసారి గమనించండి. చదువుకోవడంలో విఫలమైన వాళ్లు, చదువుకోవడం రానివాళ్లు, చదువుకునే అవకాశం లేని వాళ్లు, మెరిట్ విద్యార్థులు ఎందుకు మధ్యలోనే చదువును ఆపివేస్తున్నారో, ఎందుకు పాఠశాలలకు వెళ్లలేకపోతున్నారని గౌరవ ముఖ్యమంత్రి గారు ఆలోచించడం జరిగింది. భారతదేశంలో ఏ ముఖ్యమంత్రికీ ఈ రకమైన ఆలోచన రాలేదు. భారతదేశంలో ఏ రాష్ట్రంలోనూ ఇంతవరకూ అమలుచేయని గొప్ప పథకం అమ్మ ఒడి పథకాన్ని ప్రవేశపెట్టిన గౌరవ ముఖ్యమంత్రి గారికి మేము కృతజ్ఞతలు చెప్పకుండా ఎలా ఉండగలుగుతాము?

అధ్యక్షా, వైఎస్సార్ ఆసరా పథకం కోసం 16,84,350 మంది మహిళలకు రూ.2567.87కోట్లు కేటాయించడం జరిగింది. వైఎస్సార్ చేయూత పథకం ద్వారా 5,92,312 మంది ఎస్సీ మహిళల కోసం రూ.2173.93కోట్లు కేటాయించడం జరిగింది.

మ.2.10

వైఎస్ఆర్ చేయూత పథకం యొక్క స్ఫూర్తి ఏమిటో ఎక్కడ నుండి కలిగిందో ఆలోచించమని కోరుకుంటున్నాను. ఎస్సీ కులాల్లో పుట్టిన మహిళలు అందంగానే పుడతారు కానీ 45 సంవత్సరాలు వచ్చేసరికి వారికి ముసలితనం ఎందుకు వస్తుందో గమనించాలి. అదే ఏసీ గదుల్లో జీవించే ధనికులు మాత్రం యువకుల్లాగా కనిపిస్తున్నా 45 సంవత్సరాలు వచ్చేసరికి ఎస్సీ మహిళలకు ముసలితనం ఎందుకు వస్తుంది, కూర్చుంటే ఎందుకు లెగవలేకపోతున్నారు. మోకాళ్ల నొప్పులు ఎందుకు వస్తున్నాయో ఆలోచించిన రాజకీయ నాయకులు మన వై.ఎస్. జగన్మోహన్‌రెడ్డి గారేనని తెలియజేసుకుంటున్నాను.

ఈ ప్రభుత్వం ఆరోగ్యశ్రీ, వైఎస్ఆర్ పింఛన్లు, నవరత్న పథకాలు తీసుకువచ్చింది. ఈ రోజు పింఛన్లు రూ.2500లకు పెంచారు, ఇంకా పెంచుకుంటూ రూ.3000 వరకు తీసుకుపోతుంది.

నారా చంద్రబాబు నాయుడు గారి పాలనా కాలంలో పింఛన్లు పెంచాలన్న ఆలోచన చేయలేదు. 2019 ఎన్నికలు సమీపిస్తున్న సమయంలో పింఛన్లు పెంచాలన్న విషయం గుర్తొచ్చి రూ.2000కు పెంచారు. వారికి పేద వర్గాల మీద ఎంత ప్రేమ ఉందో ప్రజలందరికీ తెలుసు.

ఈ ప్రభ్వుతం తీసుకువస్తున్న విప్లవాత్మకమైన మార్పుల గురించి సభలో మాట్లాడుకోవాలి. ఈ ప్రభుత్వం 2021-22 సంక్షేమానికి రూ.8156 కోట్లు కేటాయించారు. గత ప్రభుత్వం 2018-19 సంక్షేమానికి కేటాయించింది కేవలం రూ.6448 కోట్లు మాత్రమే. అందుకు చంద్రబాబు నాయుడు సిగ్గుపడాలి. అటువంటి దగాకోరు, మోసకారిని రాజకీయాలనుండి శాశ్వతంగా తరిమి వేయాలని సభాముఖంగా రాష్ట్రంలోని పేద, బడుగు, బలహీన, దళిత వర్గాలకు చెందిన ప్రజానీకాన్ని కోరుకుంటున్నాను. చంద్రబాబు నాయుడు గారు ఎస్సీలకు ఇళ్ల స్థలాలు ఇవ్వనీయకుండా అడ్డుకుని

న్యాయస్థానానికి వెళ్లారు. అమరావతి ప్రాంతంతో 54వేల మందికి ఇళ్ల స్థలాలు ఇస్తామంటే అడుకున్నది కూడా చంద్రబాబు నాయుడే ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాలకు చెందిన విద్యార్థులను ఇంగ్లీషు మీడియంలో చదివిస్తామంటే అడ్డు తగిలింది కూడా చంద్రబాబు నాయుడు గారే. ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లీషు మీడియం చదువులు వద్దని చెప్పింది కూడా నారా చంద్రబాబు నాయుడు గారే.

(బెల్)

అధ్యక్షా, నా బాధను ఈ సభ ద్వారా రాష్ట్ర ప్రజానీకానికి తెలియజేసుకోవాలను కుంటున్నాను కాబట్టి కొంత సమయం ఇవ్వండి. రాష్ట్ర ఎన్నికల కమిషనర్‌గా అనుభవం ఉన్న, పదవీ విరమణ చేసిన జడ్జి గారిని నియమించినప్పుడు, విజయవాడలో డా.బీఆర్. అంబేడ్కర్ గారి విగ్రహం స్థాపిస్తామని గౌరవ ముఖ్యమంత్రి గారు ప్రతిపాదించినా న్యాయస్థానం ద్వారా అడ్డుకున్నారు చంద్రబాబు నాయుడు. ఎవరి కులస్తులపై వారికి ప్రేమ ఉంటుంది సహజమే. చంద్రబాబు నాయుడు గారు ఎస్సీల్లో పుట్టాలని ఎవరన్నా కోరుకుంటారా అన్నారు. అవమానకరమైన మాటలు మాట్లాడారు. ఆ మాటలు మా గుండెల్లో దాగి ఉన్నాయి. అప్పటి నుండి పల్లెల్లో వారు ఎలా తిరుగుతారో చూస్తామని దళితులంతా శపథం చేస్తున్నారు. దళితులకు స్నానం చేయడం రాదని, శుభ్రంగా ఉండరని, చదువుకోవడం రాదన్న ఆదినారాయణ రెడ్డి గారిని చంద్రబాబు నాయుడు తన మంత్రిపర్గంలో ఎందుకు కొనసాగించారని అడుగుతున్నాను. మీకెందుకురా రాజకీయాలు, రాజకీయాలు చేస్తే మేము చేయాలని చెప్పిన చింతమనేని ప్రభాకర్ వంటి దుర్మార్గులను మీ పార్టీలో ఎందుకు ఉంచుకున్నారో చంద్రబాబు నాయుడు గారు చెప్పాలని కోరుతున్నాను.

ఈ ప్రభుత్వం తీసుకువచ్చిన సంక్షేమ పథకాలతో లబ్ధిపొందుతున్న వారిలో అత్యధికంగా బీసీ, ఎస్సీ, ఎస్టీలే ఉన్నారు. రాష్ట్రంలో ఇంకా 30 లక్షల మంది ఇళ్లు లేని పేదలున్నారు, ఇళ్లు కూడా ఇవ్వలేని పరిస్థితుల్లో గత ప్రభుత్వం ఉంది. అలా ఎందుకు పరిపాలించారో చెప్పాల్సిందిగా కోరుతున్నాను. అందువల్లే మీ పరిపాలన విఫలం చెందిందని తెలిసింది.

ఈ ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీలకు విడివిడిగా కమిషన్ ఏర్పాటు చేసింది. మాల, మాదిగ, రెల్లి కులాలకు ప్రత్యేక కార్పోరేషన్లు ఏర్పాటు చేసింది. దళిత కులానికి చెందిన మహిళా సభ్యుల్ని రాష్ట్ర హోమ్ శాఖ మంత్రిని చేశారు గౌరవ ముఖ్యమంత్రి గారు. వీటన్నింటిని పరిశీలించిన తరువాత నారా చంద్రబాబు నాయుడు గారి పరిపాలన ఎలా ఉంది, జగన్మోహన్ రెడ్డి గారి పరిపాలన ఎలా ఉందనే విషయాన్ని గమనించాల్సిందిగా మీ ద్వారా రాష్ట్ర ప్రజలను కోరుతున్నాను.

నారా చంద్రబాబు నాయుడు కుయుక్తులు, కుట్రలతో, దొడ్డి దారిలో మామకు వెన్నుపోటు పొడిచి అధికారంలోకి వచ్చారు. తాను నమ్మిన సిద్ధాంతం కోసం, తన తండ్రి మరణం తట్టుకోలేక రాష్ట్రంలో పేదలు చనిపోతే వారికోసం ఓదార్పు యాత్ర చేపడతానని జగన్మోహన్ రెడ్డి గారు అంటే,

ఆనాటి కాంగ్రెస్ అధిష్టానం అందుకు అంగీకరించకుంటే.. తన తండ్రి మరణం తట్టుకోలేక రాష్ట్రంలో పేదలు చనిపోతే వారిని ఓదార్చేందుకు పోకుండా అడ్డుకోవడం మీవల్ల కాదని కాంగ్రెస్ అధిష్టానాన్ని ధిక్కరించి జగన్మోహన్‌రెడ్డి ఆనాడు ఓదార్పు యాత్ర చేపట్టారు.

చంద్రబాబు నాయుడు గారి రాజకీయ ప్రయాణాన్ని జగన్మోహన్ రెడ్డి గారి రాజకీయ ప్రయాణాన్ని గమనించినట్లైతే ఒక పక్క హీరో, మరో పక్క విలన్ కనిపిస్తారు. హీరో చేసే మంచి పనికి విలన్ అడ్డుకుంటారు. ఎందుకంటే అతనికి వైకల్యాలు ఉంటాయి. అవి శారీరక వైకల్యం కాకపోవచ్చు మానసిక, బుద్ధి వైకల్యాలుంటాయి. కాని మన నాయకుడు జగన్మోహన్ రెడ్డి గారు హీరోగా ఆలోచిస్తాడు. కొడితే కుంభ స్థలాన్ని కొట్టాలనుకున్నాడు అందుకనే తానే స్వయంగా 151 మంది శాసనసభ్యులను గెలిపించుకుని సభకు హీరోగా వచ్చారు. అలా కాకుండా దొడ్డి దారిన అధికారం సంపాదించుకోవాలనుకుంటే కాంగ్రెస్ పార్టీ అధిష్టానం మాట విని ఓదార్పు యాత్రకు వెళ్లకుండా ముఖ్యమంత్రి అయ్యేవారు.

అడ్డదారులు అవసరం లేదు. వారు ఏ సిద్ధాంతాన్ని నమ్మారో ఆ సిద్ధాంతం ప్రకారం నమ్మకంతో ఒంటరిగానే ఉన్నారు. కాని మనతో పోటీపడే ప్రతి రాజకీయ పార్టీకి ఎవరో ఒకరు, ఏదో ఒక తోక పార్టీ తోడు కావాలి. నారా చంద్రబాబు నాయుడు గారికి కమ్యూనిస్ట్‌లో, బీజేపీనో ఎవరో ఒకరు కావాలి. కానీ జగన్మోహన్‌రెడ్డి ఒక్కరే వచ్చారు. 151మంది శాసనసభ్యులను గెలిపించుకుని తానే ఈ సభానాయకుడినని నిరూపించుకున్నారు. అందుకే గౌరవ ముఖ్యమంత్రి గారితో నారా చంద్రబాబు నాయుడును పోల్చలేమని, అసలు పోలికలేలేవని ఈ సభాముఖంగా తెలియజేసుకుంటున్నాను. అలా పోల్చడం తప్పు, పోల్చినట్లైతే ఎస్సీ, ఎస్టీ, బీసీలను అవమానపరిచినట్లే ప్రజలందరూ నమ్మిన నాయకుడు జగన్మోహన్‌రెడ్డి. మాకు ఇళ్లు నిర్మిస్తాడని గూడు లేని పేద ప్రజలంతా నమ్మి జగన్మోహన్‌రెడ్డి గారికి తోడుగా ఉన్నారు. పేదలకు మరిన్ని సంక్షేమ పథకాలు తెచ్చిన నాయకుడు ఎల్లవేళలా సుఖంగా ఉండాలని, ఈ రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని, పేద ప్రజల పిల్లలు ఉన్నత, విదేశీ చదువులు చదువుకోవాలని కోరుకుంటున్నారు. రాష్ట్రంలోని యనభై శాతం మంది ప్రజలు గౌరవ ముఖ్యమంత్రి వైఎస్. జగన్మోహన్ రెడ్డి నాయకత్వాన్నే విశ్వసిస్తున్నారు.

మ.2.20

శ్రీ ఉన్నమట్ల ఎలీజా (SRI VUNNAMATLA ELIZA) (చింతలపూడి): ధన్యవాదాలు అధ్యక్షా. 2019, మే 30వ తేదీన మన రాష్ట్రంలో సంక్షేమ పరిపాలన మొదలైంది. అప్పటి నుండి అనేక రకాల సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి, సంక్షేమం అంటే చిరునామాగా మారారు మన ప్రియతమ ముఖ్యమంత్రివర్యులు జగన్మోహన్ రెడ్డిగారు. దాదాపుగా 31 సంక్షేమ పథకాలు ప్రవేశపెడితే, వాటిలో సింహభాగం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలకు దక్కిందని చెప్పడానికి ఈ రోజు నేను గర్వపడుతున్నాను.

అధ్యక్షా, ఈ సంక్షేమ పథకాలన్నీ కూడా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలకు వారి సామాజిక, ఆర్థిక పరిస్థితులను మెరుగుపరుచుకోడానికి ఉపయోగపడుతున్నాయని చెప్పడానికి ఈ రోజు నేను గర్వపడుతున్నాను.

అధ్యక్షా, ముఖ్యంగా అమ్మ ఒడి పథకం గురించి మనం ఆలోచిస్తే, అమ్మ ఒడి పథకం ఎక్కువ మంది ఎస్సీలకు ఎలా ఉపయోగపడిందనేది ఈ సభకు తెలియజేయాలనుకుంటున్నాను. ఎందుకంటే, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ కులాల్లో ఆర్థిక ఇబ్బందుల వలన తన పిల్లలను స్కూల్‌కు పంపించడానికి ఇబ్బంది కలుగుతుంది. తమ ఎదిగిన పిల్లలను పనికి పంపించి, తద్వారా వాళ్ల కుటుంబానికి ఆర్థిక లబ్ధి చేకూర్చుకోడానికి ప్రయత్నం చేస్తారు. దానివల్ల అనేక మంది డ్రాపౌట్స్‌గా మిగిలిపోతున్నారు. ఆ విషయాన్ని గమనించి మన రాష్ట్రంలో అక్షరాస్యత రేటును పెంచడం కోసం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ గృహాల్లో చదువుకున్నవాళ్లు ఉండాలి, వాళ్లు మంచి మంచి ఉద్యోగాలకు వెళ్లాలి, వాళ్లు జీవితంలో బాగా స్థిరపడాలనే ఒక మంచి ఉద్దేశంతో గౌరవ ముఖ్యమంత్రిగారు ఇచ్చిన ప్రోత్సాహకం. పిల్లలను బడికి పంపిస్తే ఆ పిల్లలు బాగా చదువుకుంటారు, అది ఆ కుటుంబానికి ఉపయోగపడుతుంది కాబట్టి తల్లికి ఇచ్చిన ఒక ప్రోత్సాహకమే ఈ అమ్మ ఒడి. ఇందాక సోదరుడు చెప్పినట్లుగా అమ్మ ఒడి పథకంలో 8,84,131మంది లబ్ధిదారులు రూ.2,628కోట్లు లబ్ధి పొందడం చాలా గర్వించదగ్గ విషయం.

అనేక రకాల సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారు. ఈ పథకాలన్నీ విద్యార్థులకు, మహిళలకు, రైతులకు, వృద్ధులకు, పేద, బడుగు, బలహీనవర్గాలకు ఉపయోగపడేవిగా మనం ప్రాథమికంగా విభజించవచ్చు. ఈ విభజనలో మహిళలకు అనేక రకాల పథకాలను పెట్టారు. ఈ పథకాల ద్వారా చాలా మంది ఎస్సీ మహిళలు వారి ఇళ్లల్లో వారి భర్తలకు తోడుగా ఉండి, వారి ఆర్థిక పరిస్థితిని పెంచుకోవడానికి అవకాశం కల్పించారు. అలాగే మహిళలు ఆర్థికంగా, సామాజికంగా ఎదగాలని వారికి చేయూత పథకం, ఆసరా పథకం, సున్నా వడ్డీ పథకం ఇలాంటి రకరకాలైన పథకాలను పెట్టారు. ఈ పథకాల వల్ల వారు చిన్న చిన్న చిరు వ్యాపారాలు చేసుకుని వారి కుటుంబంలో మంచి ఆర్థిక సౌలభ్యాన్ని ఏర్పాటు చేసుకోవడానికి అవకాశం కలిగింది.

అలాగే, ఇంకో ముఖ్యమైన అంశం ఏమంటే, చిన్నారులు. ఈ రోజున ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న మాజ్జిమమ్ విద్యార్థులంతా ఎస్సీ కులానికి చెందినవారే.

(గౌరవ ఉప సభాపతి అధ్యక్ష స్థానం వహించారు)

ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ కులానికి చెందిన వారు, పేదలు ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్నారు. వారు కార్పొరేట్ స్కూల్స్‌లో చదివే పిల్లలతో పోటీ పడలేకపోతున్నారు. దానిని మన గౌరవ ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డిగారు గమనించి ఈ బడుగు, బలహీన వర్గాల వారి పిల్లలు కూడా జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పోటీ పడాలని, అలాగే వారి ఆర్థిక స్థితిగతులు కూడా మారాలనే ఒక మంచి

ఉద్దేశంతో నాడు–నేడు అని పథకం పెట్టి పిల్లలు చదువుకునే ప్లేసును ఒక ఆహ్లాదకరమైన ప్లేసుగా చేయడమే కాకుండా, వారికి ఇంగ్లీషు మీడియం ఎడ్యుకేషన్‌ను ఏర్పాటు చేశారు. దానికి ప్రతిపక్షం యాగీ చేసి అడ్డుకోవాలనే ప్రయత్నం చేసింది.

అధ్యక్షా, ఇంగ్లీషు మీడియం ఎడ్యుకేషన్ పెట్టడం వల్ల తెలుగు అంతరించిపోతుందని కొంతమంది చెప్పారు. అంటే, వాళ్ల పిల్లలు ఇంగ్లీషు మీడియంలో చదువుకోవాలి గానీ పేద, బడుగు, బలహీనవర్గాల పిల్లలు తెలుగు మీడియంలో చదవాలనే తమ కుసంస్కారాన్ని వాళ్లు బయటపెట్టారు.

అధ్యక్షా, ఈ నిండు సభలో అడుగుతున్నాను. చంద్రబాబునాయుడుగారు గాని, వాళ్ల పార్టీ సభ్యులు గానీ, తెలుగు భాషను బ్రతికించాలనుకుంటే మరి తెలుగు భాషను వాళ్లు కూడా అమలుచేయాలి. వాళ్ల పిల్లలు మాత్రం ఇంగ్లీషు మీడియంలో చదువుకుంటున్నారు. అంటే, తెలుగు భాషను కాపాడాల్సిన బాధ్యత ఒక్క ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ పేదలకేనా, వారికి లేదా?

అధ్యక్షా, ఇదే చంద్రబాబునాయుడుగారి కొడుకు అమెరికాలో చదవడం, వారి మనవడు చైనీస్ భాషను కూడా నేర్చుకోవడం, ఇవన్నీ మనకు తెలిసినవే. అయితే, ప్రతి సంక్షేమ పథకానికి అడ్డు పడడం ఆయనకు ఒక అలవాటు. ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా, 2020, డిసెంబరు 25వ తేదీన ఒక అద్భుతమైన పథకాన్ని మన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిగారు ఆవిష్కరించారు. అదేమంటే, పేదలందరికీ ఇళ్లు. ఒకేసారి 31లక్షల మందికి ఇళ్ల స్థలాలు ఇవ్వడం ప్రపంచంలో ఎక్కడా లేదు. ఇది ప్రపంచ చరిత్ర అని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. దాంట్లో అనేక మంది ఎస్సీ కులానికి చెందినవారు ఉన్నారని చెప్పటానికి నేను గర్వపడుతున్నాను. ఇళ్ల స్థలాలు ఇవ్వడమే కాదు, ఇళ్ల స్థలాలు ఇవ్వడంతోపాటు ఇళ్లు కూడా కట్టి వారికి శాశ్వతమైన ఆస్తిని ఏర్పాటుచేయడం మన గౌరవ ముఖ్యమంత్రిగారు ఆలోచించిన అద్భుతమైన ఒక విషయం. అయితే ఈ ఇళ్ల స్థలాలు పంచిపెట్టే విషయంలో చంద్రబాబునాయుడుగారు చేసిన దారుణమైన మోసాన్ని కచ్చితంగా మనం విమర్శించి తీరాలి. ఎందుకంటే, రాజధాని ప్రాంతంలో దాదాపు 50,000ఇళ్ల స్థలాలు ఇవ్వాల్సి ఉంటే, దానిని అడ్డుకుని, ఎస్సీ, ఎస్టీ, బీసీలకు ఇక్కడ ఇళ్ల స్థలాలు ఇస్తే సామాజిక అసమతుల్యత ఏర్పడుతుందని చెప్పి కోర్టుకు వెళ్లి మమ్మల్ని అవమానించిన తీరు ఎప్పుడూ మరిచిపోము అని ఆయనకు తెలియజేస్తున్నాను. అలాగే ఎస్సీలను వాళ్లు ఏ విధంగా చూశారు, మన ప్రభుత్వంలో ఏ రకంగా ఎస్సీలు అభివృద్ధి చెందుతున్నారనేది ఈ సభలో ఉన్న సభ్యులందరికీ తెలియజేస్తున్నాను. మీద్వారా ప్రజలకు కూడా తెలియజేయాలని అనుకుంటున్నా ను. గత రెండు రోజుల నుంచి జంగారెడ్డిగూడెం గురించి మంచి నాటకం జరుగుతోంది. తెలుగుదేశం డ్రామా పార్టీ. డ్రామాను బాగా రక్తి కట్టిస్తున్నారు. నేను ఎందుకు ప్రస్తావిస్తున్నానంటే జంగారెడ్డిగూడెం, నా చింతలపూడి నియోజకవర్గంలో ఒక మునిసిపాలిటి. అక్కడ నిప్పు లేకుండానే పొగ వచ్చింది. నిప్పు లేకుండానే పొగ చేసి, అక్కడ బాధితులు ఎవరైతే ఉన్నారో వారిని ప్రేరేపించి, వారితో రకరకాలుగా చెప్పించి ప్రభుత్వం మీద బురద జల్లే కార్యక్రమం చేస్తున్నారు.

మ.2.30

జంగారెడ్డిగూడెంలో చనిపోయిన వారిలో ఎస్సీలు ఉన్నారు, బీసీలు ఉన్నారని నిన్న ఇక్కడ మొసలి కన్నీరు కారుస్తున్నారు అధ్యక్షా. నేను అడుగుతున్నాను మీరు ప్రభుత్వంలో ఉన్నప్పుడు ఎస్సీలను ఏ విధంగా చూశారో, ఎలా అవమానించారో ఒకసారి గుర్తుచేసుకోవాలని తెలుగుదేశం వారిని కోరుతున్నాను. అక్కడ జరిగిన విషయానికి వీళ్ళు పరామర్శకు వెళ్ళినట్లు లేదు. మొన్న చంద్రబాబు నాయుడు గారు అక్కడకు 15 నియోజకవర్గాల నుంచి జనాలను పోగేసుకుని వెళ్ళారు. 15 నియోజకవర్గాల నుంచి జనాలు వస్తే 3000 మంది పోగయ్యి అది ఎలక్షన్ ప్రచారంలాగా లేదా బలప్రదర్శన చేసినట్లుగా వెళ్ళి పరామర్శించడం ఎంతవరకు సబబు అని ప్రశ్నిస్తున్నాను. గత ప్రభుత్వంలో ఎస్సీలకు అడుగడుగునా అవమానాలు, వేధింపులు చూశాము. ఈరోజు మన ప్రియతమ ముఖ్యమంత్రివర్యులు ఎస్సీలకు ఇచ్చినటువంటి గౌరవం ఇదివరకెప్పుడూ మాకు దక్కలేదు అని నేను కచ్చితంగా తెలియచేస్తున్నాను. మంత్రివర్గంలో 5గురు ఎస్సీ మంత్రులను పెట్టడం అంటే అది చిన్న విషయం కాదు అధ్యక్షా. అలాగే బడ్జెట్‌లో సాంఘిక సంక్షేమానికి 9,225 కోట్ల రూపాయలు కేటాయించినందుకు హర్షిస్తూ, మన గౌరవ ముఖ్యమంత్రిగారికి ధన్యవాదాలు తెలియచేసుకుంటూ, ఈ రాష్ట్రంలో ఉన్న ఎస్సీ కమ్యూనిటీ మొత్తం మీ వెంటే ఉంటారు, మీ వెంటే నడుస్తారని చెప్పి ఈ సందర్భంగా తెలియచేస్తున్నాను అధ్యక్షా.

శ్రీ తలారి వెంకట్రావు (SRI TALARI VENKAT RAO)(గోపాలపురం): ఈ రోజు షెడ్యూల్డ్ కులాల సంక్షేమం మీద మాట్లాడే అవకాశం ఇచ్చినందుకు, మీకు, గౌరవ ముఖ్యమంత్రిగారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నాను అధ్యక్షా. స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు అయ్యింది. ఈ 75 సంవత్సరాలలో ఎవరు అధికారంలోకి వచ్చినా మా ఎస్సీలను ఓటు బ్యాంకులుగా వాడుకున్నారే తప్ప ఏమీ చేసింది లేదు. గతంలో దివంగత నేత డా. రాజశేఖర్ రెడ్డిగారు ఫీజు రీ-యింబర్స్‌మెంట్, ఆరోగ్యశ్రీ ద్వారా ప్రజలను ఆదుకున్నారు. మా పిల్లలు ఆ రోజుల్లో ఇంజనీరింగ్, డాక్టర్, ఎంబిఏలు చదివి, ఖాళీగా ఉన్నారు, చంద్రబాబు నాయుడు గారు వచ్చి వారందరికీ సంక్షేమ పథకాలు ఇస్తామని చెప్పి, వాళ్ళను పక్కకు పెట్టి, మోసం చేశారు. జగన్మోహన్‌రెడ్డిగారు చేసిన 3648 కిలోమీటర్ల పాదయాత్రలో ప్రజలందరి మాటలు విని, నేను అధికారంలోకి వస్తే సంక్షేమ పథకాలు అమలు చేస్తానని చెప్పి, అధికారంలోకి రాగానే ఆంధ్రరాష్ట్రంలో అన్ని సంక్షేమ పథకాలు అమలు చేసి రుజువు చేసుకోవడం జరిగింది. ఏమైనా మిగిలి ఉంది అంటే అది ఇళ్లు కట్టడం. దేశ చరిత్రలో ఎవ్వరూ చేయని విధంగా గౌరవ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిగారు చేయడం జరిగింది. ఇది గిన్నిస్ బుక్ రికార్డ్. ఎందుకంటే గతంలో ఉన్న ముఖ్యమంత్రి వేరు, జగన్మోహన్‌రెడ్డిగారు వేరు. ఎందుకంటే ఆయన మాట ఇచ్చిన ప్రకారం అన్ని సంక్షేమ కార్యక్రమాలను చేపట్టడం జరిగింది. రాజకీయాల్లో అధికారంలోకి వచ్చే ముందు ప్రతి ఒక్కరూ, ఏదో ఒక కల్లబొల్లి కబుర్లు చెపుతారు, కానీ నెగ్గాక ప్రజల మధ్యకు వెళ్ళి నేను చేస్తాను అని చెప్పడానికి ధైర్యం సరిపోదు. కానీ ఈరోజు మా 151 మంది ఎమ్మెల్యేలం కూడా ప్రజల వద్దకు వెళ్ళి మీకు ఇంకా

ఏమి కావాలి మేము చేస్తాము అని ధైర్యంగా చెబుతున్నామంటే దానికి కారణం మా వెనుక ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిగారు ఉన్నారన్న ధైర్యం. అదే విధంగా దళితుల ఆశాజ్యోతి డా.బి.ఆర్.అంబేద్కర్‌గారి ఆశయాలకు అనుగుణంగా నడచిన ఏకైక వ్యక్తి ఎవరంటే జ్ఞాపకం వచ్చేది మన దివంగత నేత డా.రాజశేఖర్ రెడ్డిగారు. ఆయన ఆధ్వర్యంలో ఆంధ్ర రాష్ట్రం సస్యశ్యామలమైంది, అలాంటి ఆయన తనయుడైన జగన్మోహన్‌రెడ్డిగారు అందరికీ మంచి చేస్తారనే నమ్మకంతో ప్రజలందరూ ఓటు వేసి, 151 మంది ఎమ్మెల్యేలతో ఆంధ్రరాష్ట్రంలో నెగ్గించడంతో, ఆయన ముఖ్యమంత్రి అవ్వడం, మేమంతా నెగ్గడం జరిగింది. తెలుగుదేశం వారి అబద్ధాలు, మోసాలు చూసి, 23మందితో పక్కన కూర్చోపెట్టారు. ఎందుకంటే చంద్రబాబు నాయుడు పరిపాలించిన కాలంలో 650 దళిత హాస్టల్స్‌ని మూసివేశారు. పిల్లలు చదువుకోడానికి చాలా ఇబ్బంది పడ్డారు. ఆయన పాలనలో దళితులను ఉద్ధరించిందేమీ లేదు. వాళ్ళ మంత్రులు కూడా దళితులు శుభ్రంగా ఉండరు, దళితులు స్నానం చెయ్యరు అంటే దానిని ఖండించలేకపోయారు. అదే విధంగా వాళ్ళ ఎమ్మెల్యేలు మీకు రాజకీయాలు ఎందుకు అంటే కూడా ఖండించలేని పరిస్థితి. ఈరోజు ఆయన జగన్మోహన్‌రెడ్డిగారి పాలనలో ఏమి జరగడంలేదు అని మొసలి కన్నీరు కారుస్తున్నారు, నీ పాలనలో నువ్వు చేసింది ఏమీ లేదు, ఎవరినీ ఉద్ధరించలేదు. నువ్వు ఇవ్వాళ కల్లబొల్లి మాటలు చెపితే ఎవరూ నమ్మరు. జగన్మోహన్‌రెడ్డిగారు ఇచ్చిన మాట నిలబెట్టుకున్నారు కనుక రాబోయే రోజుల్లో తనకు అవకాశం దొరకదు అని గత రెండు మూడు రోజులుగా హైడ్రామా ఆడుతున్నాడు చంద్రబాబునాయుడు గారు. ఇవ్వాళ ఆయనకి లోపలకు వచ్చే ధైర్యంలేక, వాళ్ళతో నాటకం ఆడిస్తున్నాడు. చంద్రబాబు నాయుడు గారు మాట ఇచ్చినా నెరవేర్చలేదు. కానీ జగన్మోహన్‌రెడ్డిగారు ఇచ్చిన మాట ప్రకారం ఒకటి, రెండు కాదు అనేక సంక్షేమ పథకాలను అమలు చేశారు. మా పిల్లలు చదువుకోడానికి చాలా ఇబ్బంది పడే పరిస్థితి. ఒక రిక్షా కార్మికుడు కూడా తన పిల్లవాడిని చదివించాలంటే అప్పులు చేసి, స్కూల్ షూస్, బెల్టు, టై కట్టి కార్పొరేట్ స్కూల్‌కు పంపే పరిస్థితి. కానీ, ఆ విధానాన్ని పక్కన పెట్టి జగన్మోహన్‌రెడ్డిగారు ఇవ్వాళ నాడు-నేడు అని స్కూల్స్ డెవలప్ చేసిన విధానంగాని, మా పిల్లలు ఇంగ్లీషు మీడియంలో చదవడం గానీ, గోరుముద్ద పథకం గానీ చాలా హర్షనీయం. జగన్మోహన్‌రెడ్డిగారిలాంటి ముఖ్యమంత్రి ఉండగా ఆంధ్రరాష్ట్రంలో ఏ లోటు లేదు. రాబోయే రోజుల్లో కూడా జగన్మోహన్‌రెడ్డిగారి ఆధ్యర్యంలో ఈ ఆంధ్రరాష్ట్రం సస్యశ్యామలంగా ఉంటుందని తెలియచేస్తూ, ఈ అవకాశం ఇచ్చిన మీ అందరికీ నా ప్రత్యేక ధన్యవాదాలు తెలియచేసుకుంటున్నాను.

MR.DEPUTY SPEAKER: Now, voting on Demands for Grants. The question is:

"That Cut Motion Nos.1 and 2 are before the House"

DEMAND NO. XVIII – HOUSING

1 Dr.Nimmala Rama Naidu

To reduce the allotment of Rs.4,791,69,35,000/- for Housing by Rs.100/-

టిడ్కో ఇళ్ల నిర్మాణం పూర్తయి మూడేళ్లైనా, ఉచితంగా ఇళ్లు ఇస్తామని చెప్పి ఇప్పటికి కేటాయించకుండా ఉన్నందుకు నిరసనగా

DEMAND NO.XXI – SOCIAL WELFARE

2 Sri Dola Bala Veeranjaneya Swamy :

To reduce the allotment of Rs.9,225,27,56,000/- for Social Welfare by Rs. 100/-

రాష్ట్రంలో షెడ్యూల్డ్ కులాల విద్యార్థులకు విదేశీ విద్యానిధి పథకం అమలుచేయనందుకు నిరసనగా

Those who are for the Cut motions, please say 'Aye'

Those who are against, please say 'No'

'Noes' have it, 'Noes' have it.

The motion was negatived and the Cut motions are lost.

MR.DEPUTY SPEAKER: The question is:

"That the Government be granted a sum not exceeding Rs.4,791,69,35,000/- under Demand No.XVIII (18) – Housing."

"That the Government be granted a sum not exceeding Rs.9,225,27,56,000/- under Demand No. XXI (21) - Social Welfare".

"That the Government be granted a sum not exceeding Rs.3,502,98,56,000/- under Demand No. XXII (22) - Tribal Welfare".

"That the Government be granted a sum not exceeding Rs.31,163,66,11,000/- under Demand No. XXIII (23) - Backward Classes Welfare".

"That the Government be granted a sum not exceeding Rs.2063,14,56,000/- under Demand No. XXIV (24) - Minorities Welfare".

"That the Government be granted a sum not exceeding Rs.4,322,86,05,000/- under Demand No. XXV (25) - Women, Child and Disabled Welfare".

Those who are for the Demands, please say 'Aye'

Those who are against, please say 'No'

'Ayes' have it, 'Ayes' have it

The motion is carried and the Demands are granted.

Now, the House is adjourned to meet again at 9.00AM tomorrow.

(The House then adjourned at 2.39P.M. to meet again at 9.00A.M. on Thursday, the 17th March, 2022)

“Published under Rule 347 of the Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly and printed at the AP Legislative Assembly Press, Velagapudi, Amaravati.”